www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609

మంగళవారం

# వెలుతురు

రంగారెడ్డి। 02, ఏప్రిల్ 2024

తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 313, పేజీలు: 12, వెల: రూ.5/-



## బహుజన బంధువులకు ప్రత్యేక ఆహ్వానం

**మాజీ మంత్రి, వి. శ్రీనివాస్ గౌడ్**

**హైదరాబాద్, (వెలుతురు):** బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ 314 వ వర్ధంతి కార్యక్రమం. 02- 04- 2024 మధ్యహ్నం 2.గం.లకు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ , హైదరాబాద్.



### కెసిఆర్ ప్రజల్లోకి రాగానే

# కాళేశ్వరం నీరు వదిలారు

- ఇన్నాళ్లూ విమర్శలు చేస్తూ కాలయాపన చేశారు
- ముందే మేల్కొనివుంటే పంటలు కాపాడుకునే వారు
- నల్లగొండలో కెసిఆర్ పర్యటనల తరవాత ప్రజల్లో పునరాలోచన
- రేవంత్‌కు నల్లగొండ, ఖమ్మం నేతలతోనే ముప్ప
- పార్లమెంటరీ స్థాయి సమీక్షలో కెటిఆర్ విమర్శలు

**నల్లగొండ,ఏప్రిల్1(వెలుతురు):** కాళేశ్వరంపై అవాకులు చవాకులు పేలిన వారే..కెసిఆర్ రైతల బాట పట్టడంతో నీళ్లు విడుదల చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. విమర్శించిన కాళేశ్వరమే నీళ్లు అందిస్తున్నదని అర్థం అయ్యిందన్నారు. ఈ పని ముందే చేసివుంటే రైతుల పంటలు కాపాడుకునే వారిమని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ఏక్‌నాథ్ షిండేలు ఉన్నారని.. నీ పక్కనే ఉన్న ఖమ్మం, నల్లగొండ బాంబులతోనే నీకు ప్రమాదం పొంచి ఉందని రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీతో రేవంత్‌కు ఎలాంటి ఇబ్బంది లేదని, ఈ ఐదేండ్లు ఆయనే పాలించి, హామీలు అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో ఏర్పాటు చేసిన నల్లగొండ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వంద రోజులు గడుస్తున్నప్పటికీ రుణమాఫీ చేయలేదు. రైతుబంధు ఇవ్వలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం పై గ్రామాల్లో రైతులు కుతకుత ఉడుకుతున్నారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొట్టండి అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అంటడు. చెప్పుతో కొట్టమన్న ఆయన అహ్రంకారానికి ఓటు అనే ఆయుధంతో వేటు వేయండి. రైతుబంధు దుబారా అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటుండు. అహంకారంగా మాట్లాడే ఈ జిల్లా నాయకులకు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రూ. 2 లక్షల రుణమాఫీ కావాలంటే, రూ. 15 వేల రైతుబంధు ఇవ్వాలంటే, వరి ధాన్యానికి బోనస్ రూ. 500 ఇవ్వాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయాలి. కాంగ్రెస్‌కు ఓటేస్తే.. తాము ఏవీ అమలు చేయకున్నా.. మళ్లీ మాకే ఓటేశారని తప్పించుకు తిరుగుతారు. సీఎం రేవంత్ జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నా అంటుండు. తనకు తెలిసి జేబు దొంగలు తిరుగుతారు ముఖ్యమంత్రులు తిరుగరని కేటీఆర్ తెలిపారు. పేగులు కట్ చేసి మెడలో వేసుకుంటా అంటుండు. అది ముఖ్యమంత్రి చేసే పనా.. అది బోటి కొట్టేడు చేసే పని. సెక్రటేరియట్‌లో లంకె బిందెలు ఉన్నాయకున్నా.. ఇక్కడ ఖాళీ బిందెలు ఉన్నాయి. అయినా లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారు.. అని కేటీఆర్ ప్రశ్నించారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెళ్లి నితిన్ గడ్కరీ వద్ద నేనొస్తా నేనొస్తా అని అంటున్నారట. రుణమాఫీ చేయ్. 18 ఏండ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ. 2500 ఇస్తానని చెప్పావు. రైతుబంధు రూ. 15 వేలు ఇస్తా అన్నావు.. దాని కోసం రైతలు ఎదురు చూస్తున్నారు. ఆటో డ్రైవర్లు రోడ్ల మీద పడి ఆత్మహత్యలు చేసుకునే మిగతా.. 2లో



### జ్ఞానవాపీ ప్రాంగణంలో

# పూజలు చేసుకోవచ్చు

- హిందూ పూజల కొనసాగింపునకు సుప్రీం అనుమతి

**న్యూఢిల్లీ,ఏప్రిల్1(వెలుతురు):** వారణాసిలోని జ్ఞానవాపి మసీదు సముదాయంలోని దక్షిణ సెల్లార్‌లో హిందువులు నిర్వహిస్తున్న పూజలను నిలిపి వేయడానికి సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. జ్ఞానవాపి ప్రాంగణంలో హిందువులు, ముస్లింలు చేసే పూజలపై స్టేటస్ కో ఉంచాలని కోర్టు ఆదేశించింది. జ్ఞానవాపి మసీదు కమిటీ పిటిషన్‌పై ఏప్రిల్ 30లోగా కాశీ విశ్వనాథ ఆలయ ధర్మకర్తలు సమాధానం ఇవ్వాలని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ మిగతా.. 2లో

### 30 ప్రాంతాలకు

# చైనా పేర్లు

- అరుణాచల్ ప్రదేశ్‌పై డ్రాగన్ మరో కుట్ర

**అరుణాచల్‌ప్రదేశ్,ఏప్రిల్1(వెలుతురు):** చైనా తన వక్రబుద్ధిని మరోసారి చాటుకుంది. అరుణాచల్ ప్రదేశ్ పై మరో వివాదాన్ని రేపింది. ఆ రాష్ట్రంలోని 30 ప్రాంతాలు తమ దేశంలో భాగంగా పేర్కొంది. వాటికి పేర్లు కూడా పెట్టేసింది. వాస్తవాధీన రేఖ వెంబడి నిత్యం డ్రాగన్ వివాదాలను రేపుతోంది. చైనా ప్రభుత్వం అరుణాచల్ ప్రదేశ్ లోని 30 ప్రాంతాలకు పేర్లు పెట్టినట్లు ఇటీవల ఆ దేశ అధికారిక పత్రిక గ్లోబల్ టైమ్స్ కథనం ప్రచురించింది. చైనా తమవిగా పేర్కొన్న వాటిలో 11 నివాసిత ప్రాంతాలు ఉన్నాయి. 12 పర్వతాలు, 4 నదులు, సరస్సు, పర్వత మార్గం, మరో భూభాగం తమవేనని ఆ కథనంలో పేర్కొంది. ఆ 30 ప్రాంతాలకు చైనీస్, టిబెటన్, పిన్ యిన్ భాషల్లో పేర్లు పెట్టిందని తెలుస్తోంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని జాంగ్ నన్ ప్రాంతంపై చైనా మిగతా.. 2లో

### అప్పలకుప్పగా మార్చి

# అభివృద్ధి అంటే నమ్మాలా

- కెసిఆర్ దిగజారుడు రాజకీయాలు
- పదేళ్లు సిఎంగా చేసిన వ్యక్తి చేసే వ్యాఖ్యలేనా
- రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి ఎలా మాట్లాడుతారు
- యాదాద్రి పవర్ ప్లాంట్ అంగీకారం కాకున్నా నిర్మాణమా
- కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి విక్రమార్క



**న్యూఢిల్లీ,ఏప్రిల్1(వెలుతురు):** పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన కెసిఆర్ అర్థంపర్థం లేకుండా దిగజారి మాట్లాడు తున్నారని సూర్యాపేటలో భారాస అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శలు చేశారు. భారాస నేతలు భారీగా కాంగ్రెస్‌లో చేరుతుంటే ఆయన తట్టుకోలే పోతున్నారని ఎద్దేవా చేశారు. ఆయన మాటల్లో కొంచెమైనా వాస్తవాలు లేవన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడారు. పదేళ్లు సీఎంగా ఉన్న వ్యక్తి ఇంతలా దిగజారుతారా?అని ప్రశ్నించారు. కట్టుకథలు చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నించారని మండిపడ్డారు. మైక్ సమస్య వస్తే..కరెంట్ కోతలు అంటూ అబద్ధాలు మాట్లాడారని చెప్పారు. బొగ్గు లభించే ప్రాంతానికి 350 కి.మీ. దూరంలో యాదాద్రి పవర్ ప్లాంట్ పెట్టారని దుయ్యబట్టారు. దూరంగా ఉండటం వల్ల థర్మల్ ప్లాంటుకు బొగ్గు సరఫరా కోసం భారీగా ఖర్చువుతోంది. పర్యావరణ అనుమతులు పొందటంలో ఆలస్యం వల్ల నిర్మాణ వ్యయం భారీగా పెరిగింది. తెలంగాణకు 4 వేల మెగావాట్ల విద్యుత్ ఇవ్వాలని విభజన చట్టంలోనే ఉంది. విభజన చట్టం ప్రకారమే రాష్ట్రానికి ఎన్టీపీసీ మంజూరయ్యింది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి ఎలాంట్ నిర్మించాల్సి ఉంది. కానీ, కమిషన్ల కోసం సబ్ క్రిటికల్ టెక్నాలజీతో మిగతా.. 2లో

### ఖరారు కానున్న

# 4 కాంగ్రెస్ ఎంపి సీట్లు

- ఢిల్లీ చేరుకున్న రేవంత్,భట్టి విక్రమార్క
- ఖమ్మంపై పలువురి నేతల పట్టు

**న్యూఢిల్లీ,ఏప్రిల్1(వెలుతురు):** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించాల్సిన నాలుగు ఎంపి స్థానాలు కాకరేపుతున్న వేళ సిఎం రేవంత్, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కలు ఢిల్లీ చేరుకున్నారు. సీట్లపై కాంగ్రెస్ అధిష్టనం కసరత్తు చేయనుంది. ఇకపోతే ఖమ్మం సీటులో పోటీ ఎక్కువగా ఉంది. ఇక్కడ మాకు కావల్సిందంటే.. మాకు మిగతా.. 2లో



### రికార్డు స్థాయిలో

# జీఎస్టీ వసూలు

- మొత్తం జీఎస్టీ వసూళ్లు రూ. 20.14 లక్షల కోట్లు
- 11.5% పెరిగి రూ.1.78 లక్షల కోట్లకు
- ప్రతి రాష్ట్రంలో జీఎస్టీ ఆదాయంలో 8-21 శాతం పెరుగుదల

**న్యూఢిల్లీ, వెలుతురు:** వస్తువులు మరియు సేవల పన్ను అనేది ఏకీకృత పన్ను విధానంతో ఒక దేశం విధిస్తుంది మరియు ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయాన్ని అందిస్తుంది. దేశీయ విక్రయాలు మరియు దిగుమతుల కారణంగా మార్చిలో జీఎస్టీ ఆదాయం 11.5% పెరిగి రూ.1.78 లక్షల కోట్లకు చేరుకుంది. మిగతా.. 2లో

### కాంగ్రెస్ పాలనతో

## మోడీ పాలనను పోల్చుకోండి

- దేశం ఎంతగా పురోగమించిందో గమనించండి
- మోడీ వచ్చాకనే ప్రపంచంలో గుర్తింపు వచ్చింది
- దేశ అభివృద్ధి కోసం బిజెపికి ఓటేయాలి
- ఓటర్లను కోరిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్1(వెలుతురు):** గత కాంగ్రెస్ పాలనతో 10 ఏళ్ల మోడీ పాలనను పోల్చుకుని బిజెపికి ఓటేయాలని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఓటర్లను కోరారు. మోడీ వచ్చాక 500 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించారన్నారు.




మహిళలకు 33 శాతం కోటా ఇచ్చారని, హైవేలు నిర్మించారని, వ్యవసాయ వృద్ధికి సాయమందించారని, అనేక సంక్షేమ పథకాలు అమలుచేశారని అన్నారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అనేక అంశాలపై మాట్లాడారు. వారు పేదలకు బ్యాంకు ఖాతాలు ఎందుకు అని హేళన చేశారన్నారు. ప్రస్తుతం పేదలు మిగతా.. 2లో

### ఇరిగేషన్ రంగాన్ని

# సర్వనాశనం చేసిన కెసిఆర్

- పంటల బీమా అమలు చేయని ఏకైక రాష్ట్రం తెలంగాణ
- అబద్దాలతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లిన కెసిఆర్
- కరువు వచ్చిందే బిఆర్ఎస్ పాలనలోనే అన్న ఉత్తమ్



**హైదరాబాద్,ఏప్రిల్1(వెలుతురు):** కెసిఆర్ హయాంలో ఇరిగేషన్ రంగం సర్వనాశనం అయ్యిందని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఇరిగేషన్ రంగంలో కేసీఆర్ చేసిన దోపిడీ దేశంలో ఎవరూ చేయలేదన్నారు. జనగామ, సూర్యపేట జిల్లాలో కేసీఆర్ పర్యటించి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శస్తూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి ఉత్తమ్ కౌంటర్ ఇచ్చారు. నిన్న కేసీఆర్ అన్ని అబద్దాలే మాట్లాడారని మండిపడ్డారు. గాంధీ భవన్‌లో ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీ కంటే కేసీఆర్ హయాంలో తెలంగాణకు ఎక్కువ ద్రోహం జరిగిందన్నారు. పోలీస్ శాఖను ఎక్కువ మిస్ యూజ్ చేసింది కేసీఆరే అని విమర్శించారు. పోలీసులు న్యూట్రల్‌గా ఉండాలని ఇప్పుడు కేసీఆర్ చెప్పడం హాస్యాస్పదమన్నారు. కరువు వచ్చింది బీఆర్ఎస్ పాలనలోనే అని... దాన్ని సమర్థ వంతంగా డీల్ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ సర్కార్ హయాంలో రైతులకు పంట బీమా కల్పించ లేదని.. .దేశంలో పంట బీమా కల్పించని ఏకైక సర్కార్ బీఆర్ఎస్ దేనని విమర్శించారు. వరదలు, కరువుతో పంట నష్టపోతే.. ఒకటి రెండు చోట్లకు వెళ్లి కేసీఆర్ డ్రామా చేశాడని.. ఒక్క మిగతా.. 2లో



## రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూలు

**మొదటిపేజీ తరువాయి..**

ట్రెజరీ శాఖ సోమవారం ఈ సమాచారాన్ని విడుదల చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో (ఏప్రిల్ 2023 నుండి మార్చి 2024 వరకు) మొత్తం జీఎస్టీ వసూళ్లు రూ. 20.14 లక్షల కోట్లు వచ్చింది.

గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 11.7% అధికం. FY24కి సగటు నెలవారీ స్థూల సేకరణ రూ.1.68 లక్షల కోట్లు. FY23 ప్రారంభం నాటికి, రికవరీ మొత్తం రూ. 1.5 లక్షల కోట్లు మాత్రమే. "జీఎస్టీ రాబడి 11.5 శాతం వార్షిక వృద్ధి రేటుతో మార్చి 2024లో రూ.1.78 లక్షల కోట్లతో రెండవ అత్యధిక సేకరణను నమోదు చేసింది.

దేశీయ ఎక్సైజ్ ఆదాయం లావాదేవీలలో గణనీయమైన పెరుగుదలను నమోదు చేసింది. రేటు 17.6%, "అని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఏప్రిల్ 2023లో అత్యధికంగా రూ. 1.87 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి. మార్చి 2024 నాటికి, వాపసుల ద్వారా జీఎస్టీ ఆదాయం నికరంగా రూ. 1.65 లక్షల కోట్లుగా ఉంటుందని అంచనా. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 18.4% అధికం. జీఎస్టీ వసూళ్లు పెరగడం వినియోగంలో పెరుగుదలను ప్రతిబింబిస్తోందని పరిశీలకులు అంటున్నారు. దాదాపు ప్రతి రాష్ట్రంలో జీఎస్టీ ఆదాయంలో 8-21 శాతం పెరుగుదల నమోదు చేసినట్లు చెబుతున్నారు.

## కాంగ్రెస్ పాలనతో మోడీ పాలనను పోల్చుకోండి

**మొదటిపేజీ తరువాయి..**

దాదాపు రూ. 2 లక్షల కోట్లు పొదుపు చేశారు. గతంలో నిరర్ధక ఆస్తులు చాలా ఉండేవి. బిజెపి ప్రభుత్వం వచ్చాక 55 కోట్ల కొత్త బ్యాంకు ఖాతాలు ఇచ్చామన్నారు.కాంగ్రెస్ హయాంలో ద్రవ్యోల్బణం 12శాతానికి పైగా ఉండేదన్నారు.

బీఆర్ఎస్ పార్టీ అత్యంత వేగంగా పతనం అవుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్టీపీసీ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కేసీఆర్ హకరించ లేదన్నారు. ప్రారంభోత్సవానికి మాత్రమే కేసీఆర్ వచ్చారని తెలిపారు. ఆ తర్వాత ఎప్పుడూ కేసీఆర్ దానిని పట్టించుకోలేదని విమర్శించారు. తండ్రీ, కొడుకులతోనే తెలంగాణ నాశన మయిందని వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌ను చూసి జాలిపడాలన్నారు. ఓటమి తర్వాత కూడా ఆయన సీఎం అయినట్టు ఫీల్ అవుతున్నారని అన్నారు. పదేళ్లుగా దేశంలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలపైనే బీజేపీ ప్రచారం ఉంటుందని వెల్లడించారు. సీఎం కావాలనుకున్న కేటీఆర్ ఆశలయ అడియాశలు అయ్యాయన్నారు. అవినీతి ఆరోపణలు లేకుండా మోదీ పాలన సాగిందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యిందన్నారు. ప్రజల బ్రతుకులు మారలేదన్నారు. తాత్కాలికంగా ఓట్లు పొందేందుకే కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేసిందని విమర్శించారు. ప్రపంచానికే సాయం చేసే స్థాయికి భారత్ ఎదిగిందన్నారు. సంక్షేమం కోసం 34 లక్షల రూపాయలు ఖర్చు చేసింది మోదీ ప్రభుత్వమని తెలిపారు. దేశంలో డిజిటల్ విప్లవం తీసుకుని వచ్చామమని.. జీఎస్టీ వ్యాపారస్తులకు వరంగా మారుతోందన్నారు. 1.66 లక్షల కోట్ల రూపాయలు ప్రతి ఏటా జీఎస్టీ ద్వారా దేశానికి ఆదాయం వస్తుందన్నారు. 26,500 కోట్ల డిజిటల్ ట్రాన్సక్షన్స్ దేశవ్యాప్తంగా జరిగాయన్నారు. ఎంఎస్ఎంఈల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చాయన్నారు. జనధన్ ఖాతాలతో 2 లక్షల కోట్ల రూపాయలను నేడు వారి సేవింగ్స్ అకౌంట్‌లలో జమ చేసుకున్నారన్నారు. పన్ను రాయితీ 7 లక్షల రూపాయలకు పెంచింది మోదీ ప్రభుత్వమని చెప్పారు. హైదరాబాద్ మెట్రోకు 12 వేల కోట్ల రూపాయలు ఆర్థిక సాయం చేసిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంతో ప్రమాదాలు తగ్గిపోయాయన్నారు. 20 వేల కిలోమీటర్ల మేర రైల్వే లైన్‌లకు విద్యుదీకరణ పూర్తి అయ్యిందన్నారు. రోడ్ నెట్వర్క్‌లో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నామన్నారు. 101 దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందజేశామని.. 411 కంపెనీలు దేశంలో సెల్‌ఫోన్ ఉత్పత్తి చేస్తున్నాయని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఇరిగేషన్ రంగాన్ని సర్వనాశనం చేసిన కెసిఆర్

**మొదటిపేజీ తరువాయి..**

రూపాయి కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. మైక్ పనిచేయకుంటే కరెంట్ పోయిందంటూ కేసీఆర్ అబద్ధాలు మాట్లాడారని.. పవర్ విషయంలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదన్నారు. 24 గంటల పవర్ పాలసీని కొనసాగిస్తున్నాం.. రాష్ట్రంలో పవర్ కట్స్ లేవని స్పష్టం చేశారు.కాళేశ్వరం గురించి మాట్లాడటానికి కేసీఆర్‌కు సిగ్గుండాలి. తలదించుకోవాలి.. ముందు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. కాళేశ్వరంలో కమిషన్ల కోసం అంచనాలు పెంచారని చెప్పారు. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పజెప్పిందే కేసీఆర్ అని నిప్పులు చెరిగారు. కేసీఆర్, జగన్ దోస్తీతో తెలంగాణకు అన్యాయం జరిగిందని.. కృష్ణా నుంచి జగన్ అక్రమంగా నీళ్లను తరలిస్తున్నా కేసీఆర్ నోరు మెదపలేదని ఉత్తమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ హయాంలోనే ఏపీకి ఎక్కువ నీళ్లు తరలి వెళ్లాయన్నారు. కేసీఆర్ భయాందోళనలో ఉన్నాడు.. అందుకే పొలం బాట పట్టారని చెప్పారు. కేసీఆర్ పాలకులుగా పోయి పార్టీని నాశనం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్లలోనే కుప్పకూలిందని.. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగవుతుందని మంత్రి ఉత్తమ్ చెప్పారు. ఇన్ని మాటలు మాట్లాడుతున్న కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు పంట బీమా ఎందుకు కల్పించలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అడిగారు. దేశంలో పంట బీమా కల్పించని ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్సేనని ధ్వజమెత్తారు. పార్లమెంటు ఎన్నికల తరువాత బిఆర్ఎస్ కనుమరుగుకావడం ఖాయమని జోస్యం చెప్పారు. 24 గంటల పవర్ పాలసీ కొనసాగిస్తున్నామని, నిమిషం పవర్ కట్స్ ఎక్కడా లేవన్నారు. తెలంగాణ రైతాంగం, ఇరిగేషన్‌ను సర్వనాశనం చేసి వ్యక్తి కెసిఆర్ అని, అందుకు ఆయన సిగ్గుపడాలి, తలదించుకోవాలి, తెలంగాణ జనాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇరిగేషన్ రంగాన్ని కెసిఆర్ నాశనం చేయడంతో పాటు దోపిడీ చేశారని ఆరోపణలు చేశారు. కాళేశ్వరం గురించి మాట్లాడేందుకు కెసిఆర్‌కు సిగ్గుండాలని, కాళేశ్వరంలో కమిషన్ల కోసం అంచనాలు పెంచారని, కట్ల ముందే కాళేశ్వరం కుంగిపోయిందని మేడిగడ్డ కుంగిందని ఉత్తమ్ ధ్వజమెత్తారు. కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాట అబద్దమే అని.. ఆయన డిప్రెషన్, ఫ్రస్టేషన్‌లో ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్, ఆయన కుటుంబసభ్యులు తప్ప బీఆర్ఎస్‌లో ఎవరూ మిగలరన్నారు. పదేండ్లలో పంట నష్టం జరిగితే కేసీఆర్ రూపాయి కూడా ఇవ్వలేదని గుర్తుచేశారు. ఇరిగేషన్‌పై మాట్లాడే అర్హత కేసీఆర్‌కు లేదన్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పచెప్పేదని బీఆర్ఎస్ ఫేక్ ఒప్పుకున్నారని గుర్తుచేశారు. కేసీఆర్ - జగన్ కలిసి ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాలపై కుట్ర చేశారని ఆరోపించారు.

## జ్ఞానవాపీ ప్రాంగణంలో పూజలు చేసుకోవచ్చు

**మొదటిపేజీ తరువాయి..**

నేతృత్వంలోని ధర్మాసనం కోరింది. జ్ఞానవాపి ప్రాంగణంలోని దక్షిణ సెల్లార్‌లో పూజలు అనుమతిని వ్యతిరేకిస్తూ మసీదు కమిటీ చేసిన అభ్యర్థనపై జులైలో తుది తీర్పు ఇస్తామని స్పష్టం చేసింది. జనవరి 31న వారణాసి కోర్టు జ్ఞానవాపి దక్షిణ సెల్లార్ అయిన 'వ్యాస్ జీ కా తెహ్‌ఖానా'లో హిందూ పక్షం ప్రార్థనలు చేసుకోవచ్చని తీర్పు ఇచ్చిన తర్వాత సుప్రీంకోర్టు తీర్పు వెలువడింది. జనవరి 31 నాటి ఉత్తర్వులను ముస్లిం పక్షం సవాలు చేయడంతో ఫిబ్రవరిలో అలహాబాద్ హైకోర్టు వారణాసి కోర్టు తీర్పును సమర్థించింది. జ్ఞానవాపి మసీదు దక్షిణ సెల్లార్‌లో హిందువులు ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించిన వారణాసి కోర్టు తీర్పును సవాల్ చేస్తూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ముస్లింలు దాఖలు చేసిన ఈ అప్పీల్‌ను సుప్రీంకోర్టు విచారిస్తోంది.హిందువులు సెల్లార్‌లో ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతిస్తూ జనవరి 31న వారణాసి కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ మసీదు కమిటీ వేసిన పిటిషన్‌ను ఫిబ్రవరి 26న అలహాబాద్ హైకోర్టు కొట్టివేసింది. మసీదు కమిటీ పిటిషన్‌ను కొట్టివేస్తూ, 'వ్యాస్ జీ కా తెహ్?నా' లోపల ఆరాధన ఆచారాలను నిలిపివేయాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 1993లో తీసుకున్న నిర్ణయం "చట్టవిరుద్ధం" అని హైకోర్టు గమనించింది. అనేక మంది హిందూ కార్యకర్తలు వివాదాస్పద జ్ఞానవాపి మసీదు స్థలంలో గతంలో ఉన్న దేవాలయాన్ని 17వ శతాబ్దంలో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ఆదేశాల మేరకు కూల్చివేశారని సవాలు చేశారు. కాగా ఈ వాదనను ముస్లింలు తిరస్కరించారు.

## 30 ప్రాంతాలకు చైనా పేర్లు

**మొదటిపేజీ తరువాయి..**

ఎప్పటి నుంచో కన్నేసింది. ఈ క్రమంలోనే డ్రాగన్ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. జాంగ్ నన్ లో 30 ప్రాంతాలకు పేర్లు పెట్టింది. మే 1 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని గ్లోబల్ టైమ్స్ పేర్కొంది.అరుణాచల్ ప్రదేశ్ తమ దేశంలో భాగమని డ్రాగన్ చాలాకాలంగా వితండవాదం చేస్తోంది. ఈ క్రమంలో ఆ భూభాగాన్ని జాంగ్‌నన్ గా పేర్కొంది. అరుణాచల్ ప్రదేశ్ లోని ప్రాంతాలకు చైనా పేర్లు పెట్టడం ఇది నాలుగోసారి. 2017లో 6 ప్రాంతాలకు, 2021లో 15 ప్రాంతాలకు, 2023 ఏప్రిల్‌లో 11 ప్రాంతాలకు చైనా పేర్లు పెట్టుకుంది.అరుణాచల్ ప్రదేశ్ విషయంలో చైనా వ్యవహార శైలిపై భారత్ అభ్యంతరం తెలిపింది. వాస్తవాలను ఎవరూ మార్చలేరని స్పష్టం చేసింది. పేర్లు పెట్టుకున్న మాత్రాన ఆ ప్రాంతాలు చైనాకి చెందవని తేల్చిచెప్పింది. అరుణాచల్ ప్రదేశ్ భారత్ లో అంతర్భాగమని కుండబద్దలు కొట్టింది. ఇటీవల అరుణాచల్ ప్రదేశ్ లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు.

# కడియం రాజీనామా చేసి మాట్లాడాలి

**పార్లమెంట్ ఎన్నికల్లో కడియంకు గట్టి బుద్ధి చెప్పాలి**

**ఎన్నో విధాలుగగా ఆదుకున్న పార్టీకి ద్రోహం చేసి వెళ్లాడు**

**దొంగ అన్న రేవంత్‌తోనే కండువా కప్పించుకోవడం సిగ్గుచేటు**

**వరంగల్ పార్లమెంటరీ స్థాయి సమావేశంలో హరీష్ రావు విమర్శలు**

**వరంగల్,ఏప్రిల్1(వెలుతురు):**

స్టేషన్ ఘన్‌పూర్ నుంచి అసెంబ్లీకి ఎన్నికైన కడియం శ్రీహరి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కడియం శ్రీహరికి గట్టిగా గుణపాఠం చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వరంగల్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. కడియం శ్రీహరి బీఆర్ఎస్‌ను వీడిన తర్వాత కార్యకర్తల్లో జోష్ ఎక్కువగా కనబడుతోంది. కసి ఎక్కువగా కనబడుతోంది. స్టేషన్ ఘన్‌పూర్ ఉప ఎన్నికలో పని చేసిన ఉత్సాహం ఇవాళ మీలో కనబడుతోంది. పార్టీకి ద్రోహం చేసిన కడియం శ్రీహరికి గట్టిగా గుణపాఠం చెప్పాలనే కసి కార్యకర్తల్లో కనబడుతుంది. ఆయన బిడ్డకు ఎంపీ టికెట్ తీసుకుని, అందరితో సమావేశాలు పెట్టించి చివరి క్షణంలో పార్టీ మారారు. ఇలాంటి ద్రోహులకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు హరీశ్‌రావు. పార్టీ మారడమంటే కార్యకర్తల మనోస్థైరాన్ని దెబ్బతీయడం, పార్టీని అవమానపరచడమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో శ్రీహరికి ఏం తక్కువ చేయలేదు. డిప్యూటీ సీఎంగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీ, ఎంపీగా అవకాశాలు ఇచ్చింది పార్టీ. ఆయన జీవితాంతం రుణపడి ఉన్న కూడా పార్టీకి తక్కువే. పార్టీ మారేది లేదు.. బీఆర్ఎస్‌లోనే ఉంటానని పలు వేదికలపై చెప్పారు. అవసరమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటాను కానీ పార్టీ మారనని పలు ఇంటర్వ్యూల్లో చెప్పారు. ఇప్పుడు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. నీతి, నిజాయితీ, విలువలు ఉంటే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

పలు సందర్భాల్లో కడియం శ్రీహరి రేవంత్ రెడ్డిని దొంగతో పోల్చారు. సెక్రటేరియట్‌లో లంకె బిందెలు ఉన్నాయనకున్న రేవంత్ మాటలకు కడియం కౌంటర్ ఇచ్చారు. రేవంత్ ఓ దొంగ అని తీవ్ర విమర్శలు చేసిన కడియం.. ఇవాళ అదే దొంగతో కాంగ్రెస్ కండువా కప్పించుకున్నాడు. ఈ వయసులో ఇంత దిగజారుడు రాజకీయాలు అవసరమా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమం ప్రారంభించిన నాడు పట్టుమని పది మంది లేరు.

జయశంకర్ సార్ దీవెనతో ఉద్యమాన్ని ప్రారంభించి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు కేసీఆర్. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ తప్పకుండా అధికారంలోకి వస్తుంది. చరిత్ర చూస్తే కాంగ్రెస్ గవర్నమెంట్ ఏ రాష్ట్రంలో కూడా ఐదేండ్లు కంటే ఎక్కువ లేదు. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఐదేండ్లు మాత్రమే ఉంది. హిమాచల్ ప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు హరీశ్‌రావు. రాష్ట్రంలోని బీజేపీ నేతలకు హరీశ్‌రావు చురకలంటించారు. వీళ్లే భక్తులు అన్నట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మనం కూడా దేవుళ్లను పూజిస్తామని, తాను రెండు నిమిషాల్లోనే హనుమాన్ చాలీసా చదివేస్తానని హరీశ్‌రావు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. పదేండ్ల బీజేపీ పాలనలో తెలంగాణకు చేసిందేమీ లేదు. బీజేపీ మాట వింటే జోడి.. వినకపోతే తెల్లారి ఈడీ.. ఇది ఇవాళ ఈ దేశంలో రాజకీయ పరిస్థితి. విదేశాల్లో నల్లధనం తెస్తామని, ఒక్కొక్కరి అకౌంట్‌లో 15 లక్షలు వేస్తామన్నారు. 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఇప్పటి వరకు 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి. ఈ పదేండ్లలో ఒక కోటి ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేశారు. నల్లచట్టాలు తెచ్చి రైతులను పొట్టన పెట్టుకుంది బీజేపీ ప్రభుత్వం. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారు. బీజేపీ పాలనలో ఈ దేశంలో ఆకలి, పేదరికం, నిరుద్యోగం పెరిగింది. బీజేపీ పాలనలో సీబీఐ, ఈడీ కేసులు మాత్రం పెరిగాయని హరీశ్‌రావు మండిపడ్డారు.

బీజేపోళ్లు ఏమన్న అంటే రామాలయం అంటారు. రాముడిని అందరం మొక్కుతాం. మనం కూడా హనుమాన్ చాలీసా చదువుతాం. బీజేపోళ్లకు వస్తదో.. రాదో తెల్వదు కానీ.. తాను హనుమాన్ చాలీసా రెండు నిమిషాల్లో చదువుతాను. హనుమాన్ చాలీసా చదవనిదే, పూజ చేయనిదే బయటకు వెళ్లం. దేవుడు అందరివాడు.

బీజేపోళ్లకు మాత్రమే దేవుడు అన్నారని అనుకుంటారు. అద్భుతమైన యాదాద్రి కట్టారు కేసీఆర్. మనం కూడా అక్షింతలు పంచినట్టు.. ఇంటికో యాదాద్రి లడ్డూ పంచి రాజకీయాలు చేయలేదు. రాజకీయాలకు దేవుళ్లను వాడుకోలేదు. బీజేపీ నాయకులు చేసింది ఏం లేదు కాబట్టి మతం పేరిట రాజకీయాలను చేస్తున్నారు. జాతీయ పార్టీలకు గులాం గిరి చేసేవాళ్లు కావాల్నా.. తెలంగాణ గళం వినిపించే వాళ్లు కావాల్నా ఆలోచించాలి అని వరంగల్ ప్రజలకు హరీశ్‌రావు సూచించారు.

## కెసిఆర్ ప్రజల్లోకి రాగానే కాళేశ్వరం నీరు వదిలారు

మొదటిపేజీ తరువాయి..

పరిస్థితి ఉంది. ఆటో డ్రైవర్లకు నెలకు రూ. 10 వేలు ఇచ్చి ఆదుకోవాలి. దమ్ముంటే ఈ పనులు చేసి చూపించు అని కేటీఆర్ సవాల్ చేశారు. పొంకనాల పోతిరెడ్డి మాటలు విని ప్రజలు మోసపోయారు. నిజం నిలకడ మీదనే తెలుస్తుంది. ఇదే తెలంగాణ ప్రజలు ప్రేమతో, దయతో పదేండ్లు బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ పాలన స్వర్ణయుగాన్ని తలపించింది. ఇక బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే.. బీజేపీకి బీ టీమ్ బీఆర్ఎస్ అని రాహుల్ గాంధీ నుంచి రేవంత్ దాకా మాట్లాడారు. ఇవాళ రాహుల్ మాట్లాడుతూ.. మోదీ దొంగ అంటడు. రేవంత రెడ్డేమో మోదీ మా పెద్దన్న అని అంటుండు. అదానీ ఫ్రాడ్ అని రాహుల్ అంటుంటే.. అదానీ మా ఫ్రెండ్ అని రేవంత్ అంటుండు. లిక్కర్ స్కాం లేదు.. కేజీవ్రాల్‌ను అరెస్టు చేయడం అన్యాయం అని రాహుల్ అంటుండు. లిక్కర్ స్కాం నిజమే. కవిత అరెస్టు కరెక్ట్ అని రేవంత్ అంటుండు. గుజరాత్ ఓ ఫేక్ మోడల్ అని రాహుల్ అంటడు.. తెలంగాణను గుజరాత్ మోడల్‌లా చేస్తా అని రేవంత్ అంటున్నాడు. రేవంత్ రాహుల్ కోసమా, మోదీ కోసమా పని చేసేది. ఒక్క ఓటు కాంగ్రెస్‌కు వేసినా అది బీజేపీకి పోతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఇదే రేవంత్.. షెల్టర్, భవిష్యత్, కేసుల నుంచి బయటపడటం కోసం బీజేపీలో చేరుతారు. ఈ మాట పదిసార్లు అన్నాను. కానీ ఈ విషయంలో మాత్రం రేవంత్ స్పందించడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ నిన్నటి పర్యటన వీడియోలు చూస్తే నల్గొండ జిల్లాలో ఎలా ఓడిపోయామో తెలియడం లేదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పదేళ్ల నిజం ముందు వంద రోజుల అబద్ధాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మోసపోయినోళ్లు బీఆర్ఎస్ ఓటేయాలని.. రుణమాఫీ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయాలన్నారు. కరెంటు, నీళు ఇవ్వక పోయినా, పంటలు ఎండినా కాంగ్రెస్‌కే ఓటు వేస్తే ఐదేళ్లు తప్పించుకుంటారన్నారు. తప్పు ప్రజలది కాదు. కేసీఆర్ మనల్ని నమ్ముకున్నాడు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి మనం తీసుకెళ్లలేకపోయాం. అందువల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని కేటీఆర్ తెలిపారు. తుంగతుర్తి, సూర్యాపేటలో కేసీఆర్ పర్యటన సందర్భంగా జనంలో ఆ ఎమోషన్ చూస్తుంటే.. అసలు నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఎందుకు ఓడిపోయిందనేది అర్థం కాలేదు. ఓటమి గల కారణాలపై ఈ వంద పది రోజుల్లో వేల మందితో కూర్చొని మాట్లాడుకున్నాం. ఏం జరిగిందని విశ్లేషించుకున్నాం. నల్లగొండ, మిర్యాలగూడ, కోదాడ సభలకు హాజరైనప్పుడు.. ఆ జనాన్ని చూసి బీఆర్ఎస్ గెలుస్తుందని నమ్మాం. ర్యాలీలు, సభలకు వచ్చిన జనాలను, వారి ఉత్తేజాన్ని చూసిన తర్వాత నల్లగొండలో 12 లో 8 సీట్లు గెలుస్తామన్న విశ్వాసంతో ఉన్నాం. కానీ ఫలితాలు దానికి భిన్నంగా వచ్చాయన్నారు. మన మిత్రుడు భూక్యా జాన్సన్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత దాదాపు 45 నియోజకవర్గాల్లో ఓయూకు చెందిన 20 మంది విద్యార్థులతో సర్వే చేయించారు. ఆ సర్వేలో ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయని కేటీఆర్ తెలిపారు. మనం తప్పకుండా పార్టీ కుటుంబ సభ్యులుగా కేసీఆర్ బిడ్డలుగా ఆత్మ విమర్శ చేసుకోవాలి. మొన్న జరిగిన పొరపాట్లు పార్లమెంట్ ఎన్నికల్లో జరగకూడదు. పని చేసుకుంటూ వెళ్లిపోయాం.. కానీ ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లలేదు. ఎందుకంటే బీఆర్ఎస్ పాలనలో ఒక లక్షా 60 వేల 283 మంది పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. ఈ దేశంలో ఈ పదేండ్లలో ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని ఉద్యోగాలు ఇవ్వలేదు. అంటే దేశంలోనే అత్యధికంగా ఉద్యోగాల భర్తీ చేసి కూడా వాళ్ల మనసు గెలుచుకోవడంలో విఫలమయ్యాం. కేసీఆర్ పాలనలో ఇచ్చిన 30 వేల ఉద్యోగాలు నేనే ఇచ్చానని రేవంత్ రెడ్డి ఊదరగొడుతూ ఉపన్యాసాలు ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చినాక ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు. పరీక్ష పెట్టలేదు. ఈ అబద్దాలను ప్రజలకు, యువతకు వివరించాలి. మనం ఉద్యోగాలిచ్చి కూడా చెప్పుకోలేకపోయాం. అయితే లంబాడీ తండాల్లోని కొంతమంది నిరుద్యోగులు తమకు ఉద్యోగాలు రాలేదు చెప్పారు. పెన్షన్లకు ఆశపడి ఓటు వేయకండి.. తమకు ఉద్యోగాలు వస్తే తామే అంతకు ఎక్కువ ఇస్తామని చెప్పి వృద్ధుల కాళ్లు మొక్కి నిరుద్యోగులు ఓట్లు వేయించారు. మరి లక్షా 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పడంలో విఫలమయ్యాం. ఇక గృహలక్ష్మి అనే పథకం ఎన్నికలకు ఏడాది ముందే అమలు చేసి ఉంటే.. ఓట్లు పడేవి అని విద్యార్థులు పేర్కొన్నట్లు సర్వేలో తేలినట్లు కేటీఆర్ చెప్పారు. -రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు 73 శాతం జీతం పెంచిన నాయకుడు కేసీఆర్. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువ జీతాలు ఇచ్చాం. కానీ ఉద్యోగులకు దూరమయ్యాం. ఒకటో తేదీన జీతం రాలేదని చెప్పి ఓట్లు వేయలేదు. కరోనాతో పాటు ఇతర సమస్యల వల్ల ఆర్థికంగా వెనుకబడ్డామని చెప్పడంలో విఫలమయ్యాం. రైతులకు కూడా దూరమయ్యాం. అలా ఏదో ఒక కారణంతో ఆయా వర్గాల ఓటర్లకు దూరమయ్యామని కేటీఆర్ తెలిపారు. ఎన్నో ఏండ్లుగా ఉన్న ఫ్లోరోసిస్ భూతాన్ని తరిమికొట్టాం. ఫ్లోరోసిస్ కాంగ్రెస్ ద్రోహమేనని ప్రజలకు చెప్పడంలో విఫలమయ్యాం. నల్లగొండ జిల్లాకు పదేండ్లలో మూడు మెడికల్ కాలేజీలు ఇచ్చామని చెప్పడంలో విఫలమయ్యాం. ఫెయిలైంది మన నాయకుడు కాదు.. తప్పు ప్రజలది కాదు. కేసీఆర్ మనల్ని నమ్ముకున్నాడు. మనమేమో ప్రజలకు చెప్పడంలో విఫలమయ్యాం. ప్రజలేమో అబద్దాలకు మోసపోయారు. పదేండ్ల నిజం ముందు ఈ వంద రోజుల అబద్ధం ప్రజలకు ఇవాళ కనబడుతుంది. ఏ ఊరికి మన నాయకులు పోయినా ఇట్ల అయితదని అనుకోలేదు. ఇంత మోసం జరుగుతుది అనుకోలేదని. ఇవాళ ప్రజలు బాధపడుతున్నారు. కేసీఆర్ సార్ మళ్లీ నువ్వ రావాలి. నువ్వున్నప్పుడే మంచిగ బతికినం అని ఓ రైతు కన్నీరు పెట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. కాంగ్రెస్ పాలన ప్రజలకు అర్థమైంది.. మనకు అర్థం కావాలి. మనం గట్టిగా పని చేస్తే ఫలితం వస్తుంది. 2018లో జిల్లా మొత్తంలో 12కి 11 గెలిచాం. నల్లగొండ పార్లమెంట్‌లో 6 గెలిచాం. కానీ పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ, భువనగిరి స్థానాల్లో ఓడిపోయాం. ఇప్పుడు 11 సీట్లు గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఈ రెండు ఎంపీ నియోజకవర్గాల్లో ఎందుకు ఓడదో ఆలోచించి పని చేయండి. బీజేపీ, కాంగ్రెస్ రాజకీయాలను ప్రజలను సునిశితంగా గమనిస్తున్నారు అని కేటీఆర్ తెలిపారు.

## కాంగ్రెస్‌కు భారీ ఊరట..

**ఎన్నికల ముందు చర్యలు తీసుకోలేం..**

**ఐటీశాఖ కీలక ప్రకటన**

**న్యూఢిల్లీ,ఏప్రిల్1(వెలుతురు):**

కాంగ్రెస్ పార్టీకి ఆదాయ పన్ను శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. సార్వత్రిక ఎన్నికల ముందు పన్ను నోటీసులపై కాంగ్రెస్ పై ఎటువంటి చర్యలకు పాల్పడమని ఐటీ శాఖ స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ కేసు విచారణను కూడా జులై కు వాయిదా వేయమని ఐటీ శాఖ కోర్టును కోరింది. ఐటీ శాఖ తీసుకున్న ఈ నిర్ణయంతో సార్వత్రిక ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీకి భారీ ఊరట లభించింది. దాదాపు రూ.3,500 కోట్లకు పన్ను డిమాండ్ నోటిసులకు సంబంధించి ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీపై ఎటువంటి బలవంతపు చర్యలకు పాల్పడమని సుప్రీంకోర్టుకు ఐటీ శాఖ తెలిపింది. ప్రస్తుతం ఈ నోటిసులపై కాంగ్రెస్ పార్టీ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. దాన్ని జులై 24వ తేదీకి వాయిదా వేసింది.పన్ను డిమాండ్ల నోటీసులకు గాను కాంగ్రెస్ పార్టీ పిటిషన్ దాఖలు చేయగా.. సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఐటీ విభాగం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టులో తన వాదనలు వినిపించారు. ఎన్నికలు ముగిసే వరకు కాంగ్రెస్ పార్టీపై బలవంతపు చర్యలకు దిగబోం అని కోర్టులో తుషార్ మెహతా తెలిపారు. అయితే ఈ కేసులో తమకు ఎటువంటి ముందస్తు ఉత్తర్వులు జారీ చేయకుండానే నోటీసులు ఇచ్చారని కాంగ్రెస్ తరపు నేత వివేక్ తంఖా ఆరోపించారు.2017-2018 నుంచి 2020-2021 అసెస్ మెంట్ సంవత్సరాలకు పెనాల్టీ, వడ్డీతో కలిపి మొత్తం రూ.1,823 కోట్లు చెల్లించాలని ఐటీ శాఖ కాంగ్రెస్ పార్టీకి నోటీసులు పంపింది. దీంతో పాటుగా ఆదివారం రూ.1,744 కోట్లు కట్టాలని కాంగ్రెస్ పార్టీకి ఐటీ శాఖ మరో నోటీసును పంపింది.

## ఖరారు కానున్న 4 కాంగ్రెస్ ఎంపి సీట్లు

**మొదటిపేజీ తరువాయి..**

కావాల్సిందేనంటూ బడా నేతలు పట్టుబడుతున్నాయి. ఈ క్రమంలోనే సందట్లో సడేమియాలాగా కొత్త వ్యక్తులు రంగంలోకి దిగుతున్నారు. తెలంగాణలో మిగిలిన 4 స్థానాలపై కాంగ్రెస్ కసరత్తు నిర్వహిస్తోంది. కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటి సాయంత్రం భేటీ కానుంది. కరీంనగర్, వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాల్లో అభ్యర్థులను అధిష్టానం ఖరారు చేయనుంది. ఇప్పటికే మిగతా13 స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ నాయకత్వం ఖరారు చేసింది. ఖమ్మం సీటు కోసం ముగ్గురు మంత్రుల కుటుంబాలు పోటీ పడుతున్నాయి. పోటీ పడుతున్న వారిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుటుంబం నుంచి తుమ్మల యుగంధర్ ఉన్నారు. ఈ ముగ్గురిని కాదని కాంగ్రెస్ నేత వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ కొత్తగా తెరపైకి వచ్చారు. మంత్రుల కుటుంబాలను కాదని వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ కు టికెట్ ఇచ్చే అవకాశం ఉంది. వరంగల్ స్థానం కోసం జరుగుతున్న సుదీర్ఘ కసరత్తు నిర్వహించనుంది. డి. సాంబయ్య, డా. పరమేశ్వర్, సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ సహా పలువురు నేతలు టికెట్ ఆశిస్తున్నారు. తాజాగా కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కావ్య కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కడియం చేరిక నేపథ్యంలో వరంగల్ సీటుపై ఆసక్తి పెరిగింది. మాదిగ వర్గానికి ఈ సీటు ఇవ్వాలని మాదిగ జేఏసీ డిమాండ్ చేస్తోంది. కడియం కుటుంబాన్ని మాదిగ వర్గంగా పరిగణించకూడదని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ నుంచి ప్రవీణ్ రెడ్డి, సంతోష్ కుమార్ టికెట్ ఆశిస్తున్నారు. తీన్మార్ మల్లన్న పేరు తాజాగా తెరపైకి వచ్చింది. హుస్నాబాద్ స్థానాన్ని అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొన్నం ప్రభాకర్ కోసం ప్రవీణ్ రెడ్డి వదులుకున్నారు. ముగ్గురిలో అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతోందన్నది ఆసక్తికరంగా మారింది. అసదుద్దీన్ ఓవైసీ పోటీ చేస్తున్న హైదరాబాద్ స్థానం కోసం టెన్నిస్ స్టార్ సానియా మిర్జాతో పాటు షానవాజ్ తుబసం పేర్లను పరిశీలిస్తున్నారు. పెండింగ్ లో ఉన్న ఈ నాలుగు స్థానాలతో పాటు సికింద్రాబాద్ అభ్యర్థి మార్పుపై చర్చించే అవకాశం ఉంది. దానం నాగేందర్ పేరును అధిష్టానం ఇప్పటికే ప్రకటించింది. బీఆర్ఎస్ నుంచి గెలిచి ఎమ్మెల్యే పదవికి దానం నాగేందర్ రాజీనామా చేయలేదు. ఆయనను మార్చే పక్షంలో పరిశీలనలో బొంతు రామ్మోహన్ సహా మరికొందరి పేర్లున్నాయి.

## అప్పలకుప్పగా మార్చి అభివృద్ధి అంటే నమ్మాలా

మొదటిపేజీ తరువాయి..

భద్రాద్రి పవన్ ప్లాంట్ చేపట్టారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం జరుగుతోంది. గతంలో ఎన్నడూ లేనంతగా నమోదైంది. సరఫరా లేకుంటే ఇంత వినియోగం ఎలా జరిగిందని ప్రశ్నించారు. ఏప్రిల్, మే నెలలోనూ సరిపడా విద్యుత్ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాం. దేశమంతా గ్రిడ్ అనుసంధానం 2013లోనే యూపీఏ ప్రభుత్వం చేసింది. పదేళ్లలో పాలనలో కేసీఆర్ ఎన్ని హామీలు నెరవేర్చారో చెప్పాలి. అందరికీ రెండు పడకగదుల ఇళ్లు నిర్మించి ఇచ్చారా?ప్రతి మండలంలో బాలబాలికలకు ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు, ప్రతి నియోజకవర్గంలో కేజీ టూ పీజీ విద్యాలయాలు నిర్మించారా? దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేశారా? రైతులకు రుణమాఫీ ఐదేళ్లలో పూర్తి చేశారా? వర్షాకాలంలో అధికారంలో ఉన్నది ఎవరు? వాననీటిని రిజర్వాయర్లలో నింపే పరిస్థితి లేకుండా చేసిందెవరు? ప్రపంచంలోనే అత్యద్భుతం అని చెప్పిన కాళేశ్వరం కుంగిపోయింది. అన్ని లెక్కలతో చర్చకు రావడానికి నేను సిద్ధం అని భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. అంతేగాకుండా తెలంగాణ ప్రజలపై మాజీ సీఎం కేసీఆర్ మోయలేని భారం మోపారని భట్టివిక్రమార్క అన్నారు. కేసీఆర్ చెప్పేవన్నీ కట్టు కథలేనని అన్నారు. ఇంగిత జ్ఞానం లేకుండా ప్రజలను కేసీఆర్ పక్కదారి పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగు వేల మెగావాట్ల పవర్ తెలంగాణకు ఇవ్వాలని విభజన చట్టంలోనే ఉందని చెప్పారు. 2400 మెగావాట్ల పీపీఏ అగ్రిమెంట్లు చేసుకోకుండా కేసీఆర్ కుట్ర చేశారని మండిపడ్డారు. ఆయన పాపం వల్లే ఎన్టీపీసీ రాష్ట్రానికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు నేతలు లాభం కోసం కాలం చెల్లిన టెక్నాలజీతో భద్రాద్రి పవర్ ప్లాంట్ ఏర్పాటు చేశారన్నారు. ఎన్టీపీసీ వల్ల కరెంట్ యూనిట్‌కు 9 రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు. ఆ సంస్థకు లక్ష పదివేల కోట్ల రూపాయలను గత కేసీఆర్ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీ పర్యటనకు వస్తున్నామని చెప్పారు. గతంలో పెండింగ్‌లో ఉన్న అంశాలను పూర్తి చేశామని గుర్తుచేశారు. కేసీఆర్ లాగా ప్రధానమంత్రి కలవడానికి పది రోజులు ఇక్కడే ఉండి కుట్రలు చేయలేదన్నారు. తాము ఇతరులతో చర్చలు జరపలేదన్నారు. ఎన్నికల ముందు ఓట్ల కోసం కాల్వల్లోకి కేసీఆర్ నీరు వదిలారన్నారు. ఇప్పటికే తాము ఎలాంటి ఇబ్బంది లేకుండా నీటిని, కరెంట్‌ను అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. 2019 లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కసారి మాత్రమే మొదటి నెల ఉద్యోగులకు జీతాలు ఇచ్చిందని... తాము వచ్చిన తర్వాత ప్రతినెల ఒకటో తేదీన జీతాలు ఇచ్చామని చెప్పారు. రూ. 40 వేల కోట్ల పెండింగ్ బిల్లులను పెడితే అవి కూడా ఇచ్చుకుంటూ వచ్చామన్నారు. రూ. 500 గ్యాస్ సిలిండర్, 200 ఉచిత విద్యుత్ ఇచ్చామన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలను ఇచ్చామని చెప్పారు. 5 ఏళ్లలో మహిళలకు వడ్డీలేని లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. పంట నష్టం జరిగిన వెంటనే రైతులను ఆదుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ వచ్చాకే వర్షాలు రావడం లేదని కేసీఆర్ అంటున్నారని... జూన్‌లో ప్రభుత్వం బీఆర్ఎస్‌ది కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న దగ్గరి నుంచే వర్షాలు రావట్లేదన్నారు. రిజర్వాయర్‌లో ఎక్కడ నీళ్లు లేకున్నా అది కేసీఆర్ పుణ్యమేనని చెప్పారు. నీటిని సద్వినియోగం చేసుకోకపోవడం వల్లే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు.



## పోస్టల్ బ్యాలెట్ కోసం సకాలంలో
# ఫారం-12(డి) సమర్పించాలి

**- జిల్లా కలెక్టర్ శశాంక**

**రంగారెడ్డి జిల్లా,(వెలుతురు):** పోస్టల్ బ్యాలెట్ కోసం అవకాశం కలిగి ఉండి, దానిని వినియోగించదల్చిన వారు ఈ నెల (ఏప్రిల్) 20వ తేదీ లోపు నిర్ణీత ఫారం-12(డి) పూరించి సంబంధిత శాఖల నోడల్ అధికారుల ద్వారా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు అందజేయాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక సూచించారు.

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో అత్యవసర సేవల పరిధిలోకి వచ్చే వివిధ శాఖల నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ శశాంక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అత్యవసర సర్వీసులకు చెందిన వారికి ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తోందని అన్నారు. ఎన్నికల కమిషన్ ద్వారా మీడియా పాసులు కలిగిన జర్నలిస్టులకు కూడా ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎలక్షన్ కమిషన్ వెసులుబాటు కల్పించిందని అన్నారు. అయితే పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేసేందుకు వీలుపడని వారు పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని వినియోగించుకునేలా చూడాలని నోడల్ అధికారులకు సూచించారు. ఏప్రిల్ 20వ తేదీ లోపు సమర్పించే ఫారం -12(డీ)లను మాత్రమే పరిగణలోకి తీసుకుని పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఫారం -12 (డీ) దరఖాస్తులు నోడల్ అధికారి నుండి, లేదా ఎన్నికల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల నుండి కూడా పొందవచ్చని, ఎలక్షన్ కమిషన్ పోర్టల్
నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత ఆర్.ఓ కార్యాలయానికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. అయితే ఒకసారి పోస్టల్ బ్యాలెట్ కోసం నిర్ణీత ఫారం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ మే 13 న నిర్వహించే పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసే అవకాశం కల్పించబడదని, ఓటరు జాబితాలో వారి పేరును పోస్టల్ బ్యాలెట్ కింద మార్కింగ్ చేయబడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, నోడల్ అధికారి కృష్ణ రెడ్డి, చేవెళ్ళ ఎఆర్ఓ సాయిరాం, అత్యవసర సర్వీసుల పరిధిలోకి వచ్చే వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2వ తేదీకి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కౌంటింగ్ వాయిదా

**మహబూబ్‌నగర్ ఏప్రిల్ 1(వెలుతురు):** మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కౌంటింగ్ వాయిదా పడింది. ఈ నెల 2వ తేదీన జరగాల్సిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కౌంటింగ్ వాయిదా వేయాలంటూ జిల్లా కలెక్టర్‌కు



ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో కౌంటింగ్ చేపట్టొద్దంటూ ఆదేశాల్లో పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు పార్లమెంట్ ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున వాయిదా వేయాలని కోరింది. పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ పూర్తయిన తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ చేపట్టాలని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. జూన్ 2వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## వ్యవసాయ గోదాంలో భారీ అగ్ని ప్రమాదం

**వనపర్తి ఏప్రిల్ 1(వెలుతురు):** వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలోని వ్యవసాయ గోదాంలో సోమవారం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తు మార్కెట్ గోదాంలో




మంటలు చెలరేగి గన్నీ బ్యాగులు, వడ్ల బస్తాలు దగ్ధమయ్యాయి. భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. ప్రమాదం జరిగిన వెంటనే మార్కెట్ సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పుతున్నారు. ప్రమాదం జరిగే సమయంలో 70 వేల ధాన్యం బస్తాలు, 15 లక్షల గన్నీ సంచులు ఉన్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలయాల్సి ఉంది.

## ఆర్మూర్‌లో తెగిపోయిన నిజాంసాగర్ ప్రధాన కాలువ కట్ట

**ఆర్మూర్ ఏప్రిల్ 1 (వెలుతురు):** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో నిజాంసాగర్ కాలువ తెగిపోయింది. సోమవారం తెల్లవారుజామున పట్టణ కేంద్రంలో నిజాంసాగర్ ప్రధాన కాలువ కట్ట తెగిపోయింది. దీంతో కాలువను ఆనుకొని ఉన్న జర్నలిస్టు కాలనీలోకి నీరు వచ్చిచేరింది. మధ్యరాత్రి వేళ ఒక్కసారిగి నీరు ఇండ్లలోకి రావడంతో కాలనీవాసులు పరుగులు పెట్టారు. నీటి ప్రవాహానికి విద్యుత్ స్తంభాలు కింద పడిపోయాయి. దీంతో ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అయితే కాలువ తెగిపోవడానికి ఇరిగేషన్ అధికారుల నిరక్ష్యమే కారణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అధికారులు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.








## సామూహిక ఇఫ్తార్‌లతో
# మత సామరస్యానికి నాంది

**- మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**జహీరాబాద్, 01 ఏప్రిల్, వెలుతురు:** సామూహిక ఇఫ్తార్లతో మత సమరస్యనికి ప్రతీకలుగా నిలుస్తాయని, మన దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపంగా ఉందని, కొందరు రాజకీయ స్వార్థంతో మతల మధ్య ఉన్న ఐక్యతను దెబ్బతిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఫ్రెండ్స్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిధులుగా మంత్రి దామోదర్ రాజనర్సింహ, ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్ష ఉన్న ముస్లిం నాయకులకు, పార్టీ శ్రేణులను మంత్రి, ఇంచార్జ్ చంద్రశేఖర్ ఖార్జురా పండ్లు తినిపించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ చంద్రశేఖర్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు చాలా పవిత్రమైందని నెల రోజులపాటు ముస్లిం సోదర సోదరీమణులు కఠోర దీక్షలతో ఉపవాసాలు ఉంటారని, మన దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, కొందరు తమ స్వార్థంతో రాజకీయ లబ్ది కోసం మతల మధ్య చిచ్చుపెట్టి రెచ్చగొడుతుందని అన్నారు. అనంతరం మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ...వై ఎస్ ఆర్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలకు 4శాతం రిజర్వేషన్ కల్పించిందన్నారు. లింగయత్‌లను బి సిలుగా గుర్తించ్చిందని, దీని వల్ల 80వేల మంది మైనారిటీ లబ్దిదారులు డాక్టర్ లుగా,



ఇంజనీర్ లుగా తయారు అయ్యారన్నారు. లింగయత్ లను జాతీయ స్థాయిలో ఓ బి సి లుగా గుర్తించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. ఈ ఎన్నికలు కాగానే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తయని ఇది దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలనీ అన్నారు. ఎన్నికలు పూర్తి కాగానే, గ్రామ స్థాయి నుండి ఇందిరమ్మ కమిటీలు నియమించి వాటి ద్వారా వివిధ పథకాల లబ్ది దారులను ఎంపిక చేస్తామన్నారు. అందరు కలిసి కట్టుగా పని చేసి జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ ను గెలిపించాలని, జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి 40వేలకు తగ్గకుండా మెజారిటీ సాధించాలని నాయకులకు, కార్య కర్తలకు ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ డా ఏ చంద్రశేఖర్, తెలంగాణ రాష్ట్ర ఎఫ్డిసి చైర్మన్ ఎన్ గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ సాయి చరణ్, పార్లమెంట్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# సంపాదకీయం..

## ఫోన్ ట్యాపింగ్‌లు...డబ్బుల పంపిణీ ప్రకంపనలు!

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఫోన్ ట్యాపింగ్ లాగితే అనేక విషయాలు బయట పడుతున్నాయి. ఇందులో టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యలంలో ఎన్నికల్లో డబ్బుల పంపిణీ జరిగినట్లు తాజాగా గుర్తించారు.ఎన్నికల్లో గెలవడానికి, విపక్షాలను నిలువరించడానికి ఎంతగా అధికార దుర్వినియోగం జరిగిందో గమనించవచ్చు. నిజంగా ఇంత దారుణం జరగడం క్షమించరాని నేరంగా పరిగణించాలి. ఎన్నిక ల్లో గెలవడం కోసం పోలీసులను ఉపయోగించుకుని బయటపడుతన్నామన్న ధీమాతో ఉన్నప్పటికీ ప్రజలు ఇచ్చిన సాక్‌తో కెసిఆర్ మైండ్ బ్లాక్ అయ్యింది. ఎపిలోనూ ఇంతకాలం ఇదే తరహాలో వ్యవహారం నడిచిందని తెలుస్తోంది. అక్కడా ప్రభుత్వం మారితేనే అసలురంగు బయటపడుతుంది. గతంలో వైఎస్ హయాంలో 108 వాహనాల్లో డబ్బుల సరఫరా జరిగిందన్న ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడేమో పోలీసుల సమక్షంలోనే ఇలా డబ్బుల చేరవేత జరిగిందన్న ఆరోపణలు రావడం దుర్మార్గమైన కిరాతక చర్యగా చూడాలి. ప్రజలకోసం అని బయలుదేరి రైతులను పరామర్శించేందుకు వెళ్లిన కెసిఆర్ హుంకరింపులు చూస్తే సాధారణ తెలంగాణ వాసులు గుండెలు మండుతున్నాయి. ఆయనలో ఉన్న అసహనం బయట పడుతుంది. ఇన్ని అవకతవకలు బయటపడుతున్నా ఒక్కమాట కూడా మాట్లాడకుండా, ప్రభుత్వంపై నిందలు వేసే ప్రయత్నం చేయడం..దొంగేదొంగ అన్నట్లుగా ఉంది. ఇంతకాలం కెటిఆర్, హరీష్ రావు, కవితలు మాత్రమే ఇలా అసహనం వ్యక్తం చేశారు. ఇప్పుడు కెసిఆర్ కూడా తన అక్కసును వెళ్లగక్కు తున్నారని అర్థం అయ్యింది. అధికారం పోవడంతో కెసిఆర్ రంకెలు వేస్తున్నారు. కెసిఆర్ హయాంలో సిట్ అధికారులు ఎంత అరాచకంగా వ్యవహరించారో ఇప్పుడు తెలంగాణ పోలీసుల విచారణలో బయట పడుతుంటే కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. కొంతమంది అధికారులు ఉన్నతస్థాయి ఆదేశాల మేరకు తాము పోలీస్ అధికారులం అన్న విషయం విస్మరించి, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకంటే అధ్వానంగా డబ్బులను కూడా పంచారన్న విషయం చూస్తుంటే ఎంతగా బరితెగించారో అర్థం చేసుకోవచ్చు. విచారణ సమయంలో ఇప్పుడు అదుపులోకి తీసుకున్న పోలీసు అధికారుల్లో అత్యధికులు కెసిఆర్ సామాజిక వర్గానికి చెందినవారు కావడం కూడా కులగజ్జితో ఎంతకు తెగించారన్న విషయం మరింత ఆగ్రహం కలిగిస్తోంది. అంటే కులరక్కసి ఎంతగా పనిచేసిందో అర్థం చేసుకోవచ్చు. ఒకే సామాజిక వర్గానికి చెందిన కొందరు పోలీసు అధికారులు విచ్చలవిడితనంతో తెలంగాణను గుప్పిట పెట్టుకుని అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించారన్నది ప్రజలకు తెలిసి వస్తోంది. ఇప్పుడు పలువురుని ప్రశ్నిస్తే మా ఫోన్లు కూడా ట్యాపింగ్‌లో ఉన్నాయిని చెబుతున్నారు. ఏకంగా ఓ బిల్డర్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. తన ఫోన్ ట్యాపింగ్ చేసి తనను బెదరించి కోట్లు కొల్లగొట్టారని ఆరోపించాడు. ఇప్పుడా విషయంలోనూ విచారణ సాగుతోంది. కెసిఆర్ ప్రభుత్వం గద్దె దిగాక ...స్వేచ్ఛ వచ్చింది.. ఫోన్లు మాట్లాడే స్వేచ్ఛను పొందామని ప్రొఫెసర్ కోదండరామ్ చెప్పడం చూస్తే వీటి ఆగడాలు ఎంతగా మితిమీరి పోయాయో గమనించవచ్చు. ఎపిలోనూ ఇలాంటి తతంగమే జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. టిడిపి ఈ విషయంలో ఆరోపణలు చేస్తూనే ఉంది. అంటే తెలుగు రాష్ట్రాల్లో ఫోన్ ట్యాపింగ్ అన్నది ఒకే తరహాలో సాగిందని అర్థం చేసుకోవచ్చు. ఇరువురు ప్రభుత్వాధినేతలు కూడ బలుక్కుని చేశారని అనిపిస్తోంది. ఇకపోతే తమ ఫోన్లు ట్యాపింగ్ అవుతున్నాయి, దీంతో తమ కార్యకర్తలను అరెస్ట్ చేస్తున్నారని పిసిసి చీఫ్‌గ ఆఉన్న సమయంలో రేవంత్ తీవ్ర ఆరోపణలు చేశారు. నాటి ఇంటిలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు పేరు చెప్పి గట్టి హెచ్చరికుల చేశారు. ఈ క్రమంలో ఆనాటి ప్రభుత్వంలో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్కేంద్రంగా సాగిన ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పాత్రధారిగా భావిస్తున్న టి.ప్రభాకర్‌రావు పోలీసుల ఎదుట లొంగి పోనున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు అరెస్టయిన పోలీసు అధికారులు.. దర్యాప్తులో ప్రభాకర్‌రావు చెప్పినట్లు చేశాం అంటూ వాంగ్మూలం ఇవ్వడంతో అన్ని వేళ్లు ఎస్ఐబీ మాజీ చీఫ్ వైపే చూపుతున్నాయి. దాంతో ప్రభాకర్‌రావు అమెరికా నుంచి తిరుగు ప్రయాణ మయ్యారనే సంకేతాలు వస్తున్నాయి. గత ప్రభుత్వం చెప్పింది మేం చేశాం ప్రభాకర్ రావు ఇప్పటికే ఓ పోలీస్ అధికారితో వ్యాఖ్యానించారనే విషయం తెలిసిందే..!మొత్తంగా టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ(ఓఎస్డీ) రాధాకిషన్‌రావు దర్యాప్తులో చెబుతున్న విషయాలు విస్తు గొలిపేవిగా ఉన్నాయి. తెలంగాణలో ఎన్నికల సందర్భంగా వారు ఏం చేశారో కూడా విచారణ సందర్భంగా నిందితులైన అధికారులు చెప్పుకొచ్చారు. ప్రత్యర్థి రాజకీయ పార్టీలు నగదు తరలించకుండా కట్టడి చేయడంతోపాటు అధికార పార్టీకి చెందిన నగదును పోలీసు వాహనాల్లో తరలించామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా కొందరు అధికారులు తమ పరిమితిని అతిక్రమించి వ్యవహరిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. రేపు ఆంధప్రదేశ్‌లో ప్రభుత్వం మారితే అడ్డూ అదుపు లేకుండా వ్యవహరించిన అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులపై టెలిగ్రాఫ్ చట్టం ప్రయోగించాలని తెలంగాణ పోలీసులు నిర్ణయించుకొని న్యాయస్థానం అనుమతి కోరారు. న్యాయస్థానం అనుమతిస్తే నిందితులపైన టెలిగ్రాఫ్ చట్టం కింద కేసు పెడతారు. అప్పుడు విచారణలో నేరం రుజువైతే ఉద్యోగాలు పోవడమే కాకుండా జైలుకు వెళ్లాల్సి వస్తుంది. మొత్తంగా కేసీఆర్ ప్రభుత్వం ఎంత అడ్డగోలుగా వ్యవహరించిందో తెలిపే సంఘటనలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. వీటన్నిటి పైనా విచారణ చేయించి కఠినంగ ఆశిక్షిస్తే తప్ప అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ నేతలు చేసిన ఆగడాలకు అడ్డుకట్టవేయలేం. ఇలాంటి నేతలను గుర్తించి ప్రజలు వారిని దూరం పెట్టాలి. ఇలాంటి వారిని ఆదరిస్తే నష్టపోయేది ప్రజలే అని తెలుసుకోవాలి.

## కెసిఆర్ రాజకీయ
# అసహనానికి పరాకాష్ట

మేడిగడ్డ కుంగుబాటు చిన్న విషయమట..పంటలకు నీళ్లు అందకపోవడం ప్రభుత్వ వైఫల్యమట..ప్రభుత్వం చేతగాకపోతే దిగిపోవాలట... నీరు అందించడం లేదని, కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత రంకెలు వేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తన అక్కసును వెళ్లగక్కారు. తాను ఉండివుంటే అని చెప్పకపోయినా..రైతులకు అలాంటి భ్రమలే కల్పించారు. ఇంతకాలం కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ కెటిఆర్, హరీష్ రావులు అంటే..వారి బాటలోనే కెసిఆర్ విమర్శలు చేశారు. ఆయన మాటలు చూస్తుంటే సగటు మనిషికి కూడా ఆగ్రహం తెప్పించేదిగా ఉంది. చేసేదంతా చేసిన కెసిఆర్ ఇప్పుడు నెపాన్ని కాంగ్రెస్ మీదకు నెట్టాలని చూశారు. తన కాలంలో జరిగిన పాపాలకు కనీసంగా స్పందించడం లేదు. అధికారమంటే బాధ్యత అనే విషయం విస్మరించి, తమకు ప్రత్యర్థులే ఉండకూడదన్న ధోరణితో వ్యవహరించిన కెసిఆర్ అడ్డగోలుగా గెలిచిన ఎమ్మెల్యేలను తన మందలో తోలుకున్నారు. తెలంగాణ పునరేకీకరణ అంటూ వక్ర భాష్యాలు చెప్పారు. కలసి పనిచేద్దామని అన్నారు. ఆనాడు ఆయన చెపింది వేదం అయినప్పుడు ఇప్పుడది అర్థం మారుతుందా ..అన్నది ఆయనే చెప్పాలి. ఇప్పుడేమో ఒకరిద్దరు చిల్లరగాళ్లు పోయినంత మాత్రాన నష్టం లేదని బీరాలు పలుకుతున్నారు. నిజానికి పార్లమెంట్‌కు పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరకని దురవస్థ కేసీఆర్‌కు దాపురించింది. నిన్నటి వరకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కోసం కాంగ్రెస్,బీజేపీలు వెతుక్కొన్నాయి. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని లాక్కున్నాయి. రాజకీయాల్లో అదీ ఎన్నికల ముందు ఇది సర్వసాధారణం. ఇప్పుడు బీఆర్ఎస్ తరఫున టికెట్ పొందినవారు కూడా మాకొద్దీ టిక్కెట్ అటూ పారిపోతున్నారు. అధికారంలో ఉండగాకేసీఆర్ విర్రవీగిన రోజులు అప్పుడే మరచిపోలేం. అందుకే ఆయనకు ఈ తరహా పతనమే తప్పదని కాలం గట్టిగానే చెప్పింది. అధికారంలో ఉన్నప్పుడు బలమైన నాయకులను పక్కన పెట్టిన కారణంగా ఇప్పుడు అధికారం కోల్పోయాక ఒంటరిగా అఘోరిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంతో మమేకమై పార్టీని నమ్ముకొని ఉన్నవాళ్ల ను కాదని ప్రజాబలం లేని వాళ్లను, తనకు వంత పాడే వాళ్లను కేసీఆర్ తన చుట్టూ భజన బృందందగా చేసుకున్నారు. ఫలితంగా బలమైన నాయకులు దూరమయ్యారు. ప్రజాబలం లేకపోయినా కేసీఆర్ మనసెరిగి వ్యవహరించడం ద్వారా లాభపడుతూ వచ్చిన వాళ్లు ఇప్పుడు ఒక్కొక్కరుగా ఆయనను విడిచి వెళ్లిపోతున్నారు. ఉద్యమకారులను అవమానించిన కెసిఆర్ ఇప్పడు చిల్లరగాళ్లు అని వ్యాఖ్యానించడం ఆయన ఆక్రోశాన్ని వెల్లగక్కించేలా చేసింది. ఆనాడు అవసరార్థం కెసిఆర్ వద్దకు వచ్చిన వారు..ఇప్పుడు తమ అవసరార్థం మళ్లీ పార్టీ మారుతున్నరు. ఆనాడు ఎంత అవకాశవాదం ఉందో..ఇవాళ కూడా అంతే అవకాశవాదం వుంది. ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన రంజిత్ రెడ్డి, మహేందర్ రెడ్డి తనను పిచ్చోడ్ని చేశారని కేటీఆర్ వాపోయారు. నిజానికి కెసిఆర్ కుటుంబమంతా కలసి ప్రజలను పిచ్చోళ్లను చేశామని వారికి మాత్రమే తెలిసిన విద్య. రాజకీయాల్లో పర్మినెంట్ విధేయత పార్టీ అన్నది ఏనాడో లేకుండా పోయింది. అధికారంలో ఉన్న పార్టీలోనే ఉండడానికి నేతలు ఇష్టపడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరడానికి బీఆర్ఎస్‌కు చెందిన అనేక మంది పోటీ పడుతున్నారు. లోక్‌సభ ఎన్నికల కోసం కేసీఆర్ ప్రకటించిన అభ్యర్థులలో రంజిత్ రెడ్డి, కడియం కావ్య కాంగ్రెస్‌లోకి వెళ్లడం బిఆర్ఎస్ పార్టీ దీనావస్తను సూచిస్తోంది. మరికొందరు అదే బాటలో ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో మమేకమై పార్టీనే నమ్ముకున్న వారిలో ఎవరికి కూడా టికెట్ ఇవ్వకుండా తొలినాళ్లలో అవమానం చేశారు. అధికారం వచ్చాక అలాంటి వారిని దూరం పెట్టారు. అందుకే దానిఫలితం కేసీఆర్ ఇప్పుడు అనుభవిస్తున్నారు. కేసీఆర్ పట్ల ఇప్పుడు ప్రజల నుంచి కనీసం సానుభూతి రావడం లేదు. కేసీఆర్ కుటుంబంపై తెలంగాణ సమాజంలో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది. కవితను అరెస్ట్ చేసినా ప్రజల్లో ఎక్కడా సానుభూతి రాలేదు. ఆ కుటుంబ వ్యవహార శైలే ఇందుకు కారణం అని చెప్పిక తప్పదు.. అధికారంలో ఉన్నప్పుడు నిరంకుశంగా వ్యవహరించిన కారణంగానే కెసిఆర్ ప్రజాదరణ కోల్పోయారు. చేసిన తప్పులను తెలుసుకుని ఇప్పుడున్న ప్రభుత్వానికి తగని మంచి సూచనలు చేస్తూ.. తెలంగాణ అభివృద్ధికి ముందుకు వస్తే కేసీఆర్‌ను మళ్లీ ప్రజలు ఆదరించవచ్చు.రాష్ట్రం విడిపోయిన పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కెసిఆర్ అహంకారం ఒక్కటే కారణమని గుర్తించకుండా ఇంకా విమర్శలు చేస్తే ప్రజల్లో ఉన్న ఆదరణ కూడా పోతోంది.

# సర్దార్ సర్వాయి పాపన్న ప్రతిజ్ఞ

ఊరి కొడితేనేమి పలం... వాడ కొడితే నేమి పలం కొడితే బందర్ బస్తీలు కొట్టాలే .. మైసురు కొట్టాలే నెల్లూరు నేలాలే గోల్కొండ కోట కొట్టాలే..

ఎంగిలి ముంత ఎత్తును అని తల్లీ సర్వమ్మాతో చేసిన శపథం. .. కల్లుగీత గీత కత్తిని రాజ్యాధికార స్థాపన రణానికి చూపుడు కత్తిగా ముందుకు సాగిన సాహసికుడు సర్వాయి పాపన్న అతి సామాన్య గౌడ్ కల్లుగీత వృత్తిదారుడు

తాటికొండ ఖిలే షాపురం కేంద్రంగా చేసుకొని వరంగల్ జిల్లా జనగామకు దగ్గర్లో ఉన్న ఓ.. ఊరు నుండి గోల్కొండ కోట జయించిన వీరుడు సర్వాయి పాపన్న

1687 నుంచి 1724 వరకూ 37 ఏళ్ల పాటూ మొగల్ సేనలను, మొగల్ సర్కారును గడగడలాడించిన ఆ వీరుడు తాటికొండ ఖిలాషాపూర్ కేంద్రంగానే యుద్ధం కొనసాగించాడు సర్వాయి పాపన్న

ఈ ఊళ్లోలోనే కోటలు నిర్మాణం చేసాడు సాధారణంగా కోటల్ని కట్టేది రాజులు....మహారాజులు....సామ్రాట్టులు....చక్రవర్తులు....

కానీ....కల్లు గీసేవాడు కట్టిన కోట....

అసామాన్యుడైన అతిసామాన్యుడు కట్టిన కోట.....సాధారణ వ్యక్తి కట్టిన అసాధారణమైన కోటలు ఇవి .

అదే ఈ కోటల ప్రత్యేకత.

పాపన్న చరిత్ర అసామాన్యమైనది.

పుట్టింది 1650లో కల్లుగీత కుటుంబంలో. మొగల్ ల అరాచాకాలను, విద్వేషా దాడులను చూసి పాపన్న లావాలా కుతకుతలాడిపోయేవాడు. బడుగుల సేనకు ప్రాణం పోశాడు.....

పన్నెండు మంది బహుజన మిత్రులతో మొదలైన పాపన్న సేన పన్నేండు వేలకు పెరిగింది.....

రెడ్లు, బ్రాహ్మణులు, వెలమలన్న తేడా లేకుండా కులమతాల కతీతంగా అందరూ పాపన్న సేనలో చేరారు. “అదిగో పాపన్న వస్తావుంటే

కుందేళ్లు కూర్చుండబడెను ,లేడిపిల్లలూ లేవలేవు పసిబిడ్డలు పాలు తాగవు నక్కలు సింహాలు తొక్కబడును” అదీ పాపన్న శౌర్యం....

పాపన్న మొగలుల పన్ను వసూలును, దౌర్జన్యాన్ని సవాలు చేశాడు...నవాబులు జమీందార్లను దాడులు చేసేవాడు ,కోటల్ని కొల్లగొట్టాడు...ఆ డబ్బును గ్రామాల్లో పంచేవాడు. ఎల్లమ్మబీ మైసమ్మ పోచమ్మ గుడులు, గోపురాలు కట్టాడు. ఆ రోజుల్లోనే సహపంక్తి బోజానాలు ఏర్పాటు చేసాడు. మొగల్ నిరంకుశుల పాదాల కింద నలుగుతున్న ప్రజాధర్మాన్ని పునరుద్ధరించాడు. నల్లగొండలో భువనగిరి, వరంగల్లులో తాటికొండ, కొలనుపాక, చేర్యాల, కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్ లలో కోటలు కట్టించాడు. 1675 లో సర్వాయిపేట గ్రామాన్ని ఏర్పాటు చేశాడు. అక్కడ ఒక కోటను కట్టించాడు. అలాంటి వీరుడి రాజధాని తాటికొండ ఖిలాషాపూర్.

తాటి కొండ ఖిలాషాపూర్ సర్వాయి పేట కోటలు అన్నీ కూడ శత్రు దుర్భేధ్యమైనవి. ఖిలేషాపురంకోట పూర్తిగా, ఇటుకలు, గ్రానైట్ రాళ్లను కూడా విరివిగా ఉపయోగించారు.

చుట్టూ ఉన్న కొండలు కోటకు తొలి రక్షణ కవచంలా నిలిచాయి....కోటలలో నాలుగు పెద్ద బురుజులు, పలు ద్వారాలున్నాయి....అయితే ద్వారాలన్నీ ఏనుగుల్లాంటివి రావడానికి వీల్లేకుండా చిన్న చిన్నగా ఉన్నాయి....శత్రువుపై తుపాకులు గురిపెట్టేందుకు ఏర్పాట్లున్నాయి....దొంగ దెబ్బలు తీసేందుకు మలుపులు, ఇరుకు సందులు ఉన్నాయి... అవసరమైతే పారిపోయేందుకు మూడు సొరంగాలున్నాయి. ఒకటి తాటికొండ కోటకు, మరొకటి నాంచారి బావికి ఉన్నాయి. మూడో సొరంగం ఎక్కడికి వెళ్తుందన్నది ఎవరికీ తెలియదు...అది ఈ రాజకోట రహస్యం.....

ఈ కోట గోడలు, బురుజులు, ద్వారాలూ, లోపలి నిర్మాణాలు పాపన్న గౌడ్ వ్యూహ నైపుణ్యానికి నిలువెత్తు నిదర్శనాలు....ఈ కట్టడం అతని యుద్ధ తంత్రం ఎలాంటిదో తెలియచేస్తుంది....ఆ వీరుడి చెరగని ముద్ర ఈ కోటలో అడుగడుగునా.... అణువణువునా కనిపిస్తుంది...

తాటికొండ కోట ఐదంచల కోట నిర్మాణం ఇది శత్రుదుర్భేద్యమైనది.



కాకతీయులు, ముసునూరి నాయకులు, రెడ్డిరాజుల స్వాతంత్ర్యపతాకాలు మురికిపట్టి, చిరిగిపోయి, తెలుగుగుండెపై మొగల్ జెండా నాటుకుపోయిన చీకటి రోజుల్లో వెలుగు రేఖ సర్వాయి పాపన్న. హుస్నాబాద్ ఎల్లమ్మ తల్లికి గుడి కట్టించాడు. ఆ గుడి నేటికీ పాపన్న పౌరుషాగ్నినే హోమాగ్నిగా చేసుకుని ధర్మకాంతులు వెదజల్లుతోంది.

ఓరుగల్లు, నల్లగొండలు కలిసే చోట రైతుల పొలాలు ఎండి పోకుండా చెరువులు తవ్వించాడు. చెక్ డ్యామ్‌లు కట్టించాడు. గ్రామీణుడికి బువ్వ దక్కాలన్న తాపత్రయం పాపన్న జీవితమంతా కనిపిస్తుంది.

పాపన్న ఓరుగల్లు నేలలోపుట్టిన వీరుడే కావచ్చు. కానీ తెలుగు, కన్నడ నేలలను విముక్తం చేయాలన్న కల ఆయన కళ్లలో సదా సర్వదా మెదలాడేది.

“కొద్తే గోల్కొండ కొట్టాలె
నెల్లూరు బస్తీలు కొట్టాలే
బందరు బస్తీ కొట్టాలె
బచ్చీనపెటలు కొట్టాలె
మైసూరు జిల్లాలు కొట్టాలె”
అన్నదే పాపన్న కల.

ధూల్మిట్ట గ్రామంలో ఉన్న వీరశిలమీద పాపన్న గురించిన శాసనంలో ఇలా వ్రాసి ఉంది.

“బండి పోతగౌడ
షాపుర్ ఖిలా పులిగౌడ
యేబదిరొడ్డి షర్వారాయుడ
సౌదరు పాపడు....”

ఆ శాసనంపై శత్రువును వలపన్ని బంధించే పాపడి వ్యూహానికి ప్రతీకగా సాలెపురుగు, పరాక్రమానికి ప్రతీకగా సింహం, రాజ్యమేలిన కారణంగా రాజలాంఛనంగా ఛత్రం, ఉంటాయి. పాపన్న పరాక్రమ గాథనంతా నాలుగు బొమ్మల్లో చెబుతాయి.

చివరికి మొగల్ సుల్తాన్ బహదూర్‌షా మాయోపాయంతో తాటికొండ ఖిలాషాపూర్ కోటలపై దాడి చేస్తాడు...... పాపన్న దాన్ని తిప్పికొట్టడమే కాదు అటు ఓరుగల్లు, ఇటు గోల్కొండ కోటలపై దాడి చేసి జయించాడు.. మొగలుల్ని మట్టి కరిపించాడు. పలు రోజులు యుద్ధం సాగింది....ఒకరు తరువాత మరొక మొగల్ సర్దారు వచ్చి యుద్ధం చేశాడు. అందరినీ దునుమాడాడు, చివరికి పోరాడుతూ పోరాడుతూనే యుద్ధ భూమిలో పాపన్న ప్రాణం వదిలాడు.

తాటికొండ ఖిలాషాపూర్ కోటలను చూడండి. ఖిలాషాపూర్ లో పాపన్న విగ్రహాలు ఉంటాయి... కోట అంతా కలయతిరిగాక ఒక్క నిమిషం ఆ విగ్రహం ముందు నిలుచొండి...మన నేలను తిరిగిన మన పాపన్న ను మదినిండ తలచుకొండి. పాపడి ప్రతిజ్ఞను తలచుకొండి

“ఎంగిలి ముంతా ఎత్తాలేను
కొట్టుదును గోల్కొండపట్టణం
ఢిల్లీకి మోజూరునవుదును
మూడు గడియల బందరు కొట్టుదును
మూలకోట కందనూర చూసి
బంగారు కడియాల పెట్టుదూను
మనకింత బంట్రోతుదనమేల తల్లీ”
అంటు ఆయన ప్రతిజ్ఞ



- అంబాల నారాయణ గౌడ్
గౌడ ఐక్య సాధన సమితి
రాష్ట్ర అధ్యక్షులు, 9949652024

# సంతోషమే సంపూర్ణ బలం



‘సంతోషమే సగం బలం’ అన్నారు వెనుకటికి మన పెద్దలు. మారిన ఆధునిక ప్రపంచ పోకడల పరిస్థితుల్లో పైనానుడిని మార్చుకోవలసిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. “సంతోషమే సంపూర్ణ బలం” అని చెప్పుకోవడమే కాకుండా ఆచరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆధునికత పెరిగే కొద్దీ సంతోషం స్థానంలో ఒత్తిడి, మానసిక కుంగుబాటు, నైరాశ్యం లాంటి అవలక్షణాలు అంతకంతకూ పెరుగుతున్న నేపథ్యంలో ‘సంతోష’ ర్యాంకింగ్‌లో కూడా భారత దేశం వెనుకబడుతున్నదని మరోసారి రుజువైంది. అత్యంత సంతోషభరిత దేశాల్లో భారత దేశం పొరుగున వున్న చైనా, నేపాల్, పాకిస్తాన్, మయన్మార్‌ల కన్నా మనం దిగదుడుపుగా వున్నామంటే మన దేశ పరిస్థితులు ఎలా వున్నాయో విశదీకరించనక్కర లేదు. ఐక్యరాజ్యసమితి ప్రతి ఏడాది ప్రపంచం సంతోష దినోత్సవంగా జరుపుకునే మార్చి 20న సంతోష దేశాల ర్యాంకింగ్‌ను ప్రకటిస్తుంది. ఈ దఫా ఐక్యరాజ్యసమితి 143 దేశాల ప్రజల మనోగతాలను తెలుసుకొని ర్యాంకులను ప్రకటిస్తే ఇందులో భారత దేశం 126వ స్థానంలో నిలువగా,

అధిక జనాభా వున్న చైనా 60, నేపాల్ 93, పాకిస్తాన్ 108, మయన్మార్ 118 ర్యాంకుల్లో వున్నాయని తేలింది. వరుసగా ఏడోసారి ఫిన్లాండ్ సంతోష ర్యాంకింగ్‌లో అగ్రస్థానం మరోసారి దక్కించుకోవడం విశేషంగా చెప్పవచ్చు. తాలిబన్ల పాలనలో క్షణమొక నరకంగా బతుకులీడుస్తున్న అఫ్ఘానిస్తాన్ ర్యాంకింగ్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. వరుసగా ఏడోసారి అగ్రస్థానం ఘనతను సాధించుకున్న ఫిన్లాండ్ ఉత్తర యూరపులో ఒక చిన్న దేశం. ఇక్కడ జనాభా 55 లక్షలే. ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలు, అశాంతిలేని ఆహ్లాదకర జీవితాలను అనుభవిస్తున్నారని అందుకే ఇక్కడి ప్రజల ఆయుర్దాయం 81.27 ఏళ్లకు పెరిగిందని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. తొమ్మిది ప్రమాణాల ప్రాతిపదికన సమితి సంతోషకర దేశాల జాబితాను నిర్ధారిస్తుంది. ముఖ్యంగా దేశ జిడిపి, ప్రజల జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం, అందుబాటులో ఆరోగ్యం, విద్య, స్వేచ్ఛ, ప్రజాస్వామిక హక్కులు, ప్రజాస్వామ్య పాలన, పౌర హక్కులు లాంటి అంశాలను పరిశీలించి, విశ్లేషించి ర్యాంకింగ్‌లను సాధికారికంగా ప్రకటిస్తారు.

ఈ అంశాల్లో ఫిన్లాండ్ వరుసగా ఏడోసారి అగ్ర ర్యాంకింగ్ ఘనతను సాధించడం సాధారణ విషయం కాదు. ఈ దేశం చిన్నదే అయినా ఇక్కడ లక్షా 88 వేల సరస్సులున్నాయనడం అతిశయోక్తి కాదు. నిజం. అంతకు మించి 40 దాకా జీవవైవిధ్యాన్ని ప్రతిబింబించే జాతీయ పార్కులున్నాయి. ఫిన్లాండ్ రాజధాని హెల్సింక్‌కి కూతవేటు దూరంలోనే దట్టమైన అడవులు ఉన్నాయి. ఎటు చూసినా పచ్చదనమే కనిపిస్తుంది. ప్రకృతిలో ఇక్కడి ప్రజలు దైనందిన ఒత్తిడుల నుంచి సేదదీరుతూ పరవశిస్తుంటారు. నేరాలు, ఘోరాలు ఇక్కడ అరుదు. స్వేచ్ఛ, సామాజిక భద్రత అపరిమితం. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సంపూర్ణ విశ్వాసం ఈ దేశ సొంతం. పౌర స్పృహ ప్రపంచానికే ఆదర్శప్రాయంగా ఇక్కడ వుంటుంది. పరిసరాల పరిశుభ్రత, వ్యర్థాల నివారణ, నిర్వహణలో ఆధునిక విధానాలు ఇక్కడి ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతున్నాయి. రోడ్లు, ప్రజా రవాణా, ఆహారం లాంటి విషయాల్లో కూడా ఇక్కడ ఆదర్శ విధానాలు అమలవుతున్నాయి. ప్రజలు ఇంటి నుంచి లేదా పని ప్రదేశం నుంచి బయటకు వస్తే ఆహ్లాదకర వాతావరణమే తప్ప ఎక్కడా కల్లోల వాతావరణం కనిపించదు.

పరిశుభ్రమైన నీరే కాకుండా గాలి కూడా కలుషితం కాని స్వచ్ఛ విధానాలు అమలు చేస్తుండడంతో ప్రజల ఆరోగ్యాలు కూడా అత్యున్నతంగా వుంటాయి. అన్నిటికీ మించి పాలనలో అవినీతి కనిపించదు. పౌర సేవలన్నీ నిజాయితీగా అందరికీ అందుబాటులో ఉంటాయి.

పగలైనా, రాత్రి అయినా ఇక్కడ భద్రతకు ఢోకా వుండదు. మహిళల రక్షణకు కూడా అత్యంత ప్రాధాన్యమిస్తారు. ఇతర దేశాల మాదిరిగా ఇక్కడ అనిశ్చిత రాజకీయ వాతావరణం కనిపించదు. ఎవరి పని వారు ప్రశాంతంగా చేసుకుంటూ పోవడంతోనే సంతోషభరిత దేశంగా ఫిన్లాండ్ నిలుస్తున్నదని అక్కడి పౌరులు గర్వంగా చెబుతుంటారు. ఇలాంటి పరిస్థితులు భారత దేశంలో ఎప్పుడొస్తాయా అని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వంతో పాటు ప్రజల్లో జవాబుదారీతనం, క్రమశిక్షణ, పౌరస్పృహ ఇతరులను గౌరవంగా చూసే విశాల దృక్పథం వస్తే తప్ప సంతోషకర ర్యాంకింగ్‌లో మనం మొదటి స్థానం కాకున్నా మొదటి 30 స్థానాలకైనా ఎదగగలం. దానికి కావాల్సింది అందరిలో సామాజిక నిబద్ధత.

# టిక్కెట్లు దక్కకపోవడంతో తిరుగబాట్లు



టీడీపీ విడుదల చేసిన చివరి జిబితాతో చాలా నియోజకవర్గాల్లో అసంతృప్తులు బయటపడుతున్నాయి. కొందరు తిరుగుబాట్లు చేస్తున్నారు. కొందరు పార్టీని వీడుతున్నారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలో కొత్త సమస్య వచ్చి పడింది. ఇప్పటి వరకు ఉన్న గ్రూపుల గోల మరింత ఎక్కువ అయ్యే ప్రమాదం ఉందని శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఇద్దరు సీనియర్ నేతలు టికెట్ కోసం పోటీ పడ్డారు. కళా వెంకట్రావు ఒకవైపు, కలిశెట్టిఅప్పలనాయుడు ఇంతకాలం పోటీ పడ్డారు. చివరికి ఇప్పుడు ఆ స్థానం బీజేపీకి వెళ్లిపోయింది. వీళ్లంతా తీవ్ర నిరాశకు గురయ్యారు. ఇద్దరు నేతలు పూర్తిగా డీలాపడిపోయారు. అయితే అధినాయకత్వం వారికి మరో ఛాన్స్ ఇచ్చింది. ఎచ్చెర్ల టికెట్ ఆశించిన కలిశెట్టి అప్పలనాయుడికి విజయనగరం ఎంపీ స్థానం ఇచ్చింది. చీపురుపల్లి నుంచి కళావెంకట్రావుకు ఛాన్స్ ఇచ్చింది. ఒకే స్థానం కోసం పోటీ పడుతున్న ఇరు వర్గాలకు రెండు వేర్వేరు స్థానాలు ఇచ్చి ఇద్దరూ కలిసి పని చేసేలా ప్లాన్ చేసింది. ఈ ఇద్దరు తూర్పుకాపునేతలు ఎచ్చెర్ల అసెంబ్లీ స్థానం కోసం గత కొంత కాలంగా ఒకే పార్టీలో ప్రత్యర్థులుగా మారారు. ఇప్పుడు ఇద్దరికీ విజయనగరం జిల్లాతో ముడిపడి ఉన్న స్థానాలు కేటాయించడంతో ఒకరి కోసం మరొకరు పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిపురుపల్లిలో బొత్సపై వ్యతిరేకత ఉన్నప్పటికీ అక్కడ ఇంచార్జ్‌గా ఉన్న కళావెంకట్రావు తమ్ముడు దాన్ని అందిపుచ్చుకోలేకపోతున్నాడని భావించి కళా వెంకట్రావును అక్కడకు పంపించారు. వీళ్లు ఒకే ఫ్యామిలీ మెంబర్స్ కావడంతో సమన్వయం కూడా ఉంటుందని అధినాయకత్వం ఆలోచన. చీపురుపల్లి నియోజకవర్గంలో కిమిడి నాగార్జునకి ఇస్తారని అనుకున్నారు. కానీ చివరి నిమిషంలో కళా వెంకట్రావు పేరు రావడంతో స్థానిక నాయకత్వం కొంత వ్యతిరేకంగా ఉంది.ఎచ్చెర్లలో ఉంటున్న అభ్యర్థికి చీపురుపల్లి సీటు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే నాగార్జునతోపాటు అనుచరులు టీడీపీకి రాజీనామా చేశారు. స్వతంత్రంగా పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నారు. ఇది కళా వెంకట్రావుకు కాస్త తలనొప్పి వ్యవహారంగా మారింది. విజయనగరం ఎంపిగా కలిశెట్టి అప్పలనాయుడుకి అధినేత చంద్రబాబు అవకాశం కల్పించడంతో ఆయన వర్గీయులు హర్షం వ్యక్తం చేశారు. కిమిడి కళా వెంకట్రావుకు చీపురుపల్లి కేటాయించడంపై ఆయన వర్గీయుల్లో నిరాశ కనిపిస్తోంది. మొదట విజయనగరం పార్లమెంట్ స్థానం కళా పేరునే పరిశీలించింది. అయితే ఆయన సుముఖత వ్యక్తం చేయకపోవడంతో మీసాలగీత, కంది చంద్రశేఖర్, కలిశెట్టి అప్పలనాయుడు పేర్లు ప్రస్తావనకు వచ్చాయి. చివరకు అప్పలనాయుడుని ఖరారు చేశారు. చీపురుపల్లి స్థానానికి కూడా గంటా శ్రీనివాసరావు, కళావెంకట్రావును పరిశీలించారు. చివరకు కళా వెంకటరావుకి కేటాయించారు. అప్పలనాయడు విషయంలో ఎలాంటి వ్యతిరేకత కనిపించకపోయినప్పటికీ కళా వెంకట్రావు విషయంలో కనిపిస్తున్న వ్యతిరేకతను అధినాయకత్వం ఎలా సెట్ చేస్తుందో అన్నఆసక్తి కనిపిస్తోంది.



## భారతీయ జనతా పార్టీ నవాబుపేట్ మండల ఇంచార్జిగా సోమనోల్ల రామకృష్ణారెడ్డి..


**నవాబుపేట్ (వెలుతురు న్యూస్):**

బీజేపీ నవాబుపేట్ మండల ఇంచార్జిగా సోమనోల్ల రామకృష్ణారెడ్డి నీ చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే K.S. రత్నం,వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు మాధవరెడ్డి గారు అధికారికంగా నియమించారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఇచ్చిన ఇంఛార్జి బాధ్యతతో అందరం కలిసి పార్టీని మరింత పటిష్టంగా తయారుచేస్తాం అని తెలిపారు. నాకు ఈ బాధ్యత ఇచ్చిన KS రత్నం అన్నగారికి,జిల్లా పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సింగపూర్ రమేష్ బీజేపీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి సారా జగన్ దళిత మోర్చ జిల్లా అధ్యక్షులు గాలయ్య, శ్రీనివాస్, లక్ష్మణ్,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించవద్దు

**- పుర కమిషనర్ సత్యనారాయణ రెడ్డి**

**తుర్కయంజాల్,వెలుతురు:** సింగల్ యుజ్ ప్లాస్టిక్ ను వినియోగించరాదని తుర్కయంజాల్ మున్సిపాలిటీ పురపాలక సంఘ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం నాడు



కోహెడ లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంటింటికి చెత్త సేకరించే ఆటోలకు మాత్రమే చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు. ఎవరు కూడా చెత్త బయట వేయరాదన్నారు. రోడ్డుకు ఇరువైపులా పొదలను తొలగించుట, గుంతలను పోల్చుట, రోడ్లను చదును చేయటం, ప్లాస్టిక్ సేకరణ రోడ్లను శుభ్రపరచుట, దోమ లార్వాలను నివారించే రసాయనాలను పిచికారి చేయటం వంటి కార్యక్రమాలు ఉన్నాయని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, నాగేష్, హరీష్, జవాన్ నాగేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**నారాయణపూర్, వెలుతురు న్యూస్:**

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో చలివేంద్రాన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామిని ఎమ్మెల్యే అభినందించారు. ప్రజలకు



సేవ చేయాలనే సంకల్పం గొప్పదని ఉప్పల లింగస్వామిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముందుగుల బాలకృష్ణ, మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి, నాయకులు గుత్త ప్రేమ్చందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ,ముద్దంగుల నరసింహ, ప్రముఖ్ రెడ్డి,బుజ్జి, బిక్షపతి నాయక్, ఉప్పల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సభ


**రంగారెడ్డి వెలుతురు ఏప్రిల్ 01:**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి వర్ధంతి ఏప్రిల్ 2, రోజున ఉదయం 9.30గంటలకు అంబేడ్కర్ విగ్రహం, ఎల్ బినగర్ రింగ్ రోడ్, నందు నిర్వహించబడును. కావున పాపన్న వారసులు అందరు అధిక సంఖ్యలో పాల్గొని పాపన్నకు నివాళులు అర్పించగలరు..

రఘు గౌడ్ బొంగు, అద్యక్షులు,
వీరమళ్ళ దేవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి,
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ సంగం.



## నేడు సర్దార్ సర్వాయి పాపన్న 314వ వర్ధంతి




**హైదరాబాద్, వెలుతురు:** తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని నేడు పాపన్న గౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా ఆత్మ బలిదాన్ దినోత్సవంగా జరిపించుకోవడం మనం అదృష్టంగా భావించాలని కావున నేడు కూకట్పల్లి వై జంక్షన్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి బడుగు బలహీన వర్గాల నాయకులు, గౌడ్ సంఘ నాయకులు, ముఖ్య నాయకులు అందరూ వస్తున్నారని ఈ కార్యక్రమానికి అందరూ హాజరు కావాల్సిందిగా గౌడ సంఘం రాష్ట్ర నాయకులు రామన్ గౌడ్ అన్నారు.





# ఘనంగా ఎంపీడీవో పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలు సమావేశం

**నవాబుపేట్ (వెలుతురున్యూస్):**

దాదాపు గత కొన్ని ఏళ్లుగా నవాబుపేట్ మండల అధికారిగా సేవలందించి ప్రజాసమస్యల పరిష్కారానికి మండల ప్రగతికి కృషి చేసి రాజకీయాలకు అతీతంగా అందరి అభిమానాన్ని చూరగొన్న సౌమ్యురాలుగా ప్రజాభిమానం పొంది అంకిత భావంతో పనిచేసిన ఎంపిడిఓ ఎదునూరి సుమిత్రమ్మ శేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం, అపూర్వం, అభినందనీయం అని నవాబుపేట్ ఏమార్వో బి.జయరాం, సూపడెంట్ అజయ్ కూమర్, ఎంపీఓ విజయ్ కుమార్, ఎంఇఓ గోపాల్ అన్నారు. నవాబుపేట్ లింగంపల్లి లక్ష్మారెడ్డి గార్డెన్లో ఎంపిడిఓ సుమిత్రమ్మ పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది కార్యదర్శులు ఎంపిడిఓ ను సన్మానించి జ్ఞాపికలను బహూకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుమిత్రమ్మ మాట్లాడుతూ... నవాబు పేట్ మండల ఎంపీడీవోగా పని చేస్తూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ విధి నిర్వహణలో అధికారులకు తగు సూచన సలహాలు ఇస్తూ తన వంతు కర్తవ్యం నిర్వహించి విధి నిర్వహణలో కఠినంగా ప్రవర్తించినట్లయితే మనసులో పెట్టుకోకుండా ఉండాలని కోరినారు. అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు మండల ఇతర సిబ్బంది అధికారులు అందరి సహాయ సహకారాలతో అభివృద్ధిపై నిరంతరం కృషి చేస్తూ నాతో పాటు సహచరులు,రెవెన్యూ,పోలీస్,ఇతర డిపార్ట్మెంట్ వారందరు నాకు పూర్తిగా సహకరిస్తూ నన్ను ముందుకు నడిపించిన తోటి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బి.జయరాం సూపర్డెంట్ అజయ్ కుమార్,వికారాబాద్ ఎంపిడిఓ సంఘం అధ్యక్షులు సత్యయ్య,ఎంపీఓ విజయ్ కుమార్,డిఎల్ పిఓ సంధ్యారాణి, డిప్యూటీ డిఇ మాధవరెడ్డి,డిప్యుటీ ఏఇ లక్ష్మయ్య,ఏపిఓ లక్ష్మిదేవి, ఎంఈఓ గోపాల్,మీనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఎస్సి హాస్టల్ వార్డెన్ శుక్లవర్ధన్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు ఇతర సిబ్బంది మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో భాజపా ప్రభుత్వం ఏర్పడడం ఖాయం

**మూడోసారి ఎంపిగా భారీ మెజారిటీతో గెలువబోతున్న బీబీ పాటిల్**

**భాజపా విజయమే ప్రధాన లక్ష్యం**

**తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ యువజన అధ్యక్షుడు ఆలూరె ఈశ్వర్ ప్రసాద్**

**జహీరాబాద్, 01 ఏప్రిల్, వెలుతురు:**

సంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ విజయం సాధించేందుకు అహర్నిశలు కృషి చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ యువజన అధ్యక్షుడు ఆలూరె ఈశ్వర్ ప్రసాద్ అన్నారు. సోమవారం కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర భాజపా అధ్యక్షుడు కిషన్ రెడ్డిని తన మద్దతుదారులతో మర్యాదపూర్వకంగా కలిశారు.

పారిశ్రామికంగా విశిష్ట కలిగిన జహీరాబాద్ ప్రాంతం ఈపాటికి అభివృద్ధిలో శరవేగంగా ముందుకు సాగు తోందని,




గత కొన్ని సంవత్సరాలుగా జహీరాబాద్ ప్రాంతాన్ని నిమ్స్ కేటాయించడంతో మరింత అభివృద్ధి పెరిగే అవకాశం పుష్కలంగా ఉన్నాయని మూడోసారి ఎంపిగా భారీ మెజారిటీతో గెలవబోతున్నారని బీబీ పాటిల్ తో అభివృద్ధి చెందుతుందని ఆలూరె ఈశ్వర్ ప్రసాద్ పేర్కొన్నారు.

ఈ ప్రాంతం మరింత పారిశ్రామికంగా అభివృద్ధి చెంది యువతి యువకులకు ఉపాధి కల్పించడానికి ఎంతో ప్రయోజనం చేకూరాలని అన్నారు. కేంద్రంలో భాజపా ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని, జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ విజయం సాధించడం సత్యమని ఈ విజయంతో యువతి యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత అవకాశాలు పుష్కలంగా దక్కనున్న అన్నారు. నరేంద్ర మోడీ పాలనలో అనేక సంక్షేమ పథకాలు, దేశ భద్రత, అభివృద్ధి, కఠినమైన నిర్ణయాలను సానుకూలంగా చేదించి విజయవంతంగా కొనసాగించడం ఎంతో శుభ పరిణామం అన్నారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ విజయ కోసం తన వంతుగా కృషి చేస్తానన్నారు.

# రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి..

**వెలుతురు తిమ్మాపూర్ మండలం ఏప్రిల్ 01:**

రైతులెదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తిమ్మాపూర్ మండల బీజేపీ నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందించారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు నిర్వహించిన కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సుమారు నాల్గు నెలలు గడుస్తున్నా కూడా రైతులకిచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు.రెండు లక్షల రుణ మాఫీతో పాటుగా,రైతు పెట్టుబడి సాయం,అలాగే వరి పంటకు 500 బోనస్ లాంటి హామీలను హామీలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ నేతృత్వం లో రైతుల సమస్యల పరిష్కారం కోసం కరీంనగర్ కలెక్టరెట్ ఎదురుగా మంగళవారం జరిగే రైతు దీక్ష కార్యక్రమంలో రైతులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,



ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్, కార్యవర్గ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,పాశం రాఘవరెడ్డి,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కంది రాజేందర్ రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి,గర్రెపల్లి యాదగిరి గౌడ్ తదితరులు వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.





## కొత్త త్రాగునీరు వాటర్ ట్యాంకు ఏర్పాటు చేయాలి

**హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్**

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 01:**
సోమవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ లోని ఓల్డ్ కామేలా లో నివాసం ఉంటున్న ప్రజలు హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ మీ పిలిచి వారి యొక్క సమస్యలను వినిపించడం జరిగింది. అందులో ముఖ్యమైన సమస్య వాటర్ పైప్ లైన్ మరియు కమ్యూనిటీ హాల్ దగ్గర ఉన్న త్రాగునీరు యొక్క ట్యాంక్ పగిలిపోవడంతో వారు చాలా ఇబ్బంది పడుతున్నారని వీళ్లంతా త్వరగా కొత్త ట్యాంక్ ను ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి స్పందిస్తూ కార్పొరేటర్ మహాలక్ష్మి రావణ్ గౌడ్ వెంటనే అధికారులకు ఫోన్ చేసి వీలైనంత త్వరగా ఒక కొత్త ట్యాంక్ ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మహేష్, జగదీష్, మురళి, శివ గతంలో పాల్గొన్నారు.

## జీవితాలను ఆగం చేస్తున్న ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్‌లు

**బెట్టింగ్ నిర్వహకులను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 01:**
ఐపీఎల్ క్రికెట్ నిర్వహణ సందర్భంగా బెట్టింగ్ నిర్వహకులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీసు యంత్రాంగాన్ని కోరారు. బెట్టింగ్ అనేది ఒక విష సంస్కృతి అని దీనివల్ల అనేక జీవితాలు ఆర్థికంగా నష్టపోయి, అనేక కుటుంబాలు రోడ్డున పడి నాశనం అవుతున్నాయని అన్నారు. ఈ బెట్టింగ్ విశ సంస్కృతి పట్టణాల నుండి గ్రామీణ ప్రాంతాలకు కూడా వ్యాపించింది. రెట్టింపు డబ్బులు వస్తాయని ఆశతో భార్యల మీద బంగారం తాకట్టు పెట్టి మరి బెట్టింగ్ లు పెడుతున్నారు. చివరకు చాలామంది ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని అన్నారు. ఎంతమంది జీవితాలను ఆగం చేస్తున్న ఈ బెట్టింగ్ వ్యసనానికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని లింగంగౌడ్ పేర్కొన్నారు.

## CNAPS కాంపిటేటివ్ ఎగ్జాంలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి

**హయత్ నగర్ వెలుతురు ఏప్రిల్ 01:**
నారాయణ స్కూల్ ఆల్ ఇండియా CNAPS కాంపిటేటివ్ ఎగ్జాంలో హయత్ నగర్ బ్రాంచ్ విద్యార్థినీ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. కీర్తి శ్రీ 4వ క్లాస్ ISCO ఆల్ ఇండియా 1వ ర్యాంక్





సాయి ప్రణీత్ రెడ్డి 1ST క్లాస్ ISSO ఆల్ ఇండియా 7వ ర్యాంక్ సాధించడం జరిగింది. వీరికి రవీంద్రభారతిలో ప్రశంసా పత్రాలను మెడల్స్ ను అందించడం జరిగింది. 1st ర్యాంకు విద్యార్థినికి ప్రత్యేకంగా టాబ్ ను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్ర బాబు, ప్రిన్సిపల్ లావణ్య రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మానస ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## బిఆర్ఎస్ అడవిదేవులపల్లి మండల పార్టీ అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా

**- కురాకుల చిన రామయ్య**



**అడవిదేవులపల్లి వెలుతురు ఏప్రిల్ 01:**
బిఆర్ఎస్ అడవిదేవులపల్లి మండల పార్టీ అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి కురాకుల చిన రామయ్య రాజీనామా చేసారు. ఈమేరకు మిర్యాలగూడ పట్టణంలో పత్రికా ప్రకటన విడుదల చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. మాజీ హోం శాఖా మంత్రి, మాజీ సిఎల్పీ నాయకులు కుందూరు జానారెడ్డితో తనకు 40 సంవత్సరాల అనుబంధం ఉందని, నల్లగొండ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం క్రియాశీలకంగా పనిచేసేందుకు తనకున్న సుదీర్ఘ రాజకీయ అనుభవం, అనుబంధంతో కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. త్వరలో జరుగనున్న ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కృషి చేస్తానన్నారు.





# వీగిపోయిన అవిశ్వాసం..

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
సంస్థాన్ నారాయణపురం మండల ఎంపీపీ గుత్తా ఉమాదేవి పై ప్రవేశ పెట్టిన అవిశ్వాసం వీగిపోయినట్టు ఆర్డీవో శేఖర్ రెడ్డి ప్రకటించారు. ఆర్డీవో అధ్యక్షతన జరిగిన సమావేశంలో 13 మంది ఎంపీటీసీలకు 8 మంది ఎంపీటీసీలు హాజరు కావడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయినదని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి తెలిపారు. అవిశ్వాసం గెలవాలంటే 2/3 ప్రకారం 9 మంది సభ్యులు రావాలని కేవలం యెనిమిది మంది సభ్యులు రావడంతో అవిశ్వాసం వీగిపోయింది అని ఆర్డిఓ తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ ఎంపిటిసిలు మాట్లాడుతూ.. ఆర్డిఓ శేఖర్ రెడ్డి అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారని 12 మందికి నోటీసులు ఇచ్చి 13 మందిని ఓటింగ్ అడుగుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ ఎంపీటీసీలు తమకు న్యాయం జరగాలని ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠా యించి ఆర్డిఓ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఎంపీ డీవో కార్యాలయం వద్దకు బిఆర్ఎస్ కార్యకర్తలు రావడంతో స్వల్ప తోపులాట జరగడంతో పోలీసులు చెదరగొట్టి పరిస్థితిని అదుపు చేశారు.





## రైతులకు భరోసా కల్పించడం కోసమే

# కరీంనగర్లో రైతు దీక్ష...

**మొదటి నుండి రైతుల కోసం కొట్లాడి రైతులకు అండగా ఉన్న పార్టీ బిజెపి...**

**బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 01:**
రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని, సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని, రైతులకు అండగా నిలవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తు, మొద్దు నిద్రలో ఉందని, ప్రభుత్వాన్ని మేల్కొల్పడానికి, రైతులకు భరోసా కల్పించడానికి మంగళవారం కరీంనగర్లో రైతు దీక్ష చేపడు తున్నట్లు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్ల మెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ తెలిపారు. సోమవారం కరీంనగర్‌లోని శుభ మంగళ గార్డెన్లో ఎన్నికల నిర్వహణ కమిటీ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన బాధ్యులకు తగిన దిశా నిర్దేశం చేశారు. అనంతరం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు.

మొదటినుండి రైతుల కొసం కొట్లాడి,రైతులకి అండగా ఉన్న పార్టీ బిజేపి అన్నారు. నాడు కెసిఆర్ రైతాంగానికి వ్యతిరేకంగా వ్యవహరించి, వరి వేస్తే ఉరి, రైతులను గోస పెడితే ముందుండి కొట్లాడింది బిజేపి పార్టీని అని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ విధానాలనే అవలంబిస్తుందన్నారు.

సాగునీళ్లు లేక రైతులు అల్లాడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తుం దని, కరువు ఉందని కుంటిసాకులు చెప్పుకుంటూ తప్పించుకోవాలని చూస్తుందన్నారు.

రైతుల కోసం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేద న్నారు. రైతుల 2 లక్షల రుణమాఫీ , ఎకరాకు 15 వేల రైతుబంధు, కౌలు రైతులకు రైతుబంధు ఏమైందని ఆయన ప్రశ్నించారు.

కుంటి సాకులు చెప్పకుండా , ఎన్నికలలో ఇచ్చిన హామీలని కాంగ్రెస్ నెరవేర్చాలన్నారు. గతంలో ముఖ్యమంత్రి హోదాలో కెసిఆర్ రామడుగు వచ్చి పంటనష్టం ఇస్తానన్న నేటి పంటనష్టం రాలేదని, కెసిఆర్ కి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని, కరీంనగర్ రైతులకి క్షమాపణ చెప్పిన తరువాతనే కరీంనగర్ లో కెసిఆర్ అడుగుపెట్టాలన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ బాధ్యులు పాల్గొన్నారు.

## పత్రికా సమాచార కార్యాలయం ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్‌గా

# బాధ్యతలు చేపట్టిన షెఫాలీ శరణ్

**వెలుతురు పిఐబి హైదరాబాద్ ఏప్రిల్ 01:**
పత్రికా సమాచార కార్యాలయం ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి షెఫాలీ శరణ్. పదవీ విరమణ చేసిన శ్రీ మనీష్ దేశాయ్ స్థానంలో శ్రీమతి షెఫాలీ శరణ్ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు. శ్రీమతి శరణ్ ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ 1990 బ్యాచ్ కి చెందిన అధికారి..

మూడు దశాబ్దాలకు పైగా విశిష్టమైన కెరీర్‌లో శ్రీమతి షెఫాలీ శరణ్ ఆర్థిక, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, సమాచార మరియు ప్రసార వంటి మంత్రిత్వ శాఖలకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్‌గా సేవలు అందించి ఆయా శాఖల మీడియా ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం అధికార ప్రతినిధిగా కూడా శ్రీమతి షెఫాలీ శరణ్ పనిచేశారు.

ఆరోగ్య మంత్రిత్వ శాఖ డైరెక్టర్ (సాంప్రదాయ ఔషధాల విభాగం/ఆయుష్ (2002-2007)), ఆర్థిక మంత్రిత్వ శాఖలో డైరెక్టర్ (ఆర్థిక వ్యవహారాల విభాగం 2013-2017)గా శ్రీమతి షెఫాలీ శరణ్ పనిచేశారు. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ (ఇన్ఫర్మేషన్ పాలసీ, 2000-2002)లో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (OSD)గా 2007 నుంచి 2008 వరకు లోక్‌సభ మంత్రిత్వ శాఖ, లోక్‌సభ టెలివిజన్, అడ్మినిస్ట్రేషన్ అండ్ ఫైనాన్స్ డైరెక్టర్‌గా శ్రీమతి షెఫాలీ శరణ్ పనిచేశారు.

పదవీ బాధ్యతలు స్వీకరించిన శరణ్‌కి ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో సీనియర్ అధికారులు స్వాగతం పలికారు.



సోమవారం రోజున శ్రీమతి షెఫాలీ బి శరణ్ బాధ్యతలు చేపట్టారు. పదవీ విరమణ చేసిన శ్రీ మనీష్ దేశాయ్ స్థానంలో శ్రీమతి షెఫాలీ శరణ్ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు. శ్రీమతి శరణ్ ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ 1990 బ్యాచ్ కి చెందిన అధికారి..

మూడు దశాబ్దాలకు పైగా విశిష్టమైన కెరీర్‌లో శ్రీమతి షెఫాలీ శరణ్ ఆర్థిక, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, సమాచార మరియు ప్రసార వంటి మంత్రిత్వ శాఖలకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్‌గా సేవలు అందించి ఆయా శాఖల మీడియా ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం అధికార ప్రతినిధిగా కూడా శ్రీమతి షెఫాలీ శరణ్ పనిచేశారు.

ఆరోగ్య మంత్రిత్వ శాఖ డైరెక్టర్ (సాంప్రదాయ ఔషధాల విభాగం/ఆయుష్ (2002-2007)), ఆర్థిక మంత్రిత్వ శాఖలో డైరెక్టర్ (ఆర్థిక వ్యవహారాల విభాగం 2013-2017)గా శ్రీమతి షెఫాలీ శరణ్ పనిచేశారు. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ (ఇన్ఫర్మేషన్ పాలసీ, 2000-2002)లో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (OSD)గా 2007 నుంచి 2008 వరకు లోక్‌సభ మంత్రిత్వ శాఖ, లోక్‌సభ టెలివిజన్, అడ్మినిస్ట్రేషన్ అండ్ ఫైనాన్స్ డైరెక్టర్‌గా శ్రీమతి షెఫాలీ శరణ్ పనిచేశారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి శరణ్‌కి ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో సీనియర్ అధికారులు స్వాగతం పలికారు.

# టికెట్ల కేటాయింపుల్లో బీసీలను విస్మరించిన పార్టీలు

**పార్లమెంటులో ఎన్నికల్లో బీసీల సత్తా ఏందో చూపిస్తాం**

**ఈనెల 7న హైదరాబాద్లో బీసీల రాజకీయ విస్తృత స్థాయి సమావేశం**

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి**



హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 01: గత అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే ప్రస్తుతం జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రధాన రాజకీయ పార్టీలు బీసీలకు టికెట్ల కేటాయింపుల్లో అన్యాయం చషాయని,అధె విధంగా జనాభా దామాస ప్రకారం టికెట్ ఇవ్వకుండా పూర్తిగా విస్మరించాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు
సోమవారం హైదరాబాదులోని దోమలగూడ లో ఉన్న బీసీ భవన్లో జరిగిన బీసీ సంఘాల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.
ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి 17 పార్లమెంటు స్థానాల్లో బీసీలకు 5, టిఆర్ఎస్ 6 టికెట్లు కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ మాత్రం 13 మంది అభ్యర్థులను ప్రకటిస్తే ఇందులో బీసీలకు కేవలం మూడు టికెట్లు మాత్రమే ప్రకటించిందని, ఇది చాలా సోషనీయమని ఆయన అన్నారు.
గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీసీలు రాజకీయ పెట్టు బడి పెట్టలేరనె నెపంతొ అసెంబ్లీ టికెట్లు ఇవ్వకుండా మొఖం చాటేసేయని మళ్లీ ఇప్పుడు అదే వైఖరితో ముందుకెళ్తూ బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన పేరుతో కులపాలన చేయొద్దని స్వేచ్ఛ సమానత్వం ఆత్మగౌరవ నినాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సబ్బండ వర్గాల మద్దతు కూడగట్టుకోవాలి కానీ ఐదు శాతం లేనటువంటి అగ్రకుల సామాజిక వర్గానికి పెద్ద పీట వేసి మిగతా కులాలను విస్మరించడం సరికాదన్నారు.

టిఆర్ఎస్ పార్టీని ఓడించడంలో సబ్బండ కులాలే అత్యంత క్రియాశీలక పాత్ర పోషించారని ఐదు శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గం టిఆర్ఎస్‌ను ఓడించలేదన్న సత్యాన్ని గ్రహించాలన్నారు

ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బీసీ బీసీల రాజకీయ భవిష్యత్తుపై చర్చించి రాజకీయ కార్యాచరణ రూపొందించడానికి బీసీల రాజకీయ విధివిధానాలపై చర్చించడానికి ఈనెల ఏడవ తేదీన హైదరాబాదులోని వందలాదిమంది బీసీ సంఘాల ప్రతినిధులతో బీసీల రాజకీయ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు

ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్ బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ నాయకులు సమతా యాదవ్ ఇంద్రం రజక, మహేష్ మెరు తదితరులు పాల్గొన్నారు.





## తల్లిదండ్రులను కోల్పోయిన గిరిజన బిడ్డకు పెళ్ళికానుకగా
# కుట్టు మిషన్ బహుకరణ బిసమ్మిగౌడ్ ఫౌండేషన్

**జీవన భృతి కల్పించడమే లక్ష్యంగా కుట్టు మిషన్ అందజేత -చిలువేరు సమ్మయ్య గౌడ్**

**తల్లితండ్రులు లేని బిడ్డకు అండగా ఉండి వివాహ వేడుకను ఘనంగా నిర్వహించిన బడి తండా వాసులు**

కేసముద్రం వెలుతురు ఏప్రిల్ 01: కేసముద్రం పట్టణం బడి తండాకు చెందిన రేష్మ– దేవా దంపతుల రిసెప్షన్ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించి తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ అయిన గిరిజన బిడ్డ రేష్మకు పెళ్లి కానుకగా కుట్టు మిషన్ బహుకరించి అక్షింతలు వేసి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూ వరులను ఆశీర్వదించారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్. తల్లిదండ్రులను కోల్పోయిన గిరిజన బిడ్డ రేష్మ వివాహానికి తండావాసులు అందరూ వారికి తోచిన సహాయార్థం అందజేసి తన వివాహ వేడుకను ఘనంగా జరిపించి ఉదారతను చాటుకున్నారు. అంతేగాక పలువురు పెద్దలు వారికి తోచిన సహాయాన్ని అందజేసారు. ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడుతూ సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ రేష్మ ఆర్థికంగా బలపడానే ఉద్దేశంతో తన కాళ్లపై తాను నిలబడి ముందు చూపుగా తను ఎదగాలనే ఆలోచనతో జీవితంలో తనకంటూ ఒక పని కల్పించాలనే సేవా భావంతో జీవన భృతిగా ఉంటుందని కుట్టు మిషన్ ను బహుకరించడం పేదల పక్షాన తాను అందిస్తున్న సేవలు సహాయానికి నిలువెత్తు నిదర్శనంగా ఉన్నాయని అన్నారు. సేవాగుణం కలిగిన సమ్మయ్య గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ రిసెప్షన్ వేడుకలో వీరితోపాటు చిట్ల సంపత్,అజ్మీర రమేష్, వాంకుడోత్ రాజా నాయక్,కొండేటి కళాధర్, ఆయుబ్ ,ఖాన్,గొట్టం రమేష్,భానోత్ బాలు, నాయక్,వాంకుడోత్ సీతారాం, భూక్య బిచ్చు, బానోత్ చక్రు,భూక్య దుశ్యంత్,భానోత్ రమేష్,బానోత్ మారుతి, గుగులోత్ విజయ్,రవి నాయక్, భరత్,భానోత్ వీరన్న, బడి తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.






## తల్లిదండ్రులను కోల్పోయిన
# పిల్లలకు అండగా సమ్మిగౌడ్ ఫౌండేషన్

**దుర్గం శోభ కుటుంబాన్ని పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్**

**50 కేజీల బియ్యం, నెలసరి నిత్యవసర వస్తువులు అందజేసిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్**

కేసముద్రం వెలుతురు న్యూస్: కేసముద్రం మండలం కేసముద్రం విలేజ్ చైతన్య నగర్ కాలనీకి చెందిన దుర్గం శోభ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి 50 కేజీల బియ్యం నెలసరి నిత్యవసర వస్తువులను అందజేసిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం గ్రామస్తుల ద్వారా వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకోనగా మృతురాలు శోభ భర్త ధర్మయ్య కూడా ఈ మధ్యకాలంలోనే మరణించగా తల్లిదండ్రులు ఇద్దరు మరణించడంతో వారి ఇద్దరు కుమారులు దేవేందర్,అమర్, కుమార్తె అఖిల దీనస్థితిలోకి నెట్టబడడంతో వారిని పరామర్శించి పిల్లల యొక్క పరిస్థితి చూసి వారికి ఉండడానికి నిలువ నీడ కొరకై సహాయం అందజేస్తానని అదేవిధంగా పిల్లల చదువుకు ఏర్పాట్లు చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సమ్మి గౌడ్ అందిస్తున్న సహాయం అంతా కాదు నిరు పేదల,నిస్సహాయకుల పాలిట ఆపద్బాంధవుడిలా నిలుస్తున్న తనను అభినందించారు. అదేవిధంగా అదే కాలనీకి చెందిన కొమ్ము భాగ్యమ్మ వెంకన్నల కుమారుడు మధు అనారోగ్యానికి గురై సర్జరీ జరుగగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య, రాజా, వీరేందర్,కత్తెరసాల శ్రీను,కీర్తి సురేందర్, మాసాడి శ్రీను,చిట్ల రవి, ఎన్నమాల మహేందర్, అజ్మీర రమేష్,పెండెల లక్ష్మణ్,పందుల సారయ్య,కొమ్ము నిఖిల్, వల్లందా శ్రీనాథ్,మహేష్ వల్లందాస్,వల్లం దాస్ అశోక్,పందుల సంగీత్, వల్లందాస్ కళ్యాణ్, కొమ్ము రామ కృష్ణ, కొమ్ము యాకయ్య, వల్లందాసు శేఖర్,షేక్ యాకూబి, షేక్ బూబమ్మ,కొమ్ము వెంకన్న, ఉల్లందాసు దేవదానం, గూడెల్లి సోమయ్య, వల్లందాసు సామేలు, పందుల యాకయ్య, వల్లందాసు సుదర్శన్, పందుల ఎల్లమ్మ,దుర్గం మేరమ్మ,దుర్గం సావిత్ర, తదితరులు పాల్గొన్నారు.



# ఏపిలో 117 అసెంబ్లీ స్థానాలకు, 17 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఖరారు

**కడప ఎంపీ అభ్యర్థిగా వైఎస్ షర్మిల**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1(వెలుతురు): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ పడే అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ పార్టీ ఫైనల్ చేసినట్లు సమాచారం. 117 అసెంబ్లీ స్థానాలకు, 17 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేశారు. ఈ జాబితాను రేపు అధికారికంగా ప్రకటించనున్నట్లు ఏపీ కాంగ్రెస్ పీసీసీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మల పేర్కొన్నారు. ఇక సీనియర్ నేత, మాజీ పీసీసీ రఘువీరా రెడ్డి ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నట్టు సమాచారం. అటు అసెంబ్లీ, ఇటు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనని, కేవలం ప్రచారంలో మాత్రమే పాల్గొంటానని రఘువీరారెడ్డి అధిష్టానానికి చెప్పినట్లు సమాచారం. ఇక కడప ఎంపీ అభ్యర్థిగా వైఎస్ షర్మిల పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. కాకినాడ నుంచి పల్లం రాజు, బాపట్ల నుంచి జేడీ శీలం, రాజమండ్రి నుంచి గిడుగు రుద్ర రాజు పోటీ చేయనున్నట్లు సమాచారం.

# దేవాలయ భూములను కాపాడుతాం

**- మంత్రి కొండా సురేఖ**

రాజన్న సిరిసిల్ల ఏప్రిల్ 1(వెలుతురు): దేవాలయ భూములను కాపాడుతామని మంత్రి కొండా సురేఖ తెలిపారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి దర్శించు కున్నారు. ప్రత్యేక పూజలు చేసి



మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు మంత్రికి అర్చకులు ఘన స్వాగతం పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో దేవుడి మాన్యాలు కబ్జాకు గురయ్యాయని తెలిపారు. సర్వే నంబర్ల ద్వారా దేవాలయాలకు హద్దులు గుర్తించి కాపాడుతామని మంత్రి పేర్కొన్నారు.

## కడియంకు టికెట్ ఇప్పించిందే నేనే..
# ఓడగొట్టేది కూడా నేనే!

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

హైదరాబాద్ ఏప్రిల్ 1 (వెలుతురు): బీఆర్ఎస్‌ను వీడిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఫైర్ అయ్యారు. కడియం శ్రీహరికి ఎమ్మెల్యే టికెట్



ఇప్పించింది తనేనని, మంత్రి పదవి వచ్చేలా చేసింది కూడా నేనేనని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో శ్రీహరికి ఏం తక్కువ చేయలేదు. డిప్యూటీ సీఎంగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీ, ఎంపీగా అవకాశాలు ఇచ్చింది పార్టీ.ఆయన పదవులు రావడం కోసం ఎంతో కృషి చేశానని చెప్పారు. ఎన్నో అవకాశాలు కల్పించిన తల్లి లాంటి పార్టీకి బిడ్డ కోసం తీవ్ర ద్రోహం చేశారని మండిపడ్డారు. కష్ట కాలంలో పార్టీకి అండగా ఉండాల్సింది పోయి స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌లో చేరడం ఆయన వక్రబుద్ధికి నిదర్శనమన్నారు. ప్రతి ఎన్నికల్లో కడియం గెలుపునకు కృషి చేశానని, వచ్చే ఎన్నికల్లో కడియం శ్రీహరి ఓటమే లక్ష్యంగా పని చేస్తానని స్పష్టం చేశారు. ఇలాంటి అవకాశ వాదులకు ప్రజలు ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ సీట్లు గెలవడం కోసం రాజకీయాలు చేస్తున్నబిఆర్ఎస్**

**ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

పెద్దపల్లి ఏప్రిల్ 1 (వెలుతురు): కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల విషయంలో ఒక ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. వర్షాలు అధిక శాతంలో పడకపోవడం వల్ల నీటి ఎద్దడి ఏర్పడిందని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.రైతుల విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. బీఅర్ఎస్, బీజేపీ ప్రభుత్వం మాటల వరకే పరిమి తం తప్పా ఆచరణలో పెట్టలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సాగునీరు అందిస్తుందన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మిస్తాం. ఆ తర్వాతే ఎన్నికలకు పోతామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎంపీ సీట్లు గెలవడం కోసం రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.పంట నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఎంపీ టికెట్ విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానం అన్నివర్గాలకు న్యాయం చేస్తుందని తెలిపారు. మంత్రి వెంట ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాని సింగ్ తదితరులు ఉన్నారు.





# నెహ్రూ కావాలనే శ్రీలంకకు కచ్చాతీవు ద్వీపాన్ని అప్పగించారు

### విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్ జైశంకర్ సంచలన వ్యాఖ్యలు

**న్యూడిల్లీ ఏప్రిల్ 1(వెలుతురు):** ప్రస్తుతం శ్రీలంక ఆధీనంలో ఉన్న కచ్చాతీవు ద్వీపం విషయంలో అధికార, విపక్షాల నడుమ లోక్‌సభ ఎన్నికల ముందు వివాదం నడుస్తోంది. దేశభద్రతను ఏమాత్రం పట్టించుకోకుండా, స్పృహలేకుండా నాటి ఇందిరా గాంధీ ప్రభుత్వం శ్రీలంకకు కచ్చాతీవు ద్వీపాన్ని అప్పగించిందని ప్రధాని మోదీ ఆదివారం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేశారు. దాంతో కచ్చాతీవు ద్వీపంపై వివాదం మొదలైంది.తాజాగా విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్ జైశంకర్ కచ్చాతీవు వివాదంపై స్పందించారు. భారతదేశ తొలి ప్రధాని అయిన జవహర్‌లాల్ నెహ్రూ కావాలనే శ్రీలంకకు కచ్చాతీవు ద్వీపాన్ని అప్పగించారని విమర్శలు చేశారు. కచ్చాతీవుకు సంబంధించి 1974లో పార్లమెంట్‌లో అప్పటి విదేశాంగ మంత్రి స్వరణ్ సింగ్ మాట్లాడిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.'స్వేచ్ఛగా, సమానంగా ఇరుదేశాల (శ్రీలంక, భారత్) మధ్య ఒప్పందం కుదురుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నా. ఈ ఒప్పందాన్ని ముగింపు దశకు తీసుకువస్తాం. గతంలో మాదిరిగానే మత్స్యకారుల వేట, నేవిగేషన్ హక్కులను ఇరుదేశాలు సమానంగా పొందుతాయి' అని స్వరణ్ సింగ్ చెప్పినట్లు జైశంకర్ వివరించారు.ఇది జరిగిన రెండేళ్లలో నాటి ప్రభుత్వం మరో ఒప్పందాన్ని తెరపైకి తీసుకువచ్చిందన్నారు. ఆ ఒప్పందం ప్రకారం.. శ్రీలంక సముద్ర జాలాల్లో ఉన్న కచ్చాతీవు ద్వీపానికి భారతీయ మత్స్యకారులు, మత్స్యకార ఓడలు వేటకు వెళ్లకూడదని నిర్ణయించారని తెలిపారు. నాడు జరిగిన ఈ ఒప్పందం కారణంగా గత 20 ఏళ్ల నుంచి సుమారు 6,184 మంది భారత మత్స్యకారులు శ్రీలంక చేతిలో నిర్భందించబడ్డారని చెప్పారు.అదేవిధంగా 1,175 మత్స్యకార ఓడలను శ్రీలంక అధికారులు సీజ్ చేశారని మంత్రి జైశంకర్ వెల్లడించారు. కచ్చాతీవు ద్వీపానికి సంబంధించిన విషయాన్ని గత పదేళ్ల నుంచి తాను పార్లమెంట్‌లో లేవనెత్తుతున్నట్లు తెలిపారు. ఇదే విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి కూడా తనకు పలుమార్లు లేఖలు రాసినట్లు గుర్తుచేశారు. తాను 21 లేఖలకు సమాధానం ఇచ్చినట్లు చెప్పారు.కాగా, కచ్చాతీవు ద్వీపం వ్యవహారం ఇప్పుడు కొత్తగా తెరపైకి వచ్చింది కాదు. ఏళ్ల నుంచి కొనసాగుతోంది. వివరాల కోసం తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై ఆర్టీఐలో పిటిషన్ వేయడంతో దానికి సంబంధించిన మరింత సమాచారం వెలుగులోకి వచ్చింది. ఈ విషయం మీద ప్రధాని మోదీ కాంగ్రెస్‌పై విమర్శలు చేయటంతో ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

### ఏమిటీ వివాదం..?

కచ్చాతీవు తమిళనాడులోని రామేశ్వరం నుంచి శ్రీలంక దిశగా 55 కిలోమీటర్ల దూరంలో పాక్ జలసంధిలో ఉంది. ఇది 163 ఎకరాల అతి చిన్న ద్వీపం. మధ్య యుగంలో శ్రీలంకలోని జాఫ్నా ఆధీనంలో ఉండేది. బ్రిటిష్‌వారి రాకతో శ్రీలంక, భారత్ రెండింటి ఏలుబడిలోకి వచ్చింది. 1948 దాకా తమిళనాడులోని రామనాథపురం జమీందారీ కింద ఉండేది. తర్వాత మద్రాసు పాలనలోకి వచ్చింది. చేపల వేట పెరగటంతో అది తమదంటే తమదని శ్రీలంక, భారత్ ప్రకటించుకున్నాయి.

# మా సమస్యలపై స్పందించిన నాయకులకే మా మద్దతు

### స్పష్టం చేసిన తెలంగాణ వంజరి సేవా సంఘం

**హైదరాబాద్ ఏప్రిల్ 1(వెలుతురు):** కొందరి కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, తమ కుల సమస్యలపై గలమెత్తిన పార్టీలకు నాయకులకు తమ మద్దతు ఇస్తామని తెలంగాణ వంజరి సేవా సంఘం ప్రకటించింది. ఈరోజు సికింద్రాబాద్ లో జరిగిన కార్యవర్గ సమావేశంలో, 75 సంవత్సరాలుగా పేదరికంలో కునారిల్లుతున్న వంజర్లకు ఎటువంటి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి దక్కలేదని, ఎస్టీలలో



ఉన్న రిజర్వేషన్ తొలగించి బీసీ(డి ) జాబితాలో బలవంతంగా కలిపి వంజరుల పట్ల మరణ శాసనం లిఖించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయాన్ని సవరించడానికి, కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒకే దేశము- ఒకే ప్రజా- ఒకే చట్టం విధానాన్ని అవలంబిస్తామని ప్రకటించిందని అదే తరహాలో ఒకే కులం ఒకే రిజర్వేషన్ ఉండాలని మహారాష్ట్ర తరహా డిఎన్టి రిజర్వేషన్ వంజర్లకు దక్కాలని దేశవ్యాప్తంగా ఉన్న వంజరులకు ఒకే రిజర్వేషన్ విధానం అవలంబించాలని వారి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 17 బీసీ కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లుగానే వంజరి కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గ్రామాల్లో నిరుపేద జీవనం సాగిస్తున్న వంజర్లను ఆదుకోవడానికి ప్రత్యేక పథకం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. తమ సమస్యల పట్ల స్పందించిన నాయకులకు మాత్రమే తమ మద్దతు ఉంటుందని, ఈ విషయాన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలని వారు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత వంజరి సేవా సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సాల్వేరు కృష్ణ తెలంగాణ వంజరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎదుగని శంకర్ నారాయణ, ప్రధాన కార్యదర్శి దాత్రిక ధర్మరాజు, ఉపాధ్యక్షులు ఎదగని హరినాథ్, ఏమికే సూర్యనారాయణ,కార్యదర్శి దొరే గంగరాజు, నాయకులు కాలేరు సురేష్, వంజరి టుడే ఎడిటర్ కాలేరు రూపా జ్యోతి ఎదగను సాయి, రత్న మల్లు తదితరులు పాల్గొన్నారు


# హుజురాబాద్ దళితులపై ఈటల రాజేందర్ అనుచరులు దాడి

**హైదరాబాద్ ఏప్రిల్ 1 (వెలుతురు):** ఉప్పల్ ప్రెస్‌క్లబ్‌లో మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అనుచరులు రెచ్చిపోయారు. ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన హుజురాబాద్ దళితులపై ఈటల రాజేందర్ అనుచరులు దాడి చేశారు. మీడియా సమావేశాన్ని అడ్డుకున్న వారిని అసభ్య పదజాలంతో దూషించారు. అంతేకాకుండా మీడియా ప్రతినిధుల పట్ల కూడా దురుసుగా ప్రవర్తించారు.



మీడియా లోగోలను, కెమెరాలను ఈటల మద్దతుదారులు ధ్వంసం చేశారు. ప్రెస్ క్లబ్‌లోని ఫర్నీచర్‌ను పగులగొట్టి, భయభ్రాంతులకు గురి చేశారు. హుజురాబాద్ దళితులు భయపడి బయటకు వెళ్లిపోయారు. ఈటల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ ఆయన మద్దతుదారులు నినాదాలు చేశారు. ఈ దాడికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఈటల అనుచరులపై చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ దళితులు డిమాండ్ చేస్తున్నారు.






# రానున్న 2 నెలల పాటు ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**రంగారెడ్డి జిల్లా,(వెలుతురు):** రానున్న 2 నెలల పాటు పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలని, ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి వేసవి త్రాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాల మౌలిక వసతుల కల్పనపై, వేసవిలో ఉష్ణోగ్రతలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ శశాంక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామాలలో పట్టణాలలో తాగునీటి ఎద్దడి సమస్య తలెత్త కుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డు స్థాయిలో త్రాగునీటి సరఫరాకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, త్రాగునీటి పైప్ లైన్ లీకేజీలు అరికట్టాలని తెలిపారు. పనిచేయని బోరు బావులను, చేతి బోర్లను మరమ్మతులతో పునరుద్ధరించాలని, అత్యంత ప్రాధాన్యతతో త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలని అన్నారు. త్రాగునీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు సన్నద్ధం కావాలని అన్నారు. ప్రతి మున్సిపాలిటీలో గ్రామాలలో త్రాగునీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సరఫరాకు సంబంధించిన ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో మున్సిపల్ ఇంజనీర్లు, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఇంజనీర్లు సమన్వయంతో త్రాగునీటి సక్రమ సరఫరా చేయాలని, నీటి లభ్యత, సరఫరాల పట్ల పూర్తి అవగాహన కలిగివుండాలని, సమస్యలు ఏర్పడే ప్రాంతాలను గుర్తించాలని, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరాకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, గ్రామ, మండల స్థాయి అధికారుల క్షేత్రస్థాయి పర్యవేక్షణతో త్రాగునీటి సమస్యను అధిగమించాలని సూచించారు. వేసవి సెలవుల్లో అమ్మ, ఆదర్శ పాఠశాల మరమ్మత్తు పనులు పూర్తీ చేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీచే ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక వసతుల మెరుగుకు సంబంధించిన పనులను వేసవి సెలవులలో పూర్తి చేయాలని డీఈఓను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్మాణ పనులు, విద్యుత్ సౌకర్యం, పెయింటింగ్ వంటి మౌలిక వసతులను కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున చిన్నపిల్లలు, వృద్ధులు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, మధ్యాహ్నం 12 గంటల నుండి నాలుగు గంటల వరకు బయట ఎవరూ తిరగవద్దని, ఎండ వేడిని తట్టుకునేందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ కూలీలలు ఉదయం 7 గంటలకు పనులకు వచ్చి ఉదయం 11 గంటల వరకు పనులు చేసేలా చర్యలు చేపట్టాలని పిడి డీఆర్డీఏను ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు మంచి నీరు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని తెలియజేశారు. ఉపాధి హామీ సిబ్బందికి మహిళా సంఘాల సభ్యులకు సన్ స్ట్రోక్ పై అవగాహన కల్పించాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, భూపాల్ రెడ్డి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# ముగిసిన 17వ హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్

### 40 ప్లస్ డబుల్స్‌ను గెలుచుకున్న తెలంగాణ డిజిపి సివి ఆనంద్

**హైదరాబాద్ ఏప్రిల్ 1 (వెలుతురు):** 17వ హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. తెలంగాణ డిజిపి సివి ఆనంద్‌తో పాటు అరుణ్ 40 ప్లస్ డబుల్స్‌ను గెలుచుకున్నారు, స్కోర్లు 7 అన్ని ఉన్నప్పుడు వారు ఉత్కంఠభరితమైన చివరి టై బ్రేక్‌లో లగ్గాని శ్రీనివాస్ & రాజాను ఓడించారు. సి వి ఆనంద్ తన డబుల్స్ భాగస్వామి అరుణ్‌తో 40 ప్లస్ సింగిల్స్‌లో రన్నరప్‌గా నిలిచాడుప్రెసిడెంట్ నంద్యాల నర్సింహారెడ్డి తెలియజేసిన 17వ హెూటాలో భారతదేశం అంతటా దాదాపు 300 మందికి పైగా పాల్గొన్నారు, టెన్నిస్‌కు మద్దతు ఇస్తున్నందుకు స్పాన్సర్‌లందరికీ, ముఖ్యంగా చీఫ్ స్పాన్సర్ ఉదయ్ రెడ్డి తన్లాకు ధన్యవాదాలు తెలిపారు, ఇది 3వ తాన్లా కప్.

తుది స్కోర్లు క్రింది విధంగా ఉన్నాయి:

17వ హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ -లేక్ వ్యూ అకాడమీ

తుది ఫలితాలు: 31/3/2024

40o సింగిల్స్ ఫైనల్
అరుణ్ కుమార్ బిటి సివి ఆనంద్ 10-4
40o డబుల్స్ ఫైనల్
సివి ఆనంద్/అరుణ్ కుమార్ బిటి ఎల్ శ్రీనివాస్/రాజా 10-7
50o సింగిల్స్ ఫైనల్
ఎన్ నర్సింహారెడ్డి బిటి మణికందన్ 10-9
50o డబుల్స్ ఫైనల్
అజయ్/రాహుల్ బిటి మూర్తి/మనీష్ 10-5
30o సింగిల్స్ ఫైనల్
సూర్య పవన్ బిటి మంజునాథ్ 10-5
30o డబుల్స్
మంజునాథ్/సురేష్ బిటి నిఖిల్/శ్రీరామ్ -10-6
60o సింగిల్స్ ఫైనల్
రామ్ రెడ్డి bt మెహర్ 10-3
60o డబుల్స్ ఫైనల్
ఆనంద్ స్వరూప్/శ్రీనివాస్ బిటి రమణ/మెహర్-10-6
70o సింగిల్స్ ఫైనల్
గజపతి బిటి సాయిరాంబాబు బిటి మదన్మోహన్/సత్యనారాయణ సింగ్ 10-5
70o డబుల్స్ ఫైనల్స్
సాయిరాంబాబు బిటి గజపతి 10-7





# రీపోలింగ్‌కు అస్కారం లేకుండా విధులు నిర్వర్తించాలి: జిల్లా కలెక్టర్ శశాంక

**రంగారెడ్డి జిల్లా,(వెలుతురు):** ప్రిసైడింగ్ అధికారులు అన్ని విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల విధులు పూర్తి అవగాహనతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా, రీపోలింగ్ కు అస్కారం లేకుండా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వహించే రాజేందర్ నగర్ నియోజకవర్గ సిబ్బందికి సోమవారం రాజేందర్ నగర్ మండలం, శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, శేరిలింగంపల్లి నియోజకవర్గ సిబ్బందికిదమాధాపూర్ శ్రీ వేంకటేశ్వర గ్రూప్ ఆఫ్ కాలేజ్ లో ప్రిసైడింగ్ అధికారులు (పీ.ఓ), సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ శ్రీ కె. శశాంక గారు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులు (పీ.ఓ), సహాయ ప్రిసైడింగ్ అధికారులు (ఏ.పి.ఓ.) ఎన్నికల రోజున విధులను నిర్వర్తించడంపై కలెక్టర్ శశాంక పలు సూచనలు, సలహాలు చేశారు. పీవో డైరీ, మరియు 17 సి పై పూర్తి అవగాహన చేసుకోవాలన్నారు. పోలింగ్ రోజున అవసరమ్యే కవర్ లో సరైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. పోలింగ్ ప్రారంభానికి ముందే ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి వివిఫ్యాట్ లలో ఉండే స్లిప్‌లను ప్రత్యేక కవర్‌లో ఉంచాలన్నారు. ఈవీఎం, వీవీప్యాట్ లపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. పీవోలు ఏమాత్రం కంగారు పడకుండా విధులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.

పోలింగ్ అధికారులు ముందుగానే అన్ని విషయాలను తెలుసుకుని ఉంటే విధులను సక్రమంగా నిర్వర్తించగలరని భరోసానిచ్చారు. పోలింగ్ అధికారే పోలింగ్ స్టేషన్ కి ముఖ్య అధికారి అని, పోలింగ్ కి ముందు రోజు, పోలింగ్ రోజు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రిసైడింగ్ అధికారులు (పీ.ఓ), సహాయ ప్రిసైడింగ్ అధికారులు (ఏ.పి.ఓ.) పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగం కొరకు ఫామ్ 12ని తప్పనిసరిగా నింపి సమర్పించాలని సూచించారు. పీవోలు, ఏపీవోలకు మూడు సార్లు శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. ఎన్నికల రోజు విధుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదన్నారు. మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా మీవంతు బాధ్యతగా విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఏవైనా సమస్యలుంటే సెక్టోరియల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. బూత్ ఏజెంట్ల సమక్షంలో ఈవీఎం, వీవీప్యాట్‌పై సీల్ వేయాలన్నారు. అలాగే ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది తప్పకుండా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. వారికి అందుబాటుగా ఒక పోలింగ్ బూత్‌ని ఏర్పాటు చేస్తామని దాని ద్వారా ఓటు హక్కుని వినియోగించుకోవచ్చునని తెలిపారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, రాజేందర్ నగర్ ఎఆర్ఓ వెంకట రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ, ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు


# ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప



గణపతి



సుబ్రమణ్యస్వామి



ఓం శ్రీ సత్యనారాయణ స్వామి నమ:



నమో పార్వతి పతయే నమ:



శ్లో॥ ఓంకార మంత్ర సంయుక్తం, నిత్యం ధ్యాయంతి యోగిన: కామదం మోక్షదం తస్మై ఓంకారాయ నమో నమ: ॥

# శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో

గణపతి, సుబ్రమణ్యస్వామి , పార్వతి పరమేశ్వరులు,సత్యనారాయణ స్వామి , అభయాంజనేయ స్వామి , నవగ్రహాలు

# విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వాన పత్రిక

అభయ ఆంజనేయ



నవగ్రహాలు



స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉత్తరాయన

ఫాల్గుణ మాస బహుళ సప్తమి

తేది 01-04-2024 నుండి 04-04-2024 వరకు

## కార్యక్రమములు

**01.04.2024** సా॥ 4.30 ని॥లకు గణపతి పూజ, విగ్రహాముల ఊరేగింపు.

**02.04.2024** ఉ ॥ 8.00 గం॥లకు గణపతి పూజ , పుణ్యాహవాచనం, రక్షా బంధన అఖండ దీపారాధన, ఋత్విక్ వరణ అంకురారోపణ, యాగశాల ప్రవేశం, యోగిని వాస్తూ క్షేత్రపాలక నవగ్రహా సర్వతో భద్ర మండప అవాహన షోడశ ఉపచార పూజలు జలాధివాసం, అగ్ని ప్రతిష్ఠ, అనంతరం అన్న ప్రసాదాన వితరణ.
సా ॥ 5. 00 గం ॥ లకు మండప పూజలు , ప్రతిష్ఠ , విగ్రహాలకు క్షీరాధివాసం, ఆవాహిత దేవత హోమాలు.
రాత్రి 08.00 గం ॥ లకు తీర్ధ ప్రసాదాల వితరణ.

**03.04.2024** ఉ ॥ 8.00 గం॥లకు అవాహిత దేవతా మండప పూజలు, మూలమంత్ర హోమాలు , ధాన్యాధివాసం.
మం ॥ 12.30 ని॥ లకు అన్న ప్రసాదాల కార్యక్రమం. సా ॥ 5. 00 గం ॥ లకు మండప పూజలు , ఆవాహిత దేవత హోమము, ప్రతిష్ఠ మూర్తులకు ఫల, పుష్ప, శయ్యాధివాసం, చతుర్వేద స్వస్తి.
రాత్రి 08.00 గం ॥ లకు తీర్ధ ప్రసాదాల వితరణ.

**04.04.2024** ఉ ॥ 6.00 గం॥లకు ప్రాత: కాల పూజలు , ఉ ॥ 7.47 ని ॥లకు యంత్ర ప్రతిష్ఠ, విగ్రహా ప్రతిష్ఠ, అనంతరం పూర్ణాహుతి, బలిహరణ కుంభ నివేదన , విగ్రహాలకు నెత్రోన్మీమిళనం, అనంతరం ,

పార్వతి పరమేశ్వర, రమా సహిత సత్యనారాయణ స్వామి వార్ల శాంతి కళ్యాణం, బ్రహ్మాణ ఆశీర్వచనము.

బ్రహ్మ శ్రీ వేద మూర్తులు లోక శ్రీకాంత్ శర్మ గారి ఆధ్వర్యంలో జరుపబడును.


**ముఖ్యగమనిక :**
విరాళాలు సమర్పించు భక్తులు
దేవాలయం వద్ద
సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.

లోకా: సమస్తా సుఖినో భవన్తు

ఆహ్వానించువారు.

**శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం**

తుర్కయాంజాల్ 'X' రోడ్.



# ధర్మ సందేహాలు

వ్యాసుడు చెపుతుంటే వినాయకుడు ఘంటం ఎత్తకుండా వ్రాసింది మన భారత దేశ చివర గ్రామమైన "మాన"లో. హిమాలయాల్లో ఉంది ఈ గ్రామం. భదిరినాత్ వెళ్ళినవారు తప్పనిసరిగా ఈ గ్రామాన్ని దర్శిస్తారు. "జయ" కావ్యమనే మహాభారతాన్ని వినాయకుడు వ్యాసును

పలుకు ప్రకారం రాస్తుంటే పక్కన ప్రవహిస్తున్న సరస్వతి నది తన పరుగుల, ఉరుకుల శబ్దాలకి అంతరాయం కలగకూడదని మౌనం వహించి ప్రవహిస్తుంది. ఈ అద్భుతాన్ని మీరు ఇప్పుడు కూడా చూడవచ్చు. ఆ ప్రదేశాన్ని దాటగానే మళ్లి గలగలలు.

**పిల్లలకు పుట్టు వెంట్రుకలు ఎప్పుడు తీయాలి?**

పిల్లలకు '9 ' వ నెలలో కాని, '11 'వ నెలలో కాని, '3 'వ సంవత్సరం లో కాని తీయవలెను.

**పిల్లలకు అన్నప్రాసన ఎన్నో నెలలో చేయాలి ?**

ఆడ పిల్లలకు '5 ' వ నెలలో, మగ పిల్లలకు '6 ' వ నెలలో అన్న ప్రాసన చేయాలి.

**పంచామృతం, పంచగవ్యములు అని దేనిని అంటారు?**

ఆవు పాలు,ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె, పంచదార, వీటిని పంచామృతం అని,

ఆవు పాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, ఆవు పేడ, ఆవు మూత్రము, వీటిని పంచగవ్యములు అంటారు.

**ద్వారానికి అంత ప్రాముఖ్యం ఎందుకు ఇస్తారు?**

ద్వారానికి పైనున్న కమ్మి లక్ష్మి స్వరూపము, అందుకే దానికి మామిడి తోరణం కడతారు. క్రింద కమ్మి పవిత్రమైనది, కనుక దానికి పసుపు రాస్తారు. శాస్త్ర పరంగా చెప్పాలంటే గడప కు పసుపు రాయడం వల్ల క్రిమి కీటకాలు, విష పురుగులు ఇంట్లోకి రాకుండా ఉండటానికి అనుకోవచ్చు.

**తీర్థాన్ని మూడుసార్లు తీసుకుంటారు. ఎందుకు?**

తొలితీర్థము శరీర శుద్ధికి,శుచికిరెండవ తీర్థం ధర్మ,న్యాయ ప్రవర్తనకు మూడవ తీర్థం పవిత్రమైన పరమేశ్వరుని పరమ పదము కొరకు.

తీర్థ మంత్రం:

అకాల మృత్యుహరణం సర్వవ్యాది నివారణం
సమస్త పాప శమనం విశ్నుపాదోధకం శుభం.

**స్నానము ఎలా చేయవలెను?**

నదిలో ప్రవహామునకు ఎదురుగ పురుషులు, వాలుగ స్త్రీలు చేయవలెను.

చన్నీటి స్నానము శిరస్సు తడుపుకొని, వేడి నీటి స్నానము పాదములు తడుపుకొని ప్రారంబించ వలెను.

స్నానము చేయునపుడు దేహమును పై నుండి క్రిందకు రుద్దు కొనిన కామేచ్చ పెరుగును. అడ్డముగా రుదుకోనిన కామేచ్చ నశించును.

సముద్ర స్నానము చేయునపుడు బయట మట్టిని లోపలి వేయవలెను. నదులలో, కాలువలు, చెరువులలో చేయునపుడు లోపల మట్టిని ముమ్మారు బయట వేయవలెను.(అవి పూడి పోకుండా ఉండటానఇకి)

**ఏ ప్రదేశాల్లో జపం చేస్తే ఎంత ఫలితము ఉంటుంది?**

గృహంలో ఎంత చేస్తే అంత ఫలితం ఉంటుంది. నది ప్రాంతంలో చేస్తే రెట్టింపు ఫలితం వస్తుంది.

గోశాలలో చేస్తే వంద రెట్లు, యాగశాలలో అంతకు మించి ఫలితం వస్తుంది. పుణ్య ప్రదేశాల్లో,

దేవాతా సన్నిదిలోను చేస్తే పదివేల రెట్లు వస్తుంది. శివసన్నిదిలో చేస్తే మహోన్నతమైన ఫలం వస్తుంది. పులి తోలు మీద కుర్చుని జపిస్తే మోక్షం కలుగుతుంది. అలాగే వెదురు తడక మీద కుర్చుని జపం చేస్తే దరిద్రం ఆవహిస్తుంది.

రాతి మీద కుర్చుని జపిస్తే రోగాలు వస్తాయి. నేల మీద కూర్చొని చేస్తే దుఖము, గడ్డి మీద చేస్తే కీర్తి నాశనం అవుతుంది.

**పూజగది తూర్పు ముఖంలో ఉండాలని ఎందుకు అంటారు?**

తూర్పునకు అధిపతి ఇంద్రుడు, ఉత్తరానికి అధిపతి కుబేరుడు. అందుకే పూజగది తూర్పుముఖంగా కాని, ఉత్తర ముఖం గా కాని ఉండాలని అంటారు. దక్షిణానికి అధిపతి యముడు. అందుకే దక్షిణ ముఖంగా ఉండకూడదని అంటారు.

**ఏ ఏ సమయాల్లో ఏ దేవుణ్ణి పూజించాలి?**

సూర్య భగవానుని 4.30 నుంచి ఆరులోగా పూజించాలి. ఈ సమయంలో పూజ శ్రీ రాముకి, శ్రీ వెంకటేశ్వరునికి కూడా ప్రీతీ. ఆరు నుంచి ఏడున్నర వరకు మహాశివుడ్ని, దుర్గను పూజించిన మంచి ఫలము కలుగును. మధ్యాహ్నము పన్నెండు గంటలప్పుడు శ్రీ ఆంజనేయ స్వామిని పూజించిన హనుమ కృపకు మరింత పాత్రులగుదురు. రాహువునకు సాయంత్రము మూడు గంటలకు పూజించిన మంచి ఫలితము కలుగుతుంది. సాయంత్రం ఆరు గంటల సమయాన అనగా సూర్యాస్తమయమున శివపూజకు దివ్యమైన వేల.రాత్రి ఆరు నుంచి తొమ్మిది వరకు లక్ష్మీదేవిని పూజించిన ఆమె కరుణ కటాక్షములు ఎక్కువగా ఉంటాయి. తెల్లవారు జామున మూడు గంటలకు శ్రీమహా విష్ణువును పూజిస్తే వైకుంటవాసుడి దయ అపారంగా ప్రసరిస్తుంది.

**హనుమంతునకు, సువర్చాలకు వివాహం జరిగిందా?**

కొన్ని ఆలయాల్లో ఏకంగా వివాహం కూడా జరిపిస్తున్నారు. హనుమంతుడు బ్రహ్మచారి. సూర్యుని కుమార్తె పేరు సువర్చల. హనుమ సూర్యుని వద్ద విద్యాబ్యాసం చేశాడు. ఆ సమయంలో సువర్చల హనుమని ఇష్టపడింది. విషయం తెలిసిన సూర్యుడు

విద్యాబ్యాసం అనంతరం హనుమని గురుదక్షిణగా సువర్చలాను వివాహమాడమన్నాడు. హనుమ కలియుగాంతం వరకు ఆగమన్నాడు.

ఆ తర్వాత వివాహం చేసుకుంటానని చెప్పాడు. కాబట్టి సువర్చలను హనుమ కలియుగం అంతమైన తర్వాతే వివాహం చేసుకుంటాడు. ఇచ్చిన మాట ప్రకారం, సూర్యునికిచ్చిన గురుదక్షిణ ప్రకారం.

**ఈశాన్యాన దేవుణ్ణి పెట్టె వీలులేకపోతే?**

మారిన జీవన పరిణామాల దృష్ట్యా, ఉద్యోగ నిర్వహనలవల్ల ఎక్కడికైనా వెళ్ళవలసి వస్తుంది. అలాంటప్పుడు దేవుణ్ణి ఈశాన్యాన పెట్టుకునే అవకాశం ఉండకపోవచ్చు. అలాంటప్పుడు దేవుడు పశ్చిమాన్ని చూసేలా ఏర్పాటు చేసుకోవాలి.

**పిల్లలు లేని వారు సుబ్రమణ్యస్వామిని ఎందుకు పూజిస్తారు?**

పార్వతి,పరమేశ్వరులను దర్శించడానికిఅనేక మంది తాపసులు కైలసానికి వస్తారు.అందులో దిగంబర ఋషులు ఉండటంతో

సుబ్రమణ్యస్వామి హేళనగా నవ్వాడు. దానికి పార్వతిదేవి పుత్రుని మందలించి, మర్మాంగాలు సృష్టి వృద్ధి కోసం సృష్టించినవి,

జాతికి జన్మస్థానాలు అని తెలియచెప్పింది. తల్లి జ్ఞాన భోధతో సుబ్రమణ్యస్వామి సర్పరూపం దాల్చాడు కొంతకాలం. జీవకణాలు పాముల్లా ఉంటాయని మనకు తెల్సిందే. ఆ తర్వాత వాటికి అధిపతి అయాడు. అందువల్లే జీవకణాల అధిపతి అయిన సుబ్రమణ్యస్వామి ని పూజిస్తే పిల్లలు పుట్టని దంపతులకు సంతానం కలుగుతుంది.

**మహాభారతాన్ని వినాయకుడు ఎక్కడ వ్రాశాడు?**

వ్యాసుడు చెపుతుంటే వినాయకుడు ఘంటం ఎత్తకుండా వ్రాసింది మన భారత దేశ చివర గ్రామమైన "మాన"లో. హిమాలయాల్లో ఉంది ఈ గ్రామం. భదిరినాత్ వెళ్ళినవారు తప్పనిసరిగా ఈ గ్రామాన్ని దర్శిస్తారు. "జయ" కావ్యమనే మహాభారతాన్ని వినాయకుడు వ్యాసును

పలుకు ప్రకారం రాస్తుంటే పక్కన ప్రవహిస్తున్న సరస్వతి నది తన పరుగుల,ఉరుకుల శబ్దాలకి అంతరాయం కలగకూడదని మౌనం వహించి ప్రవహిస్తుంది. ఈ అధ్భుతాన్ని మీరు ఇప్పుడు కూడా చూడవచ్చు. ఆ ప్రదేశాన్ని దాటగానే మళ్లి గలగలలు.

**శ్రీకృష్ణుడు నెమలి పించాన్ని ఎందుకు ధరిస్తాడు?**

సృష్టిలో సంభోగం చెయ్యని ప్రాణి నెమలి మాత్రమే. శ్రీ కృష్ణుని పదహారువేలమంది గోపికలు. అన్నివేల మంది భామలతో శ్రీ కృష్ణుడు సరససల్లాపాలు మాత్రమే చేశాడు. అల్లరి చేసి ఆడాడు. అంతవరకే మెలిగాడు. ఆవిషయాన్ని తెలియచేయడమే శ్రీకృష్ణుడి

పైనున్న నెమలిపించం భావం. శ్రీకృష్ణుడు కొంటెవాడు మాత్రమే. అయితే శ్రీకృష్ణుడు భోగిగా కనిపించే యోగీశ్వరుడు. వారందరితో పవిత్ర స్నేహసన్నితంగా ఉన్నానని పదపదే చెప్పడమే నెమలిని ధరించడం. నెమలి అంత పవిత్ర మయినది కనుకే మన జాతీయపక్షి అయింది.

**అయిదో తనమంటే?**

ముత్తయిదువ అని అర్థం. పసుపు, కుంకుమ, గాజులు, మెట్టెలు, మాంగల్యం. స్త్రీ ఈ అయిదు అలంకరణలతో కల కల లాడుతుండాలి. స్త్రీకి వివాహం అయిన తర్వాతే మెట్టెలు, మాంగల్యం వస్తాయి.

**స్త్రీలు జుట్టు విరబోసుకొని ఎందుకుండరాదు?**

ఈ చర్య పిశాచాలకు ఆహ్వానం వంటిది. అనేక దుష్ట గ్రహాలూ ఆ సమయంలో ఆవహించి కల్లోలపరిచే శక్తి జుట్టు విరబోసుకున్నప్పుడే వాటికి వస్తుంది. దానికి తోడు విరబోసుకున్న స్త్రీని చూసిన పురుశిడికి ఆ స్త్రీమీద కామం కలుగుతుంది. తద్వారా కుటుంబ సమస్యలు వస్తాయి. అలాగే జుట్టు విరబోసుకు తిరుగుతుంటే లక్ష్మిదేవి అక్కకు కూడా ఆహ్వానమే.

**దేవతల వాహనములు**

| దేవతామూర్తులు | వాహనములు |
|---|---|
| గంగానది | మొసలి |
| యమునానది | తాబేలు |
| ఇంద్రుడు | ఐరావతం |
| చంద్రుడు, వాయుదేవుడు | లేడి |
| శివుడు | వృషభము |
| శని | కాకి, గ్రద్ద |
| సూర్యుడు | ఏడుఅశ్వాలు పూన్చిన రథం |
| రతిమన్మదులు | చిలుక |
| సరస్వతి,బ్రహ్మదేవుడు | హంస |
| లక్ష్మి దేవి | గుడ్లగూబ |
| పార్వతిదేవి | సింహము |
| అమ్మవారు | పెద్ద పులి |
| హనుమంతుడు | ఒంటె |

**ధర్మ, న్యాయ శాస్త్రాల్లో గర్భ స్రావం**

ఇష్టంగా కాని, పరిస్థితులను బట్టి కాని ఎ స్త్రీ అయిన గర్భ స్రావం చేయిన్చుకోన్నచో ఆ పాపానికి ప్రాయశ్చితము లేదు. బ్రహ్మ హత్యా పాతకం కంటే రెండు రెట్లు అధికం. కాబట్టి దానికి కారణమైన మగ వానికి నాలుగు రెట్లు పాపాము.

**యజ్ఞోపవీతము నందు 9 పోగులేమిటి?**

యజ్ఞోపవీతము తొమ్మిది పోగుల్లో తొమ్మిది దేవతలు ఉంటారు. బ్రహ్మ , అగ్ని, అనంతుడు, చంద్రుడు, పిత్రు దేవతలు, ప్రజా పతి వాయువు, సూర్యుడు , సర్వ దేవతలు నివశిస్తారు.

**సంధ్యా వందనము ఏ సమయంలో చేయాలి?**

సూర్యోదయానికి అరగంట ముందు అంటే ఒకట్టిన్నర గడియల ముందు నక్షత్రములు సమాప్తమవుతాయి. కాబట్టి సూర్యోదయానికి అరగంట ముందు కాలం లోనే సంధ్యోపాసనం చేయాలి.

**పంచామృతము ఎలా తయారు చేయాలి?**

పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచాదారాలని అరటి పండుతో జత చేర్చి కొబ్బరి నీరు కావలసినంత కలిపి చేసేది పంచామృతము. పాలు, పెరుగు, నెయ్యి,ఈ మూడు ఒక్కటి గానే లెక్కిన్చుకోవాలి.

**ఈ ఏడుగురు చిరంజీవులు**


అశ్వద్ధామ, బలి చక్రవర్తి, వ్యాసుడు, హనుమంతుడు, విభీషణుడు, క్రుపాచార్యులు, పరుష రాముడు, ఈ ఏడుగురు చిరంజీవులు.

నిత్యం వీరిని స్మరించడం వల్ల ఆనందంగా వందేళ్ళు జీవిస్తారు. ఎనిమిదో వానిగా మార్కండేయున్ని స్మరించడం ద్వారా మృత్యు భయం వీడిపోతుంది.

# ధర్మజిజ్ఞాస

## తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలంటారు కదా! మరి దేవుళ్లకి ఈ పూజలూ వ్రతాలూ ఎందుకు? తలిదండ్రులకి రోజూ నమస్కరిస్తే చాలుగా?!

భగవంతుడి పేరిట పూజలూ వ్రతాలూ చేస్తూ వాటిలో మునిగిపోయి వయసులో పెద్ద అయిన తల్లిదండ్రులకి సకాలంలో భోజనం పెట్టని పక్షంలో, అలాగే తలిదండ్రుల్ని సక్రమంగా గౌరవించని



పక్షంలో ఈ వ్రతాలూ, పూజలూ వ్యర్థమే అని చెప్పడం వాళ్లని ప్రత్యక్ష దైవాలనడంలోని అంతరార్థం. తిండి తినని పక్షంలో వ్యాధి వికటించే పరిస్థితిలో తల్లిగాని తండ్రిగాని ఉంటే వాళ్లకి ప్రత్యేకమైన వంటని చేయించి ఆబ్దికం నాడైనా సరే మరో ప్రదేశంలో భుజింప చెయ్యాలని ధర్మశాస్త్రం నిశ్చయించి చెప్పింది.

**ఏకలవ్యుని విషయంలో ద్రోణుడు ఎందుకలా చేశాడు?**

ఏకలవ్యుడు ఒక ఆటవిక జాతి యువకుడు. ద్రోణాచార్యుని వద్ద విలువిద్యను అభ్యసించాలన్న తన కోరికను ద్రోణుడికి తెలియచేసాడు. కొన్ని కారణాల వల్ల ద్రోణుడు అతని కోరికను తిరస్కరించాడు. దాంతో ఏకలవ్యుడు బంకమట్టితో ద్రోణుని విగ్రహాన్ని ప్రతిష్ఠించుకుని స్వాధ్యయనం ప్రారంభించాడు. ఎంతో దీక్షతో విలువిద్యను అభ్యసించిన ఏకలవ్యుడు అర్జునునితో సమానంగా నైపుణ్యాన్ని సంపాదించాడు. ఒకసారి విలువిద్య సాధనకు అర్జునుడు, ద్రోణుడు తదితరులు అడవికి వేట కుక్కలను తీసుకువెళ్లారు. అందులోని ఒక కుక్క ఏకలవ్యుడు ఉన్న ప్రదేశానికి వెళ్లింది. కొత్తవేషధారణతో ఏకలవ్యుడు కనిపించేసరికి గట్టిగా అరిచింది. కుక్క అరుపుకు చిరాకు కలిగిన ఏకలవ్యుడు ఆ కుక్క నోరు తెరచి. తిరిగి మూసుకునే వ్యవధిలో దాని నోటిలోనికి 7 బాణాలు వేసాడు. తరువాత ఆ కుక్క అత్యంత దయనీయంగా అర్జునునికి కనిపించింది.

విచారించగా ఆ ప్రాంతంలో ఏకలవ్యుడు అనే అతను విలువిద్య నేర్చుకుంటున్నాడని తెలిసింది. ద్రోణాచార్యులు ఏకలవ్యుడిని చూడటానికి వెళ్లారు. ఏకలవ్యుడు తన గురువు గారికి ఘనంగా స్వాగతం పలికాడు. ఏకలవ్యుడి విలువిద్య చూసి ఎంతో సంతోషించారు. అయితే, విలువిద్యలో ఎంతో నైపుణ్యం ఉండి కూడా ధర్మాదర్మ విచక్షణ లేకుండా తనను చూసి అరచింది అనే చిన్న కారణానికి దాని నోట్లోకి బాణాలు వేసి మూగజీవం మీద తన నైపుణ్యాన్ని ప్రదర్శించిన ఏకలవ్యుడి వల్ల లోకానికి, ప్రజలకు ప్రమాదం ఏర్పడుతుందని భావించిన ద్రోణుడు, రాబోయే ప్రమాదాలను ముందే నివారించటానికి ఏకలవ్యుని కుడిచేతి బొటన వేలుని దక్షిణగా ఇమ్మని అడిగాడు. గురువు పట్ల ఎనలేని భక్తి ప్రపత్తులు గల ఏకలవ్యుడు తన భవిష్యత్తు గురించి ఏమాత్రం ఆలోచించక, తన కుడిచేతి బొటనవేలుని కోసి గురు దక్షిణగా సమర్పించాడు.

ద్రోణుడు ఆశించినట్లుగానే ఏకలవ్యుడు ఇక తన విలువిద్యను ప్రదర్శించ లేక పోయాడు.

# అన్నీ ఆయన కోసమే..


**ఇస్లాం వెలుగు**

మానవుడు ఈ ప్రపంచంలో అనేక వాటిని ప్రేమిస్తాడు. కొన్నింటిని చాలా ప్రియమైనవిగా భావిస్తాడు. తల్లిదండ్రుల్ని, భార్యాబిడ్డల్ని, బంధుమిత్రుల్ని ప్రేమిస్తాడు. తనఇంటిని, తన ఊరును, తన దేశాన్ని, తన జీవనసామగ్రిని, పెంపుడు జంతువుల్ని, కొన్ని వస్తువుల్ని, కొన్ని జ్ఞాపకాలను ప్రేమిస్తాడు. ఇది మానవ సహజం. ఆయా పరిధుల్లో ధర్మసమ్మతం. అయితే ఇవన్నీ దేవుని ప్రేమకు, ఆయన ప్రవక్తపై ప్రేమకు లోబడి ఉండాలి. దీన్నే ఈమాన్ (విశ్వాసం) అంటారు. దీని ప్రత్యేకత ఏమిటంటే, ఎప్పుడైనా ఈ రెండింటి మధ్య ఎదురుబొదురు వ్యవహారం సంభవిస్తే..

దేవుడు, దేవుని ప్రవక్త ప్రేమ మాత్రమే ఆధిక్యం పొందాలి. మిగతా ప్రేమలన్నీ తరువాతనే.ఒక వ్యక్తి దేవుని ప్రేమలో నిమగ్నమైనప్పుడు, దైవస్మరణ, చింతనలో లీనమైనప్పుడు, ఆరాధనలో, సేవలో రేయింబవళ్ళు గడినప్పుడు, కృతజ్ఞతా భావంతో అతని ఆత్మ తన్మయత్వం చెందుతున్నప్పుడు, దైవ మార్గంలో కష్టాలు, కడగండ్లు భరిస్తున్నప్పుడు దేవుని కరుణా కటాక్ష వీక్షణాలు అతనిపై ప్రసరిస్తాయి.

దైవం అతణ్ణి తన ప్రత్యేక అనుగ్రహానికి పాత్రుణ్ణి చేస్తాడు. ఈవిధంగా ఒక బలహీనుడైన మనిషి తన చిరు ప్రయత్నంతో దేవుని ప్రేమను పొందగలుగుతాడు. ఆయన కారుణ్యం అతనిపై కుండపోతగా వర్షిస్తుంది. అంటే సర్వకాల సర్వావస్థల్లో దైవ ప్రేమ, దైవప్రవక్త ప్రేమ ఉచ్ఛ్వాస నిశ్వాసలుగా ఉండాలి. ఏపని చేసినా, చేయక పోయినా దైవ ప్రేమ కోసం మాత్రమే కావాలి. ప్రవక్తమహనీయుల వారు ఇలా చెప్పారు. 'ఎవరైతే అల్లాహ్ కొరకే ప్రేమిస్తారో, అల్లాహ్ కొరకే ద్వేషిస్తారో, ఇచ్చినా ఆయన కోసమే, ఇవ్వకున్నా, నిరాకరించినా ఆయన కోసమే చేస్తారో అలాంటి వారు తమ విశ్వాసాన్ని పరిపూర్ణం చేసుకున్న వారవుతారు'.అంటే, మానవ సంబంధాలు కూడా దేవుని ప్రేమ బద్ధమై ఉండాలి. ఎటువంటి ప్రాపంచిక ప్రయోజనాలు కాని, భౌతిక అవసరాలు కాని వీటికి ప్రేరణ కాకూడదు.

ఎవరిపట్లనైనా ప్రేమానురాగాలు కలిగి ఉన్నామంటే, లేక ఎవరితోనైనా విభేధిస్తున్నామంటే దైవ సంతోషమే దానికి పునాది కావాలి. ఎవరికైనా ఏదైనా ఇచ్చినా అది కూడా దైవం కోసమే కావాలి. ఒక నిరుపేదకు ఫలానా సాయం చేయడం వల్ల దేవుడు నన్ను ప్రేమిస్తాడు అన్నభావనే పునాదిగా



ఉండాలి. ఎంతగొప్ప పని చేసినా, ఎంతమంచి పని చేసినా దైవ ప్రసన్నత కోసం మాత్రమే చేయాలి. దాని వెనుక మరే ప్రయోజనమూ ఉండకూడదు. ఏదో ఆశించి చేయకూడదు. నలుగురూ చూడాలని, తనను పొగడాలని ప్రదర్శనా బుద్ధితో చేస్తే అది ఎంత గొప్ప సత్కార్యమైనా బూడిదలో పోసిన పన్నీరే.

# విధేయత లేని ప్రార్థనలు అర్థరహితం

ప్రవాహం లాంటి ప్రార్థనా ధాటి కొందరిది. అంతటి ఆత్మీయావేశం వారి నిజ జీవితంలో ఉంటుందా అంటే అనుమానమే. అద్భుతమైన పదాలు ఏరి కూర్చిన పూదండ మరికొందరి ప్రార్థన. ఆ ఆత్మీయ సౌందర్యం వారి విశ్వాస జీవితంలో మాత్రమే కనిపించదు.. నవరసాలూ గొంతులోనే పలికిస్తూ సాగే ఏక పాత్రాభినయం మరికొందరి ప్రార్థన. కాని వారి విశ్వాస జీవితం నిండా నీరసమే, నటనే. దేవునితోనే నేరుగా సంభాషించే మహిమానందకరమైన సాధనంగా దేవుడే మనకిచ్చిన 'ప్రార్థన' అనే ఆరాధనా మాధ్యమం తాలూకు సరికొత్త రూపాలివి. ప్రార్థనాశక్తిని తక్కువచేసే ప్రయత్నం కానే కాదిది.

'విశ్వాసికి ప్రార్థన ప్రాణవాయువు'. ప్రార్థన సర్వస్వమే, కాని మన క్రియలకు ప్రత్యామ్నాయం కాదు. ఐగుప్తు దాస్య విముక్తి నాటి రాత్రి మోషే వెంబడి నడిచిన లక్షలాది మంది ఇశ్రాయేలీయులు తమ త్రోవలో ముందుకు సాగకుండా అడ్డుపడ్డ ఎర్ర సముద్రాన్ని, వెనక తరుముకొస్తున్న ఫరో సైన్యాన్ని చూసి భయపడి 'ఐగుప్తులో మాకు సమాధులు లేవని మమ్మల్నిక్కడికి తెచ్చావా?' అంటూ మోషే మీద విరుచుకుపడగా, వారికి భయపడి మోషే దేవుణ్ణి ప్రార్థిస్తుండగా, ఇది ప్రార్థించే సమయమా? అని గద్దిస్తూ,'నీ చేతిలోని కర్రతో సముద్రాన్ని కొట్టి, అదిచ్చే దారిలో ముందుకు సాగిపో!!' అన్నాడు దేవుడు (నిర్గమ 14:13–16). దేవుని ఆజ్ఞలకు విధేయులవడానికన్నా ప్రార్థించడానికే ప్రాధాన్యతనిచ్చే వారికి దేవుడు వేసే మొట్టికాయ ఇది.



ప్రార్థన గొప్పది కాని దేవుని పట్ల, దేవుని ఆజ్ఞలపట్ల మన 'విధేయత' మరెంతో గొప్పది. క్రియలు లేని, దేవుని పట్ల విధేయత లేని ప్రార్థన అర్థరహితమైనది. యెరికో తర్వాత 'హాయి' పట్టణంలో ఇశ్రాయేలీయులు ఓడినప్పుడు మొహం చెల్లక ప్రార్థిస్తున్న యెహోషువను, ఓటమికి కారణమైన పాపం ఎక్కడుందో తెలుసుకోకుండా ప్రార్థన ఎందుకు చేస్తున్నావని దేవుడు నిలదీశాడు (యెహోషువ 7:10). అపుడు ఆకాను అనే వ్యక్తి చేసిన అవిధేయతా పాపం బట్టబయలై, ప్రాయశ్చిత్తం కూడా జరిగింది. 'నీవు బలిపీఠం మీద అర్పణ చెల్లిస్తున్నపుడు, ఎవరితోనైనా నీకు విరోధమున్నదని గుర్తొస్తే, అర్పణనొదిలేసి వెళ్లి ముందు సమాధానపడాలి' అన్న యేసుక్రీస్తు ఆదేశం కొత్తనిబంధనకాలపు మన ప్రార్థనలను సరికొత్తగా నిర్వచిస్తోంది (మత్తయి 5:23,24). ప్రార్థనకన్నా, అర్పణకన్నా నిర్దోషమైన హదయానికే దేవుడు విలువనిస్తాడు.



## భరతనాట్యం కంటెంట్ చాలా ఇంట్రెస్టింగ్ గా వుంది: హీరో ఆనంద్ దేవరకొండ

సూర్య తేజ ఏలే డెబ్యు మూవీ 'భరతనాట్యం'. దొరసాని ఫేమ్ కెవిఆర్ మహేంద్ర దర్శకత్వం వహించారు. పిఆర్ ఫిలింస్ పతాకంపై పాయల్ సరాఫ్ నిర్మించారు. మీనాక్షి గోస్వామి కథానాయిక. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ ని క్రియేట్ చేశాయి. వేసవి కానుకగా ఏప్రిల్ 5న విడుదలకు కానుంది. నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ముఖ్య అతిధిగా హాజరైన ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. ఈ వేడుకలో హీరోయిన్ శివాత్మిక, జీవిత రాజశేఖర్, నవదీప్, దర్శకులు శ్రీరామ్ ఆదిత్య, విరించి వర్మ, నిర్మాతలు అభిషేక్ అగర్వాల్, మధుర శ్రీధర్, లగడపాటి శ్రీధర్ అతిథులుగా పాల్గొన్నారు.

ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరో ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ..'భరతనాట్యం' ప్రమోషనల్ కంటెంట్ చాలా ఇంట్రెస్టింగ్ గా వుంది. క్రైమ్ కామెడీ నా ఫేవరేట్ జోనర్. చాలా ఆసక్తికరమైన కథ ఇది. చాలా మంది ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈ సినిమాకి పని చేస్తున్నారు. వివేక్ సాగర్ చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. అలాగే ఎడిటర్ రవితేజ నా ఫేవరేట్ ఎడిటర్. నిర్మాతలు పై పాయల్ సరాఫ్, హితేష్ గారికి ఈ సినిమా మంచి విజయాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను. దొరసాని సినిమా మా అందరికీ చాలా మంచి పేరు తీసుకొచ్చింది. దర్శకుడు కెవిఆర్ మహేంద్ర, నేను, శివాత్మిక.. ఇలా దాదాపు అందరం కొత్తవాళ్లతో ఆ సినిమా చేశాం. ఆ సినిమా మా అందరి కెరీర్ లో ప్రత్యేకంగా నిలిచింది. ఇదే నమ్మకంతో చెబుతున్నా... 'భరతనాట్యం' సినిమా కూడా సూర్య తేజ తో పాటు సినిమా యూనిట్ అందరికీ చాలా మంచి పేరు తీసుకొస్తుంది. కెవిఆర్ మహేంద్ర ని మా అన్నలా భావిస్తాను. కెవిఆర్ మహేంద్ర అన్న విషయంలో ఎప్పుడూ గర్వంగా ఫీలౌతాను. 'భరతనాట్యం' కూడా చాలా పెద్ద విజయం సాధిస్తుంది. ధని ఏలే గారు పాతికేళ్ళు అద్భుతమైన వర్క్ చేస్తున్నారు. ఈ వేడుకకు విచ్చేసిన అతిధులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమాలో పని చేసిన ప్రతి ఒక్కరికీ ఆల్ ది బెస్ట్. ఏప్రిల్ 5న ..'భరతనాట్యం', ఫ్యామిలీ స్టార్ సినిమాలు వస్తున్నాయి. రెండు సినిమాలని చూసి ఎంజాయ్ చేయండి. అన్నీ సినిమాలు విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను. మన ఇండస్ట్రీ బావుండాలి. మనమంతా బావుండాలి' అన్నారు.



## "ఫ్యామిలీ స్టార్" టికెట్ బుకింగ్స్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటించిన "ఫ్యామిలీ స్టార్" సినిమా నెక్ట్ ఫ్రైడే గ్రాండ్ గా థియేటర్స్ లోకి వచ్చేందుకు రెడీ అవుతోంది. ఈ సినిమా టికెట్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. టీజర్, లిరికల్ సాంగ్స్, ట్రైలర్ తో "ఫ్యామిలీ స్టార్" సినిమా మీద భారీ హైప్ క్రియేట్ అయ్యింది. ఇది టికెట్ బుకింగ్స్ లోనూ క్లియర్ గా కనిపిస్తోంది. థియేటర్స్, మల్టీప్లెక్స్ లో టికెట్స్ బుకింగ్స్ ఫాస్ట్ గా జరుగుతున్నాయి.

హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ కాబట్టి ఫ్యామిలీతో కలిసి ప్రేక్షకులు "ఫ్యామిలీ స్టార్" చూడాలనుకుంటున్నారు. "ఫ్యామిలీ స్టార్" సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మించారు.

ఈ సినిమాను హోల్ సమ్ ఎంటర్ టైనర్ గా డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొందించారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటించింది. "ఫ్యామిలీ స్టార్" సినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్ గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాను ఏప్రిల్ 5వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబోతున్నారు.

## 'లవ్ మీ' చాలా కొత్త ప్రయత్నం.. సాంగ్ లాంచ్

టాలెంటెడ్ యాక్టర్స్ ఆశిష్, వైష్ణవి చైతన్య హీరో హీరోయిన్లుగా శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ మీద హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి నిర్మించిన చిత్రం 'లవ్ మీ'. ఈ చిత్రానికి



అరుణ్ భీమవరపు దర్శకత్వాన్ని వహించారు. 'ఇఫ్ యు డేర్' అనేది ఉప శీర్షిక. ఈ సినిమా నుంచి టీజర్ రీసెంట్ గా విడుదలై మంచి స్పందనను దక్కించుకుంది. ఇక ఇప్పుడు ఈ మూవీ నుంచి 'రావాలి రా' అనే పాటను విడుదల చేశారు. ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో.. దిల్ రాజు మాట్లాడుతూ.. 'ఐదుగురు సింగర్లతో పాటు వైష్ణవి చేత కీరవాణి గారు ఈ పాటను పాడించారు. నేను కూడా ఇంతలా హమ్ చేశానంటే.. అందరూ ఈ పాటను హమ్ చేస్తూనే ఉంటారు. కీరవాణి గారు ఎంతో మెలోడియస్‌గా ట్యూన్ చేశారు. ఈ స్టోరీ విన్నప్పుడు ఓ కొత్త కథ విన్న ఫీలింగ్ అనిపించింది. చాలా ఎగ్జైటింగ్‌తో ఈ సినిమా కోసం వెయిట్ చేస్తున్నాను. అన్నీ కొత్త కథలు దొరకవు. కొన్ని సార్లు సేఫ్ గేమ్ ఆడుతుండాలి. ఇది చాలా కొత్త కథ అని మాత్రం నమ్ముతున్నాను. ప్రేక్షకులు ఎలాంటి రియాక్షన్ ఇస్తారో చూడాలి. సినిమా చూస్తున్నంత సేపు కూడా నెక్ట్స్ సీన్ ఏంటన్నది ఊహించలేరు. సినిమా అంతా అయ్యాకే ఆడియెన్స్‌కు అర్థం అవుతోంది. ఇది చాలా న్యూ అటెంప్ట్. ఇండస్ట్రీలో చాలా మంది హీరోలున్నారు. కొత్తగా ట్రై చేస్తేనే జనాలు యాక్సెప్ట్ చేశారని ఆశిష్‌కు సలహా ఇచ్చాను. ముందు నటుడిగా ఎదగమని సూచించాను. నా ఆలోచనను ఆశిష్ అర్థం చేసుకున్నారు. ఆశిష్ కోసం ఈ కథను అనుకోలేదు. నాగ, అరుణ్ కథ చెప్పాక.. ఆశిష్ అయితే ఎలా ఉంటుందో చూడండని చెప్పాను. ఓ వారం తరువాత వాళ్లే వచ్చి ఆశిష్ బాగుంటాడని అన్నారు. పీసీ శ్రీరామ్, కీరవాణి గారికి స్క్రిప్ట్ చెప్పి ఒప్పించారు. చాలా కొత్తగా ఉందని వారు అంగీకరించారు. బడ్జెట్ ఎంతో చెప్పండి.. ఆ బడ్జెట్లోనే తీస్తామని నాగ, అరుణ్ ఎంతో కాన్ఫిడెంట్‌గా చెప్పారు. ఇదో ఘోస్ట్ లవ్ స్టోరీ. సినిమాను ముందే కొంత మందికి చూపించాలని అనుకున్నాం. కానీ ట్విస్టులు రివీల్ అవుతాయని ముందుగా చూపించడం లేదు' అని అన్నారు.

రామ్ మిర్యాల లాంచ్ చేసిన

## 'పైలం పిలగా' ఫస్ట్ లుక్



చిరంజీవికి అభిమానులుంటారు బాలయ్య బాబు కి అభిమానులుంటారు, అమితాబ్ కు ఉంటారు, రజనికి ఉంటారు, సచిన్ కు ఉంటారు, ధోని కి ఉంటారు. కానీ అంబానీకి ఎవరైనా అభిమానులుంటారా? ఒకడున్నాడు, వాడి పేరు శివ.... 21 ఏళ్ల పిలగాడు. అంబానీకి అర వీర అభిమాని. ఉద్యోగం వ్యవసాయం కాదు, వ్యాపారం చేసి వేలు , కాదు కోట్లు, కాదు కాదు వేల కోట్లు సంపాదించాలని వీడి ఆశ. అదృష్టానికో, దురదృష్టానికో ఉన్న ఉళ్లోనే వీడికి కోట్లు సంపాదించే అవకాశం వస్తుంది. కానీ చీమకు ఏనుగు ఆహారంగా దొరికిన పరిస్థితి. ఎత్తుకెళ్లి పుట్టలో పెట్టుకోలేదు, తిని అరిగించుకోలేదు. ఈ లోపు వేట కుక్కలు, గుంట నక్కలు, హైనాలు, రాబందుల్లాంటి మనుషులను, వైకుంఠపాళి వ్యవస్థలోని అధికార పాములను తప్పించుకుంటూ తట్టుకొని ఈ శివ అనే చిరు చీమ ఏ నిచ్చెనలెక్కి, ఏ చుక్కలనందుకున్నాడో చెప్పే హాస్య భరిత వ్యంగ చిత్రం 'పైలం పిలగా' విలువ లేని వ్యవసాయం చేయలేక, వలస పోయి కార్పొరేట్ బానిస అవలేక ఉన్న ఊళ్ళో నే ఎంట్రప్రెన్యూర్ గా మారి పది మందికి పని కల్పించి, అంబానీల లక్షలు, కోట్లు సంపాదించాలని అత్యుత్సాహం తో కలలు కన్నా ఓ మధ్యతరగతి యువకుడు, పద్మవ్యూహపు మన బ్యూరోక్రసీ వ్యవస్థ లో సమస్త అవస్థలు పడుతూ ఏ ప్రస్థం చేరుకున్నాడో చెప్పే హాస్యభరిత వ్యంగ చిత్రం 'పైలం పిలగా'. హ్యాపీ హార్స్ ఫిలిమ్స్ నిర్మాణంలో రామకృష్ణ బొద్దుల, S.K . శ్రీనివాస్ నిర్మాతలు గా ఆనంద్ గుర్రం దర్శకత్వం వహించిన చిత్రం 'పైలం పిలగా!' ఈ చిత్ర పోస్టర్/ఫస్ట్ లుక్‌ను ఇటీవల విజయవాడలోని KL యూనివర్సిటీలో జరిగిన రామ్ మిర్యాల మ్యూజిక్ కన్సర్ట్‌లో విద్యార్థులు చేత ఆవిష్కరింప చేసారు. ఇన్నోవేటివ్‌గా, ఫన్నీగా ఉన్న ఈ ఫస్ట్ లుక్ విద్యార్థుల్లో అమితాకసక్తిని రేపింది.

## పింక్ మ్యాజిక్



శ్రీలీల ఒక్క చిత్రంతోనే మంచి పేరు సంపాదించుకున్న విషయం తెలిసిందే. దీంతో పెద్ద హీరోలతో జతకట్టింది. అమ్మడు ఎలాంటి ఫోటో పోస్ట్ చేసినా క్షణాల్లో వైరల్ అవుతుంది. యంగ్ హీరోల నుంచి స్టార్ హీరోలకు ప్రమోట్ అవ్వడంతో సొగసరి క్రేజ్ రెట్టింపు అయింది. అమ్మడు హాట్ అప్పీరియన్స్ కి కాస్త దూరంగానే ఉంటుంది. సెగలు పుట్టించే భంగిమలు..ఫోటోలకు మాత్రం దూరంగా ఉంటుంది. అలాగని స్కిన్ షోకి దూరంకాదు. ఓ మోతాదు డోస్ లో అలరిస్తుంటుంది. వీలైనంత వరకూ డిజైనర్ దుస్తుల్లో కటౌట్ కి తగ్గ ఎంపికలతోనే హైలైట్ అవుతుంది. తాజాగా సొసగరి మరో కొత్త ఫోటోతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా పింక్ వర్ణం దుస్తుల్లో వావ్ అనిపించే లుక్ తో ఆకట్టుకుంటుంది. సొగసరి స్కిన్ టోన్ పై ఈ వర్ణం ఎంతో అందంగా కనిపిస్తుంది. స్కిన్ సైతం రోజ్ బ్యూటీ తలపించేలా మ్యాకప్ అయింది. హెయిర్ కి గోల్డ్ కలర్ టచప్ ఇచ్చింది. చెవులకు ధరించిన రింగులు..అమ్మడి మ్యాకప్ ప్రతీది శ్రీలీలని మరింత అందంగా ఆవిష్కరించాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. హీరోయిన్ రీఎంట్రీ ఇక ఆ బ్యూటీని ఆకాశానికి ఎత్తకుండా ఆపేది ఎవరు? అమ్మడి అభిమానులంతా తమదైన శైలిలో కామెంట్లు గుప్పిస్తున్నారు.

## 'వైబ్'- ఫస్ట్‌లుక్ పోస్టర్

కెప్టెన్ మిల్లర్, ఊరు పేరు భైరవకోన విజయాలతో క్లౌడ్ నైన్‌లో ఉన్న హీరో సందీప్ కిషన్, పాత్ బ్రేకింగ్ మూవీ ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ మేకర్స్ తో చేతులు కలిపారు. ఎస్‌కె31కి స్వరూప్ ఆర్‌ఎస్‌జె దర్శకత్వం వహిస్తుండగా, రాహుల్ యాదవ్ నక్కా స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై ప్రొడక్షన్ నంబర్ 5గా నిర్మిస్తున్నారు. తన మొదటి సినిమాతో ప్రశంసలు అందుకున్న స్వరూప్ ఆర్‌ఎస్‌జె మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో రాబోతున్నారు. కథ ఎంపికలో మంచి అభిరుచి తో పాటు మంచి సాంకేతిక, నిర్మాణ విలువలతో కంటెంట్ బేస్డ్ సినిమాలను తీయడంలో పేరుగాంచిన రాహుల్ యాదవ్ నక్కిన ఈ కొత్త చిత్రాన్ని హై బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. దీంతో ఈ బ్లాక్‌బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి 'వైబ్' అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు. టైటిల్ లోగో సినిమా నేచర్ ని సూచిస్తూ హ్యాండ్ పంచ్‌గా డిజైన్ చేయబడింది. యుద్ధం ఎంత పెద్దదైనా, గెలవడం ఎంత కష్టమైనదైనా, ముఖ్యమైనది ఏమిటంటే, మీ పోరాటంలో మీ కోసం కొంతమంది స్నేహితులు ఉన్నారు, ఎందుకంటే మీరు వారితో 'వైబ్' వుంది.

ఫస్ట్ లుక్‌లో సందీప్ కిషన్ వైల్డ్ యాక్షన్ అవతార్‌లో కనిపించారు. తను సిటీలో అల్లర్లలో పాల్గొన్న అతని స్నేహితుల బృందంతో పాటు కనిపిస్తున్నారు. సందీప్ కిషన్ రక్తపు కత్తి, మోలోటోవ్ కాక్‌టెయిల్‌ని పట్టుకొని వున్నారు.





## ఐపీఎల్ ఫ్రాంచైజీలతో 16న బీసీసీఐ కీలక సమావేశం..


### మెగా వేలంపై ప్రత్యేక చర్చ..!

**న్యూఢిల్లీ ఏప్రిల్ 1 (వెలుతురు):** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024 సీజన్ మొదలవగా.. ఇప్పటి వరకు 13 మ్యాచులు ముగిశాయి. టోర్నీలో పాల్గొన్న పది ఫ్రాంచైజీల యాజమానులతో భారత క్రికెట్ నియంత్రణ మండలి ప్రత్యేక సమావేశానికి పిలుపునిచ్చింది. ఈ సమావేశం ఈ నెల 16న అహ్మదాబాద్‌లో జరుగనున్నది. అదే రోజు నరేంద్ర మోదీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ – గుజరాత్ టైటన్స్ మధ్య మ్యాచ్ జరుగనున్నది. ఈ సమావేశానికి ఐపీఎల్ జట్ల యజమానులతో పాటు సీఈఓలు, ఆపరేషనల్ బృందాలను సైతం సమావేశానికి పిలిచే అవకాశం ఉందని సమాచారం.కీలక సమావేశానికి బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షా, ఐపీఎల్ చైర్మన్ అరుణ్ సింగ్ ధుమాల్ సైతం హాజరవనున్నారు. సమావేశానికి ఐపీఎల్ సీఈవో హేమాంగ్ అమిన్ ఆహ్వానం పంపినట్లు విశ్వసనీయ సమాచారం. మెగా వేలానికి ముందే పా సంబంధించి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే, ఫ్రాంచైజీలకు పంపిన ఆహ్వానంలో ఎజెండాను మాత్రం స్పష్టంగా వెల్లడించలేదు. హఠాత్తుగా ఏర్పాటు చేసిన సమావేశంలో.. వచ్చే ఏడాది జరుగనున్న మెగా వేలం జరుగనున్నది. ఇందుకు సంబంధించి బీసీసీఐ పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.ఐపీఎల్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలనే విషయంపై సైతం చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. వేలానికి ముందు ఆటగాళ్ల రిటైన్‌పై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. రిటైన్ విషయంలో జట్ల యాజమాన్యాల మధ్య భిన్నాభిప్రాయాలున్నాయి. రిటైన్ చేయాల్సిన ఆటగాళ్ల సంఖ్యపై ఏకాభిప్రాయం లేదు. ప్రస్తుతం ఈ విషయంలో వేలానికి ఓ ముందే నిర్ణయానికి రావాలని బీసీసీఐ భావిస్తున్నది. కొన్ని ఫ్రాంచైజీలు రిటైన్ ఆటగాళ్ల సంఖ్యను ఎనిమిదికి పెంచాలని కోరుతున్నారు. కొన్ని ఫ్రాంచైజీలు ఈ సంఖ్యను ఎనిమిదికి పెంచాలని కోరుతున్నాయి. అయితే, మరికొందరు దీన్ని వ్యతిరేకిస్తున్నాయి. అలాగే దాంతో పాటు సాలరీ క్యాప్‌పై చర్చించే అవకాశాలున్నాయి. గతేడాది జరిగిన మినీ వేలంలో రూ.100 కోట్లు పరిమితి కాగా.. ఈ సారి పెరుగుతుందని భావిస్తున్నారు.

## సుభాష్ పత్రీజీ ఆశయాలు నెరవేర్చాలి

### బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ కోవూరి సత్యనారాయణ గౌడ్

**సంగారెడ్డి ఏప్రిల్ 1 (వెలుతురు):** ధ్యానం అనేది అత్యంత శక్తివంతమైనది ధ్యానం ద్వారా మనం ఏది అనుకుంటే అది సాధించవచ్చునని బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలో ఇన్సెంట్ ఎనర్జీ పిరమిడ్ మెడిటేషన్ సెంటర్ ను కృష్ణ మాస్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సదాశివపేట పట్టణంలో మరియు ప్రతి మండలంలో పిరమిడ్ ఆకృతిలో గ్రంథాలయాల నిర్మాణల ఏర్పాటుకు సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ప్రజల్లో సంపూర్ణమైన ప్రశాంతతను




పిరమిడ్ ధ్యానం ద్వారానే నెలకొల్ప వచ్చునని పిరమిడ్ ధ్యానుల సమక్షంలో తెలియజేశారు. త్వరలోనే సదాశివపేట పట్టణం సిద్ధాపూర్ గ్రామంలో 180/180 మెగా పిరమిడ్ నిర్మాణ పనులు కొనసాగుతాయని అందుకు ధ్యానులందరూ తమ బాధ్యత వహించి పత్రీజీ ఆశయాల కోసం నిరంతరం కృషి చేయాలని, పట్టుదలతో కష్టపడాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పరమశివ పిరమిడ్ ధ్యాన కేంద్రం ప్రచారక గౌరవ అధ్యక్షులు కరాటే మాస్టర్ అశోక్, రాయపాడు పిరమిడ్ కేంద్రం ధ్యానులు ప్రకాష్ మాస్టర్, సంగీత మాస్టర్, సంగప్ప మాస్టర్, విష్ణు మాస్టర్, రిపోర్టర్ రాజు, మరియు సదాశివపేట పట్టణ ధ్యానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లిక్కర్‌స్కామ్‌లో కేజ్రీవాల్‌కు 15 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ

### ఢిల్లీ సీఎంను తీహార్ జైలుకు తరలింపు

**న్యూ ఢిల్లీ ఏప్రిల్ 1 (వెలుతురు):** మద్యం పాలసీ కేసు లో ఈడీ కస్టడీలో ఉన్న ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. లిక్కర్‌స్కామ్‌లో 15 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ సోమవారం ఉదయం తీర్పు వెలువరించింది.ఈ కేసులో మార్చి 22న కేజ్రీవాల్‌ను అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రౌస్ అవెన్యూ కోర్టు ఆయనకు వారం రోజుల పాటు ఈడీ కస్టడీకి అప్పగించింది. ఆ గడువు మార్చి 28న ముగియడంతో కోర్టులో హాజరుపరుచగా ఢిల్లీ సీఎంకు మరో మూడు రోజులు కస్టడీ విధించింది. కోర్టు విధించి ఈడీ కస్టడీ నేటితో ముగిసింది. దీంతో అధికారులు ఆయన్ని ఇవాళ



ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. భారీ భద్రత మధ్య ఆయన్ను కోర్టుకు తీసుకువచ్చారు.స్పెషల్ జడ్జి కావేరి బవేజా ముందు ఆయన్ను ప్రొడ్యూస్ చేశారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్‌కు కోర్టు రిమాండ్ విధించింది. ఏప్రిల్ 15 వరకూ జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ తీర్పు వెలువరించింది. ఢిల్లీ సీఎంను తీహార్ జైలుకు పంపాలని ఆదేశించింది. కోర్టుకు తీసుకువస్తున్న సమయంలో రిపోర్టర్లు కేజ్రీని ప్రశ్నించారు. ప్రధాని మోదీ చేస్తోంది దేశానికి మంచిది కాదు అని కేజ్రీవాల్ ఈ సందర్భంగా అన్నారు. అయితే, తనను అక్రమంగా అరెస్ట్ చేశారంటూ ఇప్పటికే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కేజ్రీవాల్ పిటిషన్ మంగళవారం విచారణకు రానుంది.

## ప్రపంచంలోనే బలమైన, స్థిరమైన
# బ్యాంకింగ్ వ్యవస్థగా ఆర్‌బీఐ

### ప్రత్యేక నాణేన్ని విడుదల చేసిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ ఏప్రిల్ 1 (వెలుతురు):** భారతీయ రిజర్వ్ బ్యాంక్ 90వ వసంతంలోకి అడుగుపెట్టింది. సెంట్రల్ బ్యాంక్ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ప్రత్యేక నాణేన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో ఆర్‌బీఐ 80ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో తాను పాల్గొన్నానని.. అప్పుడు పరిస్థితి చాలా భిన్నంగా ఉందన్నారు. భారత దేశంలోని మొత్తం బ్యాంకింగ్ రంగం సమస్యలు.. సవాళ్లను ఎదుర్కొందన్నారు. భారతదేశ బ్యాంకింగ్ వ్యవస్థ స్థిరత్వం, భవిష్యత్తుపై సందేహాస్పదంగా ఉందన్నారు.ప్రధానమంత్రి ప్రకారం.. పరిస్థితి చాలా దారుణంగా ఉందని.. ప్రభుత్వ రంగ బ్యాంకులు దేశ ఆర్థిక పురోగతిని తగినంతగా ప్రోత్సహించలేకపోయాయన్నారు. ప్రస్తుతం భారతదేశ బ్యాంకింగ్ వ్యవస్థ ప్రపంచంలో బలమైన, స్థిరమైన బ్యాంకింగ్ వ్యవస్థగా ఉందన్నారు. తమ ప్రభుత్వం గుర్తింపు, తీర్మానం, రీక్యాపిటలైజేషన్ వ్యూహంపై పని చేసిందన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల పరిస్థితిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం రూ.3.5 లక్షల కోట్ల మూలధనాన్ని సమకూర్చి, పాలనా సంస్కరణలను చేపట్టిందన్నారు. దాదాపు రూ.3.25 లక్షల కోట్ల విలువైన రుణాలు దివాలా కోడ్ కొత్త వ్యవస్థ ద్వారా పరిష్కరించినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మాట్లాడుతూ.. ఆర్‌బీఐ ఓ సంస్థగా వృద్ధి చెందడం భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధితో దగ్గరి సంబంధం ఉందన్నారు. సెంట్రల్ బ్యాంక్‌గా ఉన్నందున.. ఆర్‌బీఐ మార్కెట్, ఆర్థిక వ్యవస్థకు ఎనేబుల్‌గా చేసిందన్నారు. ఇటీవలి సంవత్సరాలల్లో ఇన్‌సాల్వెన్సీ, దివాలా కోడ్‌ని అమలు చేయడం, సంస్కరణలు బ్యాంకింగ్ వ్యవస్థ సవాళ్లను ఎదుర్కోవ




టానికి, ధరల స్థిరత్వాన్ని మరింత ప్రభావవంతంగా నిర్వహించడానికి తమకు సహాయపడ్డాయని ఆర్‌బీఐ గవర్నర్ తెలిపారు. నేటి ప్రపంచంలో జరుగుతున్న వేగవంతమైన మార్పులను దృష్టిలో ఉంచుకుని.. మారుతున్న కాలానికి అనుగుణంగా రిజర్వ్ బ్యాంక్ ఎప్పటికప్పుడు అవసరమైన పాలసీ చర్యలు తీసుకుంటోందని వివరించారు.

# నిబద్ధతతో కూడిన భక్తితోనే భగవత్ సాక్షాత్కారం

### ప్రతిఫలాపేక్ష లేని దాతృత్వంలో భగవంతుడుంటాడు.
### దాన గుణంతోనే- భగవద్దర్శనం.
### ఆధ్యాత్మిక ధార్మిక సమ్మేళనంలో భగవాన్ శ్రీ రామదూత స్వామి.

**హైద్రాబాద్ ఏప్రిల్ 1(వెలుతురు):** ఋజువర్తన ,దాన గుణం,నిబద్ధతతో జీవించే ప్రతి మనిషిలో దైవత్వం దాగి ఉంటుందని శ్రీ రామదూత స్వామి అన్నారు. అనవసరమైన కోరికలతో ,స్వార్ధ చింతనతో కుటుంబాలలో అశాంతి పెరిగిపోతున్నదని ఆయన పేర్కొన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో ఆధ్యాత్మిక, ధార్మిక సమ్మేళనం ఘనంగా నిర్వహింపబడింది.సువర్ణ లక్ష్మీ దాంపత్య వ్రతం,వేణు దత్తాత్రేయ అభయ మాల ధారణ,దీక్షలు మున్నగు ప్రత్యేక పూజలను భగవాన్ శ్రీ రామదూత స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన అతిథిగా రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు సతీ సమేతంగా పాల్గొని,ప్రత్యేక పూజలు చేశారు.వివిధ రాజకీయ పక్షాల నాయకులు ఈటెల రాజేందర్, దాసోజు శ్రావణ్,బూడిద బిక్షమయ్య గౌడ్, MNR గ్రూప్ విద్యాసంస్థల డైరెక్టర్, పలువురు పారిశ్రామిక వేత్తలు, వైద్య నిపుణులు,విద్యాసంస్థల అధిపతులు,న్యాయవాదులు ధార్మిక వేత్తలు, ఆధ్యాత్మిక వేత్తలు పాల్గొన్నారు.రెండు తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులు ఈ కార్యక్రమంలో



పాలుపంచుకున్నారు. పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నంత వరకు వేద మంత్రోచ్ఛరణలతో అక్కడి ప్రాంగణమంతా ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లినట్లుగా ఉంది.భక్తుల భజనలతో, భగవత్ నామ స్మరణతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగింది. ఎక్కడా ఏ



లోపం రాకుండా భోజన ఏర్పాట్లను,ఇతర సౌకర్యాలను నిర్వాహకులు చక్కగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులను ఉద్దేశించి భగవాన్ శ్రీ రామదూత గారు ప్రసంగించారుగత మూడేళ్ళుగా హిమాలయాలలో అనేక బీజాక్షర మంత్రాలను ఉచ్చరిస్తూ నిర్వహించిన యజ్ఞ ఫలితాన్ని ప్రజలకు ధారపోస్తున్నట్లు తెలిపారు.ప్రతి మనిషి తాను జీవించి ఉన్నంతవరకు సాటివారికి సహాయపడటంలో ముందుండాలని ఆయన అన్నారు.అనేక బీజాక్షర మంత్రాలను రాగయుక్తంగా పాడుతూ ,వాటి గొప్పదనాన్ని తెలియజేస్తూ, భక్తులకు సన్మార్గాన్ని బోధించారు.

# ఒకే వేదిక మీదకు విశ్వబ్రాహ్మణ సేవా సంస్థలు

### విశ్వబ్రాహ్మణ సేవా సంస్థల ఐక్యతా నినాదం

**హైదరాబాద్ ఏప్రిల్ 1 (వెలుతురు):** ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉన్న విశ్వబ్రాహ్మణ సేవా సంస్థలను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి, వారిని ఐక్యపరిచే లక్ష్యంతో, హైదరాబాద్ హనుమాన్ టెక్డి బిసి హాల్లో "విశ్వబ్రాహ్మణుల కీలక సమస్యల"పై జరిగిన 'రౌండ్ టేబుల్ సమావేశం' విజయవంతంగా ముగిసింది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత జస్టిస్ బి చంద్రకుమార్ హైకోర్టు జడ్జి (అవిభాజ్య ఆంధ్రప్రదేశ్) మరియు సభాధ్యక్షులుగా బెంగళూరు నుంచి విచ్చేసిన డాక్టర్ కశ్యప్ దాకోజు వ్యవహరించారు.

అమెరికా నుండి విచ్చేసిన వినోద్ కుకునూరు (వ్యవస్థాపకులు కవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ యూఎస్ఏ మరియు కమిటీ సభ్యులు గ్లోబల్ విశ్వకర్మ ఎన్ఆర్ఐ ఫౌండేషన్, మరియు వరప్రసాద్ గురజాపు గారు (విశ్వకర్మ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా కమిటీ సభ్యులు) ఈ సమావేశం లో విశిష్ట అతిథులు గా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విశ్వకర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్ విద్యానిధి కి వినోద్ కుకునూరు లక్ష రూపాయల చెక్




విరాళంగా అందజేశారు.

ప్రకాశం జిల్లా మార్టూరులో నిర్మిస్తున్న అమ్మ ఆశ్రమానికి విరాళంగా గౌరవ దాతల సహకారం తో వెన్నో ట్రస్ట్ తరఫున అధ్యక్షుడు బంగారు తాతారావు 30,366 రూపాయల చెక్ అందజేశారు.

ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వహించిన వెన్నో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు విశ్వకర్మ ఫౌండేషన్ అధ్యక్షులు చింతాడ నరేంద్ర కుమార్, విశ్వంలో విలీనం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు పెంటా శ్రీనివాస చారి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విచ్చేసిన విశ్వబ్రాహ్మణ సేవా సంస్థల ప్రతినిధులకు, వారి సలహాదారులకు, గౌరవ దాతలకు, "సృజన కారులు" పక్షపత్రిక ఎడిటర్ కొత్తపల్లి సీతారామ్ ఆచార్య, నిర్వాహకులు నక్కా సుధాకర్, పాల్గొన్న గౌరవ అతిథులు అందరకూ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## ప్రపంచ మేధాశక్తిలో పురుషులకు ధీటుగా మహిళలు : పట్నం సునీత మహేందర్ రెడ్డి

### స్త్రీ శక్తి లేనిదే సమాజం ముందుకు సాగదు. రాగిడి లక్ష్మారెడ్డి.
### ప్రతి మగవారి విజయం వెనుక ఓ స్త్రీ ఉంటుంది ఈటెల జమున రాజేందర్.
### పద్మశాలీలకు అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ వాటా కల్పించాలి. వనం దుశ్యాంతల.
### పద్మశాలీలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి ..బొమ్మ ప్రవల్లిక.

**మేడ్చల్ ఏప్రిల్ 1(వెలుతురు):** ప్రపంచ మేధాశక్తిలో పురుషులకు దీటుగా మహిళాలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలు పురుషులతో సమానమని స్త్రీ శక్తి లేనిదే సమాజం ముందుకు సాగదని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.. ప్రతి మగవారి విజయం వెనుక ఓ స్త్రీ ఉంటుందని ప్రముఖ సంఘ సేవకురాలు ఈటెల జమున రాజేందర్ పేర్కొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షురాలు బొమ్మ ప్రవల్లిక ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీలోని సువర్ణ కళ్యాణ వేదికలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ప్రముఖ సంఘ సేవకురాలు జమున రాజేందర్లు, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు వనం దుశ్యాంతల జాతీయరాజకీయ




అధ్యక్షులు బోల్ల శివశంకర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సందర్భంగా పద్మశాలి కుల దైవం మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూలి ప్రపంచ మేధాశక్తిలో పురుషులకు దీటుగా మహిళా శక్తిమణులు దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. పద్మశాలి కుల బంధువులతో తనకు ఆత్మీయమైన అనుబంధం ఉందని పద్మశాలీల సంక్షేమానికి గతంలో కృషి చేశానని మళ్లీ ఎంపీగా గెలిస్తే పద్మశాలీల ప్రతి సమస్యను తీర్చేందుకు కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా సిరి రాంకుమార్ చిన్నారి చేసిన నృత్యం అందరినీ అమితంగా ఆకట్టుకుంది మ్యూజికల్ చైర్స్ త్రో బాల్ కుషన్ గేమ్ పిరమిడ్ పలు ఆట పోటీలను నిర్వహించారు ఈ ఆట పోటీల్లో మహిళలు ఎంతో ఉత్సాహవంతంగా నృత్యాలు చేస్తూ. కేరింతలు వేస్తూ ఎంతో ఉత్సాహభరితంగా ఆట పోటీలలో పాల్గొన్నారు అనంతరం వివిధ అంశాల్లో ఆట పోటీల్లో గెలుపొందిన మహిళలకు వనం




దుశ్యంతల, వర్ణ లీలల ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందజేశారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో, కోశాధికారి మిరియాల విశ్వ రేఖ, ఉపాధ్యక్షులు బండారు లక్ష్మి, పోట్టపత్తిని అరుణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళ పద్మ దమ్మాయిగూడ మున్సిపాలిటీ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ టిపిసిసి జనరల్ సెక్రటరీ గోగుల సరిత,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మచ్చ వరలక్ష్మి,ఏ బ్లాక్ అధ్యక్షురాలు బద్దినేని అనంత లక్ష్మి నాగారం కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి ,దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామల శ్రీనివాసరెడ్డి,, యూత్ అధ్యక్షులు మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వరిగంటి వెంకటేష్ , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సోమేష్, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com